ఆంధ్రసచిత్రవార

పత్రిక




40 పై

6-2-70

ఆంధ్రసచిత్రవార పత్రిక

సింథాల్ పోటీ



మొదటి బహుమతి రు 2000

రెండవ బహుమతి రు 750

మూడవ బహుమతి రు 500

ఇంకా ఆకర్షణీయమైన 25 కన్సొలేషన బహుమతులు

ప్రతి సంవత్సరం ఆంధ్ర సచిత్ర వారపత్రిక సినిమా బాలట్ నిర్వహిస్తున్న విషయం పాఠకులకు తెలిసినదే. ఈ సంవత్సరం సినిమా బాలట్ నిర్వహణలో 'సింథాల్' టాయిలెట్ సబ్బు తయారుచేసే గోద్రెజ్ సోప్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారు కూడా పాల్గొంటున్నారు.


అంతేకాక బాలట్ నిర్వహణ మరింత ఆకర్షణీయంగా ఉండటానికని ఒక పోటీని కూడా నెలకొల్పడం జరుగుతోంది. పోటీలో నెగ్గినవారికి ఎన్నో బహుమతులు యివ్వబడుతాయి: వాటి వివరాలను ఈ పేజీలలో చూడవచ్చు. ఈ పోటీలో పాఠకు లందరూ ఉత్సాహంతో పాల్గొని జయప్రదంచెయ్యగలరని ఆశిస్తున్నాము.

పోటీ నిబంధనలు

● ఈ పోటీలో పాల్గొనడానికి ప్రవేశరుసుము లేదు. ఒకరు ఎన్ని ఎంట్రీలనైనా పంపవచ్చును. కానీ ఒక పోటీదారునికి ఒక బహుమతికి మాత్రమే అర్హత ఉంటుంది. ● ఆంధ్ర సచిత్ర వారపత్రిక సంచికలలో ప్రచురించిన బాలట్ పత్రాన్నే ఉపయోగించాలి. ● పూర్తిచేసిన ప్రతి బాలట్ పత్రంతో ఒక సింథాల్ సబ్బు (పెద్దది లేక మీడియం) రేపర్ను జతపరచి పంపాలి. ● పోటీకి గడువు తేది **28-2-1970.** ● గోద్రెజ్ సోప్స్ ప్రయివేట్ లిమిటెడ్, వారి వ్యాపార ప్రకటన సంస్థలు, ఆంధ్రసచిత్రవారపత్రికలలోని ఉద్యోగులు ఈ పోటీలో పాల్గొనడానికి అర్హులు కారు ● న్యాయ నిర్ణేతల సంఘం ఒకటి

ఈ 25 కన్సొలేషన్ బహుమతులు పొందిన వారిలో పదిమందికి ఆంధ్రసచిత్రవారపత్రిక మూడు నెలలపాటు ఉచితంగా పంపబడుతుంది. మిగతా పదిహేను మందికి గోద్రెజ్ సబ్బులు, అలంకరణ సామగ్రి కల ఆకర్షణీయమైన బహుమతి పాకెట్లు అందజేయబడుతాయి.

మూడవ పేజీ చూడండి


అన్నపూర్ణా పిక్చర్సు
జైజవాన్
సంగీతం:
రాజేశ్వరరావు
రచన:
డి.వి.నరసరాజు
కెమెరా:
సెల్వరాజ్
నిర్మాత:
డి.మధుసూదనరావు
దర్శకత్వం:
డి.యోగానంద్
నవయుగ

ఉత్తరాలు

సంక్రాంతి సంచిక

ఆంధ్ర సచిత్రవారపత్రిక "సంక్రాంతి సంచిక" చాలా ఆకర్షణీయంగా వున్నది. విజయలక్ష్మి యొక్క "ఫలించని కోరిక" నన్ను చాలా సంతోష పరచినది. సినీనటి భారతితో ఇంటర్వ్యూ, వాణిశ్రీ యొక్క వ్యాసము ముఖ్యంగా సంక్రాంతి సంచికకు హైలైట్స్ అని చెప్పవచ్చు. బాబు యొక్క సంక్రాంతి కార్టూనులు నన్ను చాలా ఆహ్లాద పరచినవి.

యం. శ్రీనివాసులు, (గుంతకల్)

* * *

సంక్రాంతి ఆంధ్ర సచిత్రవారపత్రికలో కథలు బాగున్నాయి. ముఖ్యంగా 'నీడలేని దేవుడు' కథ చాలా బాగుంది. క్రొత్త పద్ధతి బాలట్ బాగుంది. భారతితో పరిచయ వ్యాసం బాగుంది. యలమంచిలి ఝాన్సీలక్ష్మి గారి 'మనసులూ— మమతలు' చాలా చక్కగా వుంటోంది. ఈ సీరియల్ అయిపోతుందేమోనని భయమేస్తోంది.

కుమారి వి. లక్ష్మి, (శ్రీకాకుళం)

కథలు

23—1—70 తేది సంచికలో ప్రచురితమైన ముట్నూరి వెంకట నాగేశ్వరరావుగారి "ఆదర్శ దాంపత్యం" చాల చక్కగా వుంది. ఇంతటిమంచి కథ అందించిన మీకూ, రచయిత గారికీ నా ప్రత్యేక నమోవాకములు.

కె. వెంకటనాగేశ్వరరావు, (నార్సు రాజపాళెం)

* * *

23—1—70 సంచికలో ఆదర్శదాంపత్యం కథలోని "మంజుల" పాత్ర బుద్ధి చెప్పే పాత్ర. ఈ పాత్ర చిత్రణలో రచయిత కథారంభంలో చూపిన శ్రద్ధ, చివరివరకు చూపించకలేకపోయారు. నేటి యువతులు ఎంత నాగరికతా వ్యామోహంలో ఉన్నా, ఏ విధంగా మారినా, ఏ విధంగా ప్రవర్తిస్తున్నా, తమ పిస్సికూతురు తమ స్థానమును ఆక్రమించుకున్న విషయం తెలుసుకోలేనివారు కారు అనేది నిర్వివాదాంశం.

బి. రామలక్ష్మణరావు, (విశాఖపట్నం)

సీరియల్

లలిత సీరియల్ కథ చాలా బాగుంది. మేము అనుకొన్నట్లు జరుగలేదు. విషాదాంతం అవుతుందనుకొన్నాము. కాని సుఖాంతమైనది. అందుకు చాలా సంతోషము. రచయిత్రి గారికి మా అభినందనలు తెలిపేది.

ఎం. గిరిజాకుమారి, (వెల్లూరు)

* * *

ఈ వారం పత్రిక చాల బాగున్నది. లలిత సీరియల్ ఇంత త్వరగా ముగించినందుకు నాకు

చూడండి, మీకే తెలుస్తుంది...

సర్వోత్తమ తెలుపుకోసం టినోపాల్ !





Shilpi SGT-1A/69 Tel

రచయితలకు మనవి

కథలు, వ్యాసాలు

ప్రచురణకి స్వీకరింపబడని తమ వ్రాత ప్రతులని తిప్పిపంపగోరే రచయితలు వ్రాత ప్రతులతోబాటే తగుమాత్రం తపాలాబిళ్ళలు అతికించిన స్వంత చిరునామాకల కవరు కూడా పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు. స్టాంపులు మాత్రం పంపించినట్లయితే వ్రాతప్రతులు తిప్పిపంపబడవు. వ్రాతప్రతులతో గాక విడిగా స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజికల కవర్లు పంపినా వ్రాతప్రతులు తిప్పిపంపబడవు.

ప్రచురణకి స్వీకరింపబడని వ్రాతప్రతుల విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

నవలలు

ప్రచురణకి స్వీకరింపబడని నవలల వ్రాతప్రతులు మేమే తిప్పి పంపిస్తాము. వ్రాతప్రతులతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు పంప నవసరం లేదు. 100 అరఠావు పేజీల పైన ఉన్న వ్రాతప్రతులే నవలలకింద పరిగణింపబడుతాయి.

కార్టూన్‌లు

ప్రచురణకి స్వీకరింపబడని కార్టూన్‌లు తిప్పి పంపగోరేవారు కార్టూన్లతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు జతపరిచి పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు.

షరా: వ్రాతప్రతులనీ, కార్టూన్లనీ వీలయినంత భద్రంగా తిప్పిపంపే ప్రయత్నాలు చేస్తాము కాని, వాటి విషయములో ఎటువంటి బాధ్యతనీ స్వీకరించలేము. ఈ షరతుని గమనించి రచయితలు తమ రచనలు, కార్టూన్‌లు పంపగలరు.

సంపాదకుడు
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఉత్తరాలు

చాలా విచిత్రముగా ఉన్నది. మేఘమాల అంతే నచ్చలా నాకు. మనుషులూ—మమతలూ నా హృదయంను బాగా ఆకట్టుకొంది. దానిలో మాధవి పాత్ర నాకు నచ్చినది.

పోలవరపు ఉషారాణి, (విజయవాడ)

* * *

మీరు ప్రచురిస్తున్న లలిత సీరియల్ చాలా బాగుంది. ఈ వారం రచయిత్రి వ్రాసిన కొన్ని విషయాలు నాకు నచ్చినవి. ఆ విషయాలు ఇవి. భార్యను నలుగురు ఎదుట చులకన చేస్తే అది భార్యకు ఎంత బాధాకరమో తెలియని మూర్ఖులు ఈ నవీనయుగంలో కూడ ఉన్నారు. వాస్తవంలో నా కళ్ళతో చూస్తిని. భార్యను దాసిగా చూచే మగవారికి, చెప్పుడు మాటలు విని, దేవత వంటి భార్యను దూరం చేసుకున్న సుధాకర్ వంటి, అల్పులు లలిత సీరియల్ చదివి మారెదరని ఆశిస్తా.

శ్రీమతి చేకూరి పాప, (నారాయణపురంమెట్ట

* * *

ఆంధ్ర సచిత్రవారపత్రిక 23—1—70 సంచికలో 'లలిత' సీరియల్ అయిపోయింది. నవల మొదట్లో, మధ్యలోను, ఉత్సాహకరంగా సాగినప్పటికి, ముగింపు మాత్రం ఏమంత సంతృప్తికరంగా లేదు. చివరలో విమలాదేవి కుటుంబ ప్రస్తావన కథకు ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలియదు. ఆ ప్రస్తావన కూడ సందర్భోచితంగా లేదు. ఒకవేళ, విమల కూడా లలిత వలెనే, భర్త నిరాదరణకు గురి అయి సంసారంలో ఎలా నిలదొక్కుకుందో లలితకు తెలియచెప్పటం లక్ష్యమయినప్పటికి, విమల భర్త చివరకు ఏవిధంగా మంచిగా మార్పు చెందినదీ, దానికి ఎంతవరకూ విమల కారకురాలయినదీ—రచయిత్రి వివరించలేదు. పోతే, ముగింపు అతి క్లుప్తంగా వెలితిగా ఉన్నది.

(2) 'మనుషులూ—మమతలూ' సీరియల్‌లో కథ అతి నెమ్మదిగా జరుగుచున్నది.

ఓ. శేషరావు, బసవరాజు లక్ష్మి,
(తణుకు)

* * *

జయలక్ష్మిగారి "లలిత" సీరియల్ ముగింపు చదివాను ఆశించినంత సంతృప్తిగా లేదు. విమల కథ రచయిత్రి అనవసరంగా సృష్టించారేమోనని పిస్తుంది. యలమంచిలి ఝాన్సీలక్ష్మిగారి మనుషులూ—మమతలు సీరియల్ చాలా ఇంటరెస్టింగ్‌గా వుంది. మాధవి పాత్రను మరింత మధురంగా తీర్చిదిద్దుతున్నారు.

శ్రీ ముట్నూరి వేంకటనాగేశ్వరరావుగారి "ఆదర్శ దాంపత్యము" సమాజానికి (నేటి) చాలా అవసరము. విజ్ఞాన్ని ధైర్యంగా వ్రాశారు.

వి. రామచంద్రారెడ్డి, (తిరుపతి)

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 6—2—'70
శ్రీ సౌమ్యనామ సం॥ పుష్య బ॥ అమావాస్య శుక్రవారం
సంపుటము: 63 సంచిక: 21

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టు ద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక


తమిళనాడులో
సి.పి.ఐ. శాంతి సేనలు
భారీ ఎత్తున
నరభక్షణ చేసే
బెబ్బులి
నీవు ముఖ్యమంత్రివి కావచ్చు. కానీ నిన్నూ ఆ పదవిలో కూర్చోబెట్టింది మేమే
మార్క్సిస్టులు
అజయ్
బెంగాల్ కాంగ్రెసు
బెంగాల్ పి.సి.సి.
పాత కాంగ్రెసు
సుస్వాగతం
OOMMEN

చవాన్ ప్రతిపక్షంలో చేరే సూచన!

బాబూ జగ్‌జీవన్‌రామ్‌గారు ఆహార వ్యవసాయ మంత్రేకాదు, ఇందిరాకాంగ్రెస్ ప్రెసిడెంటు కూడాను. బొంబాయిలో సమావేశం జరిగినప్పటి నుంచి ఆయనకి దిగులు పట్టుకుంది. కారణం, కేంద్రమంత్రివర్గంనుంచి తప్పుకోవలసి వస్తుం దేమోనని. కాని, ఆయన అలా తప్పుకునే మనిషి కాదు. 'యంగ్‌టర్క్'లు ఒక ప్రక్క బాబూజీ ఆదాయపు వ్యవహారాన్ని దుయ్యబడుతూనే వున్నారు. ప్రజలధనాన్ని దుర్వినియోగం చెయ్యడం తప్పితే పార్టీకి ఆయన ప్రయోజనమైన పని చెయ్యలేరని యంగ్‌టర్క్‌ల అభియోగం. బాబూజీ తనకు తానుగా సివిల్ సిద్ధాంతాన్ని రూపొందించారు. తనకు తానుగా మంత్రి అయ్యారు. అందరూ ఒక విధానాన్ని ఒక కార్యక్రమాన్ని అనుసరించి మంత్రులుగా అయినవారే. ఆ మంత్రి పార్టీ ప్రచారమయినా చెయ్యాలి, లేదా ఆఫీసు పని అయినా నిర్వహించాలి. రెండు గుర్రాల మీదా స్వారీ చేద్దా మనుకుంటే గుర్రాలు పెద్ద వారీ చెయ్యకుండా వుండవు. ముఖ్యమైన ప్రాథమిక సూత్రాలనే మరిచి ప్రవర్తించడం అది పార్టీ భవిష్యత్తుకు ఏమంత శ్రేయోదాయకం కాదు.

ఈ విషయంలో లాలా గుల్జారీలాల్‌నందా ఉదాహరణ కాగలరు. ఆయనగారు 'ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు'కు ప్రెసిడెంటు. మాడమ్ గాంధీ ఆయన్ని తన మంత్రివర్గంలో కలుపుకున్నట్టయితే లాలాగారు ఇప్పటి ఆ పదవికి రాజీనామా యివ్వాల్సిందే.

మనస్సాక్షి పరిపాలన

కాని, ఇప్పుడున్న పరిస్థితిని చూస్తుంటే— మాడమ్ గాంధీగారి కాంగ్రెసు ఖచ్చితమైన ఒక మార్గాన్ని అవలంబిస్తున్నట్టు లేదు. అంతా కప్పల తక్కెడ వ్యవహారంగా వుంది. ఆమెగారి పాలన పూర్తిగా 'మనస్సాక్షి' ప్రబోధ సూత్రాలమీదనే కొనసాగు తున్నది. ఆ మనస్సాక్షి ఆజ్ఞాపించిన మాలాన్నే మంత్రివర్గం నుంచి బాబూజీని రాజీనామా యివ్వమని ఆమె అడగలేదు. ఆ మనస్సాక్షి చెప్పిన చొప్పునే బాబూజీ పార్టీ కార్యక్రమాన్ని చేసేవారు. ప్రజల నెత్తుల కడుతూ కొంత మూలధనాన్ని కూడబెట్టి కేంద్రానికి అప్పచెప్పారు. దానిని ఎలా వెచ్చించాలో బాబూజీకి ఒక్కరికే తెలుసు. ఆ మనస్సాక్షి అంగీకారం ఎంతవరకూ వుంటుందో అంతవరకు ప్రజల డబ్బు హరించుకు పోతూ వుంటుంది.

జగ్‌జీవన్‌రామ్ యుక్తి

తన కత్తికి రెండు వైపులా పదునున్నదని, దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలని మార్గాన్ని సుగమం చేసుకుంటూ పోతున్నారు బాబూజీ. ఈ మధ్యన ఆయన శ్రీమతి గాంధీతో ఒక గొప్ప రహస్యం చెప్పేశారు. చవాన్ ఎలాంటి కుయుక్తులు పన్నుతున్నదీ వివరించి, తాను గొడుగులా కాపాడుతూ వాటినుంచి ఆమెను ఎలా రక్షించేదీ ఏకరువు పెట్టేశారు. అంతా అయ్యాక చివర్లో— తనని చూసి తోటివాళ్ళు అసూయపడుతున్నారని తనని కాపాడే బాధ్యత ఆమె మీదనే వుందని వేడుకున్నారు. ఎంతయినా శ్రీమతి గాంధీ స్త్రీయే కదా. బాబూజీ మాటలకి కరిగిపోయారు. అలాంటి గొడుగు కేంద్రమంత్రివర్గంలో తన కొకటి వుండి తీరాలని నిర్ణయించుకుని, ఆయనకి అభయ మిచ్చారు.

దేశంలో రెండు దేశాలు

బాబూజీ వాదం ఎంతవరకూ నిజమో అన్న సంగతి అందరికీ తెలుసు. ఇందిరకి తెలియదని ఎలా అనుకోవాలి? మాడమ్ గాంధీ ప్రతికూలురంతా రాజీనామా యిచ్చి అయినా తప్పుకున్నారు, లేదా ఆమెచేత తొలగించబడ్డారు. ఆమెతో ఏ చిన్న పొరపొచ్చం వచ్చినా మంత్రివర్గంలో నుంచి తప్పుకున్నారు. ఒక వంటరి వ్యక్తి శ్రీమతి గాంధీని ఏమి చెయ్య గల్గుతారు అన్న సంగతి ఆలోచనకి తట్టదు. బాబూ జగ్‌జీవన్‌రామ్‌తో యిలాగే మంతనాలు సాగిస్తున్నట్టయితే ఆమె నాయకత్వంమీద నమ్మకం వుండదు. అంతేకాదు, ఆమె నాయకత్వం బాబూజీమీద ఆధారపడి వుంటే దేశానికి నాయకురాలిగా ఆమె తగనే తగదు. ఇప్పటి భారత దేశ చరిత్ర గనక రాయవలసి వస్తే మహమ్మదలీ జిన్నా దేశానికి ఎంత చెరుపు చేశాడో అంతకంటే ఎక్కువ నష్టం బాబూ జగ్‌జీవన్‌రామ్‌వల్ల కల్గిందీ అని రాయాల్సి వుంటుంది. జిన్నాలాగా రెండు దేశాల సూత్రాన్ని అవలంబించ లేదు బాబూజీ, భారతదేశంలో రెండో దేశాన్ని సృష్టించారు. అదీ విచారం!

చవాన్ నిజలింగప్పపార్టీ?

ఈ విషయం మరో ప్రస్తావనకి దారి తీస్తున్నది. శ్రీమతి గాంధీకి చవాన్‌గారిపై నమ్మకం సన్నగిల్లింది. అంటే చవాన్‌గారు రోజులు లెక్క పెట్టుకోవచ్చునన్నమాట! అందుచే కొన్ని వార్తల మూలంగా చవాన్ నిజలింగప్ప కాంగ్రెసులో చేర వచ్చుననీ— తన్మూలంగా కేంద్రం నుంచి తప్పుకో వచ్చుననీ తెలియ వస్తున్నది. మొత్తం కేంద్ర మంత్రివర్గ మంతా ఆమెకి ఎదురు తిరిగినప్పుడు బాబూజీ గొడుగులో దాక్కోడానికి ఆమె ఏమి సాకు చెబుతారో చూడాలి. అప్పుడు కూడా శ్రీమతి గాంధీ బాబూజీ తన్ను రక్షిస్తున్నట్టుగానే భావిస్తారా? మరి చవాన్‌గారి కుయుక్తులకి అప్పుడు చోటుండదే— బాబూజీ ఆ తర్వాత ఆమెకి ఏ పితూరీ చెప్పి ఆమె ఆదరణకి పాత్రుడు కాగల్గుతారో చూడాలి. బాబూజీ కేంద్రం నుంచి తప్పుకోవడ మనేది ఆశ్చర్యకరమైన విషయం. అలాగే జరిగితే ఢిల్లీలోవారి కదొక షాక్!

ఆస్తి హక్కు

ఉత్తరప్రదేశ్ నాయకుడు శ్రీ బహుగుణ పత్రికల వారితో మాట్లాడుతూ— ఆస్తి హక్కుల విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని సిండికేటు విమర్శిస్తున్నదన్న విషయం సరి అయినది కాదని చెప్పారు. బహుగుణగారికో గొప్ప సుగుణం వుంది. ఆయన ఏదీ చదవరు, చదివినా జ్ఞాపకం వుండదు. అది సిండికేట్ కాదు, ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ చైర్మన్ మోహన్ కుమార మంగళం ప్రాథమిక హక్కులన్నించి ఆస్తి హక్కులను విడదియ్యాలని అన్నారు. మళ్ళీ ప్రస్తావిస్తే, ఈ డిమాండును సమర్థించింది సిండికేటు కాదు, కే. డి. మాలవ్యా అండ్ కంపెనీ. ఇంకా చెప్పాల్సివస్తే— ప్రధాన మంత్రి బొంబాయిలో మాట్లాడుతూ 'ప్రజలకోసం శాసనాలు తయారవుతాయిగాని, శాసనాల కోసం ప్రజలు ఆపన్న పడకూడదు.' అన్నారు. ఇలా జరక్కపోతే మార్పు వలసి వుంటుంది అనికూడా సెలవిచ్చారు. ఆమె ఆస్తి హక్కుల విషయంలోనే ఈ ప్రస్తావన తెచ్చారు.

మేడమ్ గాంధీ ఉపన్యాసం

బొంబాయికి తొంభై మైళ్ళ దూరంలో తారాపూర్ ఎటమిక్ పవర్ స్టేషన్ వుంది. అక్కడికి పదిహేను మైళ్ళ దూరంలో శానా జిన్నాలోని పాల్ఘార్‌లో మాట్లాడుతూ శ్రీమతి గాంధీ ఆస్తి హక్కుల విషయాన్ని స్పష్టంగా చెప్పారు. ఆస్తి హక్కుల మీద పన్ను 'పెంచుకోవడంలోనూ, సొంత ఇళ్ళు, భూమీ ప్రభుత్వం మీదా సీలింగ్ విధానాన్ని' అమలుపరచడం విషయంలోనూ మన్న అనుమానాన్ని ఆమె వ్యక్తం చేశారు.

ఆస్తి హక్కులపై కేంద్రం యిచ్చే హామీ— ప్రజల భూమి, నివాసాలు, ఇతర ఆస్తులపై జోక్యం కలగజేసుకోవడం నుంచి పద్ధతి కాదంటున్న,

సిండికేటు వాదంమీద శ్రీమతి గాంధి ప్రతివాదం లేవదీసిన విషయం అందరికీ తెలుసు. ప్రజల అవసరం మేరకు ఈ హక్కు సవరింపబడుతుందని ఆమె అన్నారు.

సమస్యా తోరణాలు

ఈ వారంలో శ్రీమతి గాంధి ఎదుర్కొనే రాజకీయ సమస్యలు అనేకం వున్నాయి. అలాగే అనేక ఆర్థిక సమస్యాతోరణాలూ వున్నాయి. ఆమెగాని, ఆమె పార్టీగాని ఈ సమస్యలకి పరిష్కారం కుదర్చలేరు. ఒక విషయం మాత్రం నిజం. ఆమె ఏ నిర్ణయంతీసుకోవాలనుకున్నా ఆమె 'మనస్సాక్షి' దోహదం లభిస్తుంది. దానికి ఆమె మంత్రివర్గమూ తందాన తానా అంటుంది.

చండీగఢ్ విషయంలో పంజాబ్ హర్యానాల యుద్ధం కొత్త పంథా తొక్కింది. సంత్ ఫతే సింగ్‌గారి ఆత్మాహుతి దగ్గర పడింది. అంతకి ఏడు గంటలకి ముందు తాను న్యూఢిల్లీలో దహనమై పోతానని శ్రీ తూఫాన్‌గారు శపథం చేశారు. ఫిబ్రవరి 20 లోపులో తన నిర్ణయాన్ని తెలియజేస్తానని శ్రీమతి గాంధి చెప్పారు. ఆమె వాగ్దానం ఎలా వున్నప్పటికీ జరిగేదేదో జరుగుతుంది. రాజకీయ విధానం ఏ రూపం ధరించినా, ప్రధాన మంత్రి నిర్ణయం రెండు రాష్ట్రాలనీ సంతృప్తి పరుస్తుందని చెప్పలేం.

దండయాత్రలు

బీహార్‌ని స్వాధీనం చేసుకోడానికి, గుప్తాగార్ని తొలగించాలని శ్రీమతి గాంధి అనుచరులు చేస్తున్న ప్రయత్నాలు మరోవైపు కొనసాగుతున్నాయి. వచ్చేవారం ఈ రెండు యుద్ధాలకీ పరిష్కారం లభిస్తుంది. మరో యుద్ధముంది. అది, ఫిబ్రవరి ఒకటిన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ సమావేశం ఆరంభమైనప్పటి నుంచీ మొదలవుతుంది. బీహార్‌లో అధికారం కోసం త్రికోణ యుద్ధం జరుగుతోంది. అస్సాం ముఖ్యమంత్రి రాజీనామా చెయ్యాలనుకుంటున్నట్లు, కారణం— ఆరోగ్యం బాగా లేనట్లు తెలియపరిచారు. అక్కడి వారసుడు సిండికేటుకు చెందినవాడే!

ప్రధాని పర్యటన

ఈ సమస్యలు అలా వుండగా ప్రధాన మంత్రిగారు నాలుగు రోజుల పాటు రాజధానిని విడిచిపెట్టి వెళ్ళడానికి నిశ్చయించుకున్నారు. తారాపూర్ ఆటమిక్ పవర్ స్టేషన్‌ని ఆ మధ్య భారతదేశానికి అంకితం ఇచ్చారు! శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు గుజరాత్‌లో పర్యటిస్తారు. కచ్, సౌరాష్ట్ర, అహ్మదాబాద్‌లో ప్రసంగించడం ఆమె కార్యక్రమం. ఈ కార్యక్రమాన్ని గుజరాత్ చాంబర్ ఆఫ్ కామర్స్, అహ్మదాబాద్ మిల్ ఓనర్స్ అసోసియేషనూ ఏర్పాటు చేశారు.

గుజరాత్ ప్రభుత్వం ప్రధాని పర్యటనమీద అంత ఉత్సాహంగా లేదు. కాని, ఉత్తర ప్రదేశ్ లోలానే గుజరాత్ ముఖ్యమంత్రి ఆమెకి విమానాశ్రయంలో స్వాగతం చెబుతారు.

పశ్చిమ జర్మనీ ప్రతినిధులు

పశ్చిమ జర్మనీ పారిశ్రామిక ప్రతినిధులు ఢిల్లీకి వచ్చారు. వారు అనేక పరిశ్రమల్ని దర్శించారు. పన్నులు, రాయల్టీలమీద, విదేశీ పెట్టుబడుల మీద ఎగుమతులు దిగుమతుల మీద కొంత చర్చ కొనసాగింది.

60 కోట్ల పశ్చిమ జర్మనీ పెట్టుబడిని 30 ప్రదేశాల్లో నియామకం చేయవచ్చునని ఇండియన్ ఇన్‌వెస్ట్‌మెంట్ సెంటర్ సూచించింది. ఈ విషయం కేంద్ర ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్ చర్చల్లో వుంది. పశ్చిమ జర్మనీ ఏవిధమైన పెట్టుబడి పెట్టినా— కేవలం పరోపకార దీక్షతో ఏమీ చెయ్యదు. మిషన్లు, నిపుణులు, ట్రేడ్‌మార్కులు తదితర హక్కుల విషయంలో సమగ్రంగా ఆలోచించి తమ సంతృప్తి మేరకు విదేశాల్లో పెట్టుబడి పెడుతూ వుంటుంది. ప్రధానమంత్రితో వారు చర్చలు జరిపారు. ఒక ఒప్పందానికి వచ్చినట్టే తెల్లమయింది. వ్యాపార, పారిశ్రామికంగా పశ్చిమజర్మనీ భారతదేశాల స్నేహ సంబంధాలు ఇకముందు బాగా బలపడతాయని వూహించడంలో తప్పు లేదు.

సోవియట్ డెలిగేషన్

కొద్ది రోజుల్లో మరొక సోవియట్ డెలిగేషన్ ఒకటి రాబోతున్నది. వారు 'హెవీపవర్', 'ట్రాన్స్‌పోర్ట్ ఇండస్ట్రీ'లకి సంబంధించినవారు. ఉక్కు పరిశ్రమ అభివృద్ధి కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వంపై ఈ ప్రతినిధి వర్గం వత్తిడి తీసుకురావడానికి అవకాశం వుంది. క్రితం వచ్చిన ఒక డెలిగేషన్ చర్చల్లో అసమగ్రంగా వున్న కొన్ని విషయాలు ఈ ప్రతినిధి వర్గం కొనసాగిస్తుందని కూడా ఒక వార్త.

ఇందిరా కాంగ్రెసు నిర్ణయాలు

బొంబాయి సమావేశంలో ఇందిరా కాంగ్రెసు చాలా నిర్ణయాలు తీసుకున్నది. వాటిని అమలు పర్చడం విషయం రాబోయే పారమెంటు సమావేశంపై ఆధారపడి వుంటుంది. ఈ అమలుపర్చడంపైనే ఇందిరాగాంధీ కాంగ్రెసు గౌరవం ఆధారపడి వుంటుంది.

ప్రీవీపర్సుల రద్దు విషయం ఒక రూపం ఏర్పరచుకుంది. నిబంధనల గురించి ఈవారం నిర్ణయమవుతుంది. తక్కిన ప్రతిపాదనలు నిర్ణయాలకి అతీతమైనవి. ఈ కష్టతరమైన విషయాలు క్రియారూపంలోకి ఎలావస్తాయో వేచి చూడాల్సిందే.

జాతీయాలు

జనరల్ ఇన్సూరెన్సును జాతీయం చెయ్యాలనే వాదన ఒకటుంది. జాతీయం చెయ్యడం మంచిదేగాని, అందులో లోతుపాతులు తెలుసుకుని దిగడం మంచిది. ముఖ్యంగా విదేశీ కంపెనీల గురించి బాగా ఆలోచించాలి. పట్టణాల్లో ఆస్తులపై సీలింగు విధించడంలో వున్న చట్ట సంబంధమైన చికాకుల దృష్ట్యా పన్నులే మంచి సాధనమని ప్రభుత్వం అనుకుంటున్నది. హోల్‌సేల్ వర్తకం, వ్యవసాయిక ఉత్పత్తులు జాతీయం చెయ్యడం ఒక సమస్యే. రాష్ట్రాలని ఆలోచించకుండా కేంద్రం ఈ విషయంలో ఎలాంటి నిర్ణయాలూ తీసుకోకూడదు.

విదేశీ వ్యాపారాన్ని జాతీయం చెయ్యడం అన్న విషయంపై ఇప్పుడు తాజా చర్చలు సాగుతున్నాయి. ఈ వారంలో అనుసరణీయ విధానాలు ఏమిటో బయటపడతాయని ఆశించవచ్చు. ●



పశ్చిమజర్మనీ సినీప్రేక్షకుల అభిమాన నాయికానాయకులు యూషెగ్లాస్, రాయ్‌బ్లాక్, వీరిద్దరు కలిసి నటించిన చిత్రాలు బాక్సాఫీసు రికార్డులని బద్దలు కొడుతున్నాయట.

పక్షులు చెప్పిన కథ



క్షేమేంద్రుని బృహత్కథామంజరి

అనువాదం: తిరుమల రామచంద్ర

పరాక్రమ కేసరి ఆదేశంపై సారికా సుందరి సంపెంగ మొగడలవంటి తన చంచువులను కదలిస్తూ తనవాదం చెప్ప సాగింది.

అవంతీ నగరంలో అర్థదత్తుడనే వర్తకుడున్నాడు. అతడు కుబేరునివంటి ధనవంతుడు. అతనికొక కుమారుడు. అతనిపేరు ధనదత్తుడు. ధనదత్తుడంటే తండ్రికి చాల ఇష్టం.

కొంతకాలానికి అర్థదత్తుడు, అతని భార్య పరలోకం చేరుకొన్నారు. అర్థదత్తుడు ఒంటరివాడయ్యాడు. అతనికి దుర్జన సహవాసం కలిగింది. శైశవమనేదే ఒక ఉన్మాదావస్థ. దానిలోను దుర్జన సహవాసం. అతడు చెడ్డపని చేసినా స్వార్థపరాయణులయిన ఆ దుర్జన సఖులు బలే బలే మంచిపని చేశావు అంటూ పొగడుతూ, స్త్రీ వ్యసనం, ద్యూతవ్యసనం, పాన వ్యసనం ఈ మూడింటితో అతని సంపదనంతా నాశం చేసి వేశారు. అతడు మరీ ఒంటరివాడై దిక్కులు పట్టుకొని ఎక్కడికో బయలుదేరాడు. భోగమనే కమలాలలో భృంగాలవంటి ధూర్తులు మూర్ఖులను చిట్టచివర వదలిపెడుతారు.

అర్థదత్తుడు నిరాశ్రయంగా దేశాలు తిరుగుతూ చందనపురమనే పట్టణం చేరాడు; సంతాపంతో కుమిలిపోతున్న పాము చల్లని చందన కాననం చేరినట్టు. అక్కడ హిరణ్యగుప్తుడనే వర్తకుడున్నాడు. అతనికి కుమారులు లేరు. ఒక్కతే కూతురు. అర్థదత్తునికి అతని పరిచయం కలిగింది. హిరణ్యగుప్తుడు అర్థదత్తునికి రత్నావతి అనే తన కుమార్తెనిచ్చి వివాహం చేసి, తన యింట్లోనే ఉంచుకున్నాడు.

అర్థదత్తుడు శ్వశుర గృహంలో చాలకాలం సుఖంగా భార్యతోపాటు ఉన్నాడు. కాని, అతనికి స్వదేశానికి వెళ్ళాలనే వాంఛ కలిగింది. మామగారితో 'స్వదేశానికి వెళ్ళుతాను అనుమతి ఇవ్వండి', అని కోరాడు. హిరణ్యగుప్తుడు చాలకాలం వద్దంటూ వచ్చాడు. కాని, అర్థదత్తుడు వినలేదు. తన భార్యతో పాటు అపార ధనంతోను బయలుదేరాడు. 'త్వరలోనే వస్తానండీ' అని మామగారికి చెప్పాడు. వారివెంట ఒక దాసీదికూడా తోడుగా వెళ్ళింది.

దారిలో ఒక నిర్జనాటవి వచ్చింది. అక్కడ పాతాళంవంటి ఒక బిలం కనిపించింది. - అర్థదత్తునికి దుర్బుద్ధి

పుట్టేరది — 'ఎందుకే భార్య? దానితో పాటు దీనిని తాళ్లతో బిగించికట్టి ఈ పాతాళగుహలో తోసివేస్తాను. బరిణలోని ఆమె నగలు తీసుకొని వెళ్తాను' అని దురాలోచన చేసి, భార్య రత్నావతిని, ఆమె చెలికత్తెను పాతాళబిలంలోకి తోసివేసి, రత్నాభరణాలు తీసుకొని బయలుదేరాడు. కృతఘ్నుల హృదయాలలో కరుణ ఎలా వుంటుంది?

పాతాళ బిలంలో త్రోయబడిన రత్నావతి మరణించ లేదు. బిలంలో పెరిగిన తీగలు జొంపము అడ్డుతగులగా వాటి మీదపడి ప్రాణాలు బిగబట్టుకొని ఉంది. రత్నావతి చెలికత్తె మాత్రం మరణించింది. ఈ సంసారంలో ఎవరి కర్మ వారిది. భిన్న కర్మలవల్ల భిన్నఫలాలు కలుగుతాయి. రత్నావతి బాధతో అరుస్తూ వుండిపోయింది.

ఆ దారిని వెళ్లేవారు ఆమె కరుణాక్రందనం విన్నారు. లోపలికిదిగి, ఆమెను పైకితీసి కట్లువిప్పారు. ఈ విషయం అవంతీపౌరులు కొందరికి తెలిసి, ఆమెను గుర్తుపట్టారు. తండ్రి ఇంటికే పిలుచుకొనివెళ్లి భద్రంగా చేర్చారు. ఆమె భయంతో వణుకుతూ తండ్రి ఎదుట నిలబడింది.

'అమ్మాయీ, ఏమిటి నీకీ దురవస్థ? ఎందుకిలా జరిగింది?' అని తండ్రి ప్రశ్నించాడు. ఆమె తనభర్తను నిందించడానికి ఇష్టంలేక 'దొంగలు కొట్టారు. నా నగలను, మీ అల్లుడిని కూడా వెంట తీసుకొని వెళ్లారు.' అని సమాధానం చెప్పింది. తండ్రి ఆమెను ఊరడించి, వేరే నగానట్రా యిచ్చి, ప్రేమతో పోషించాడు. ఆమె ప్రేమపూర్ణ మనస్సు గలది గనుక భర్తనే నిరంతరం తలచుకుంటూ, అక్కడే వుంది.

అక్కడ అర్ధదత్తుడు కొంతకాలానికి ఆ నగలన్నిటినీ అమ్ముకొని తిన్నాడు. దురాత్ముడు; సిగ్గులేనివాడు. మళ్లీ మామగారి యింటికి వచ్చాడు. 'మీ అమ్మాయి మరణించింది. ఆమె కర్మల కోసం డబ్బు కావాలి. మిమ్మల్నే యాచిస్తున్నాను' అని అడుగుదాము అనుకొని ఇంటిలో అడుగు పెట్టాడు.

ఎదుట భార్య కనిపించింది. భయంతో వణికిపోయాడు. 'అయ్యో చచ్చాను' అని అనుకొని శిలాహతుడిలాగ నిలబడిపోయాడు. భార్య అతని స్థితిని చూచింది. వెంటనే దగ్గరికి వచ్చింది. 'మీరు చేసిన పనులు నాయనగారికి తెలియవు. భయపడకండి. నిశ్చింతగా వుండండి' అని చెవిలో రహస్యంగా చెప్పింది. వాడు సంతోషించాడు. మామగారి యింట్లో అందరి గౌరవాలు అందుకుంటూ కొంతకాలం గడిపాడు.

రత్నావతి భర్తగుణం మారిందనుకొని ఎంతో నమ్మకంతో ఉంది. కాని, వాడు ద్యూతవ్యసని. అందువల్ల ధనాశతో ఆమెను ఒకరాత్రి రహస్యంగా చంపి, ఆమె నగలు తీసుకొని పారిపోయాడు.

పురుషులు ఇలా పాపచరితులు, దయలేనివారు. అలాటి దుష్టభుజంగాలను ఎవరు నమ్ముతారు?

శారిక చెప్పిన కథను రాజకుమారుడు విన్నాడు. ఆశ్చర్యపడ్డాడు. చతురులకు చూడామణివంటి చిలుకను ప్రశ్నించాడు నవ్వుతూ, నీ కథ చెప్పవోయి అని. మరకత కాంతి శరీరంతో, కెంపులలాంటి తన ముక్కును అల్లలాడిస్తూ చిలుక చెప్పసాగింది. రత్నపర్వత కుంజంలోని గలగలలు వినిపిస్తున్నాయా అన్నట్టు.

హర్షవతి అనే పట్టణం ఉంది. దానికి రాజు ధర్మనామధేయుడు. ఆ నగరంలో ధనదత్తుడనే వర్తకున్నాడు. ఆయన ఐశ్వర్యంలో కుబేర సదృశుడు. ఆయనకు వసుమతి అనే కుమార్తె ఉంది. ఆ కన్య మన్మథ సంపదలాగ, తారుణ్య వృక్షం పూలగుత్తిలాగ వుంది. ఆ సుందరిని ఆయన తామ్రలిప్త నివాసి అయిన సముద్రదత్తునికి ఇచ్చి వివాహం చేశాడు. పుత్రులు లేనందున ఆమెనే పుత్రుడుగా భావించాడు గనుక అత్తవారింటికి పంపక తన యింటిలోనే పెట్టుకున్నాడు.

ఆ చంద్రముఖి ఒకసారి ప్రొద్దుపోక మేడమీది ఎత్తయిన వాతాయనంలో కూర్చుని వీధిలో వెళ్తున్నవారిని చూస్తున్నది. అప్పుడు వీధిలో ఒక బ్రాహ్మణ యువకుడు వెళ్తున్నాడు. అతడు యువకుడు. స్నానంచేసి శుచిగా వెళ్తున్నాడు. అతనిని వసుమతి చూచి పెద్దగాలి వీచితే నీరు కదలిపోయే వతిలాగ కామంతో వ్యాకులత చెందింది. కుమనే గట్లను కూల్చివేసే దుర్బుద్ధి పొడమింది. తన చెలికత్తెతో ఇలా అన్నది:—

'సఖి, పూర్ణేందు వదనుడయిన ఈ బ్రాహ్మణుడు పెనుబాములాగ నాకు కనిపిస్తున్నాడు. అతనిని చూచీ చూడగానే నా దేహం విషం వ్యాపించినట్టు వేడెక్కిపోయింది. అతని రొమ్మును బలంగా ఆలింగనం చేసుకొని నా చనుకట్టు అణగకపోతే, నా యీ యౌవనం ఎందుకు? దండుగ.'

మన్మథాకుల అయిన వసుమతి, ఇలా తన చెలికత్తెకు నచ్చజెప్పి, ఆమెతో ఆ యువకుడిని పిలిపించుకొని, రహస్యంగా గడపసాగింది. రాగవతుల మనస్సును ఆకట్టేవారెవరు?

ఇలా ఆ విలాసవంతునితో వసుమతి కులుకుతూ వుండగా, ఆమె భర్త, సముద్రగుప్తుడు చాల కాలానికి చూడ వచ్చాడు, ఎంతో ఉత్కంఠతో. మామగారు చాల ఆదరించాడు.

రాత్రి పడింది. అతడు మధుపానంతో కైపెక్కి ఎర్రటి కన్నులతో పూవుల దండలతో అందంగా గుమగుమలాడుతూన్న పడకగదికి వెళ్లాడు. వసుమతి మరొకని మరిగినది. చలితో బాధపడుతున్నట్టుగా, భుజాలతో రొమ్ములు, తొడలతో శ్రోణీతలం గట్టిగా మూసుకొని అతడు తనను ఎక్కడ తాకుతాడో అన్నట్టుగా, పెద్దగా నిట్టూరుస్తూ బోరగిల పడుకొంది; మాట్లాడలేదు. ఆ ముగ్ధుడు — వెర్రివాడు, ఆమెను సంతోషపెట్టడానికి ఎంతగానో అనునయించాడు. 'ఇతరులను మరులుగొన్న స్త్రీలు, గర్వపడే స్త్రీలు, ఎప్పుడూ కోపగించుకొనే స్త్రీలు, తరచు అసమర్థులు, మూర్ఖులు అయిన వారి చేతుల్లో పడుతారు.' అని దుఃఖపడుతూ వసుమతి తండ్రిభయంతో, చేదుమందు లాగ వున్న భర్త పక్కన పడుకుంది.

కాని, వసుమతి అదివరకే తన ఉపపతికి నిర్జనమయిన ఉద్యానవనానికి అర్ధరాత్రి రావలసిందిగా సంకేతం ఏర్పాటు చేసింది. భర్త మద్యమత్తుడై మొద్దులాగా పడి నిద్రపోతున్నాడు. అతి

బృహత్కథామంజరి

చూచింది. లేచి చప్పుడు కాకుండా మునిగాళ్ళమీద నడుస్తూ వెళ్ళిపోయింది.

ఆమె రహస్యంగా దొంగచాటుగా వెళ్ళడం ఒక దొంగ చూచాడు. భర్త పక్కనుంచి సర్వాభరణాలతోను వెళ్ళుతున్నది. ఆమెకు తెలీకుండా వాడు ఆమె వెంట శూన్యోద్యానానికి వెళ్ళాడు.

ఆ శూన్యోద్యానంలో కాచుకొని ఉన్న బ్రాహ్మణ కుమారుణ్ణికొందరు చూచారు. దొంగ అనుకుని, మెడకు తాడుకట్టి ఉరి పోశారు. మెడకు ఉరితాడుతో తన ప్రియుడు వేలాడుతుండడం వసుమతి చూచింది. ఏదో పెద్ద వ్యాధి తగిలినట్టు కిందపడి విలపించింది: 'హా ప్రియుడా, శ్రమను పోగొట్టే అమృతంవంటి వాడా, ప్రణయామృత దీధితీ, ఎక్కడున్నావు? స్మర సర్వస్వమయిన ఒక్క పలుకు పలుకు; కర్ణామృతం కలిగించు.'

ఎంతోసేపు ఇలా విలపించి, మెడతాడు విప్పి, ఆ శవాన్ని ఆలింగనం చేసుకొంది. తలమీద పూవులు ఉంచి, తాంబూలం ఇంకా నోట్లోఉన్న ఆ శవం ముఖాన్ని తన పెదవులు కంపిస్తుండగా ముద్దు పెట్టుకుంది.

అప్పుడు, అకస్మాత్తుగా ఆ శవాన్ని వేతాళుడు ఆవేశించాడు. ఆ శవం ఆమె చక్కని ముక్కును పళ్ళతో కొరికింది— చేసిన తప్పుకు శిక్షిస్తున్నదా అన్నట్టు?

ముక్కు తెగిన వసుమతి నెమ్మదిగా, దుఃఖంతో శయ్యాగారానికి తిరిగి వచ్చి, భర్త పక్కన పడుకుంది.

'అయ్యో! అయ్యో! ఈ పాపిష్ఠుడు నన్ను చంపి వేశాడు.' అని అరిచింది. 'ఏమిటి? ఏమిటి జరిగింది?' అంటూ సముద్ర దత్తుడు మేల్కొన్నాడు; హఠాత్తుగా...మామగారుకూడా మేల్కొని పరుగెత్తి వచ్చాడు. కుమార్తె ముక్కు తెగి వుండడం చూచాడు. కోపంతో చివాట్లు పెట్టాడు; తెల్లవారగానే, రాజాస్థానానికి అల్లుణ్ణి లాక్కుపోయాడు; కుమార్తెను కూడా పిలుచుకునివెళ్ళి, రాజుకు చూపి జరిగిన సంగతి తెలిపాడు.

సముద్రదత్తుడు తను వసుమతిని ఏమీ చేయలేదని వాదించాడు. న్యాయమండలి సభ్యులు 'ఇతనిది ఎంత గడసరితనం' అంటూ కోపంతో ముఖం తిప్పుకున్నారు. రాజు అతనిని నిర్బంధంలో వుంచవలసిందని వుత్తరువు చేశాడు.

ఆ సమయంలో రాత్రి వసుమతిని వెన్నాడిన దొంగ రాజాస్థానానికి వచ్చాడు. రాత్రి జరిగిన సంగతిని నరనాథునికి నివేదించాడు; రాజు అభయమివ్వగా తన మాటలు నిజమని రూఢి చేయడానికి శవం పళ్ళలో చిక్కుకున్న ముక్కు ముక్కను ఆస్థాన సభ్యులకు చూపాడు.

రాజు నిజం గ్రహించాడు. వసుమతిని వెంటనే నిర్బంధంలో వుంచి, శిక్షగా చెవులు కోయించి వెళ్ళగొట్టాడు. నిరంతరం మేల్కొని జాగరూకుడుగా వుండే ఆ దొంగను నగరానికి దండపాలుణ్ణి చేశాడు.

ఇలా, స్త్రీలు పాపానికి, ద్రోహానికి ఇండ్లు. అలాటివారి ప్రేమపాశంలో పశువుకానివాడు ఎవడు తగులుకొంటాడు?

ఈ కథను చెప్పగానే, చిలుకకు పూర్వజన్మ స్మరణ వచ్చింది. అది వెంటనే చిత్రసేనుడనే గంధర్వుడుగా మారింది. గోరువంక తిలోత్తమగా మారింది.

ఈ కథలు చెప్పి వేతాళుడు విక్రమసేనుణ్ణి అడిగాడు. 'పాపానికి ఆయతనం స్త్రీలా, పురుషులా, చెప్పు. తెలిసీ చెప్పకపోయావా, నీతల వేయి వ్రక్కలవుతుంది.'

వేతాలుని ప్రశ్నకు రాజు తన మౌనాన్ని కూడా మరిచి 'పురుషులలో పాపులు తక్కువ. స్త్రీలను బ్రహ్మ ప్రయత్న పూర్వకంగా పాపంతోనే సృష్టించాడు' అని సమాధానం చెప్పాడు

రాజు సమాధానం వినగానే వేతాళుడు మళ్ళీ కనిపించకుండా పోయి, చెట్టుకొమ్మకు వ్రేలాడడం కనిపించింది.

(ఇంకా వుంది)

సవ్యమైన పెంపకానికి రక్తి
బోర్న్‌విటా శక్తి!



ఎదిగే వయసులోని చదువుకొనే పిల్లలకు రోజువారీ భోజనంవలని చేకూరే శక్తి చాలదు. వారికి కలిగే శక్తి అంతా చదువుల్లో ఆటలల్లో హరింపు అయిపోతుంది. పిల్లల సవ్యమైన పెంపకానికి సరియైన పోషణకు అధిక శక్తి చాల అవసరం. తగిన శక్తిని సమకూర్చేందుకు వారికి ప్రతిరోజూ బోర్న్‌విటా ఇవ్వాలి. బోర్న్‌విటాతో పిల్లలు ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండగలరు.

రుచికరమైన శక్తి పోషకమైన బోర్న్‌విటా కోకో, పాలు, మాల్ట్, పంచదారల సంతులిత మిశ్రమము, మరి దీనిని తయారుచేసేవారు—క్యాడ్‌బరీస్



శక్తి, ఉత్సాహం — మరియు రుచికోసం క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా!

మగువగా మారి పోయిన మగవాని అనుభవాలు!

2

డా॥ పెపిటా సిమ్మన్స్



అమ్మాయిగా మారిపోకముందు గార్డన్ లాంగ్లీ హాల్—
కొద్ది సంవత్సరాలకిముందు తీసిన చిత్రం.

ఆమె ఒకప్పుడు మిస్టర్ గార్డన్ లాంగ్లీహాల్. సుప్రసిద్ధ నటి మార్గరెట్ రూథర్‌ఫోర్డ్ పెంపుడు కొడుకు. జాక్వెలీన్ కెన్నడీ, ప్రిన్సెస్ మార్గరెట్ మొదలయిన వారి జీవిత చరిత్రలు రాసిన వ్యక్తి. ఇప్పుడు 'అతను' లేడు. 'ఆమె' మాత్రం ఉంది...

[గతసంచిక తరువాయి]

నాకు వయస్సు పెరిగినకొద్దీ, యుక్త వంతొకి వచ్చినకొద్దీ 'జీవించటం' మొదలుపెట్టడానికి ప్రయత్నించాను. జుట్టు కత్తిరించుకున్నాను. మగవాడి ననిపించుకునేందుకు ఒక రకం ట్వీడ్ కోట్లు వేసుకునే వాడిని. తక్కిన 'అబ్బా యి'లాగే ఉండటానికి ప్రయత్నించే వాడిని.

షేవ్ చేసుకుందామని గడ్డం గీసుకునే వాడిని—అసలు గడ్డం మొలిస్తేకదా? నా శరీరంమీద జుట్టు పెరిగేది కాదు. నా చర్మం ఎంతో నున్నగా ఉందని అందరూ అనేవారు.

నాగొంతుక మారలేదు.కీచుగానేఉండేది.

తక్కిన అబ్బాయిలకి అమ్మాయిలమీద ఆసక్తి పెరిగేది. నాకు ఏమీ అనిపించేది కాదు. అమ్మాయిలు స్నేహితురాళ్ళుగా కావాలనిపించేది, అంతే. అబ్బాయిలతో మెలిగితే ఇబ్బందిగా ఉండేది ఎందుకో'

నా పద్ధెనిమిదవ ఏట బడిసదిలి, బ్రిటన్ అనేచోట 'సదర్న్ వీక్లీ న్యూస్' అనే పత్రికలో జూనియర్ విలేఖరిగా చేరాను. ఎక్కువగా పెళ్ళిళ్ళ, మరణాలు — వీటిని గురించి రాసేవాడిని. అయితే, ఒకసారి సర్. విన్‌స్టన్ చర్చిల్ భార్య క్లెమెన్టయిన్‌ని ఇంటర్వ్యూ చేశాను.

ఇంతలో మా అమ్మమ్మ పోయింది. నేను ఒంటరి అయిపోయాను. నా జన్మహక్కు, మహిళగా జీవించటం;

అమ్మాయిగా మారిపోయిన అబ్బాయి స్వీయగాథ!

వయస్సు పెరిగిన కొద్దీ నా బాధ ఎక్కువ అయ్యేవి. నేను వివాహం చేసుకో లేదు.

ఊరి జనం 'గార్డన్ మామూలు మనిషి కాదు. అతనికేదో రోగం ఉంది' అని గుసగుసలాడుతున్నారని ఊహించుకుని నన్ను నేనే హింసపెట్టుకునే వాడిని.

పోనీ, ఒక కొత్త ఊరికి వెళ్ళిపోతే? ఒక పెద్ద నగరంలో నన్ను గురించి పట్టించుకునే వాళ్ళెవరుంటారు?

అమెరికాకి వెళ్ళాను. అక్కడ మా 'అంట్' ఆలిస్ ఉండేది. నా పందొమ్మిదో ఏట నెవాడా ఉత్తర భాగంలో ఒక ఉద్యోగం సంపాదించుకున్నాను. ఒక ఇండియన్ 'హాస్టల్'లో టీచర్ని అయ్యాను.

అక్కడ నాకు చేతినిండా పని ఉండేది. పిల్లలకి నేను ఇంకా ఎన్నోవిధాల ఉపయోగపడాలని కృషి చేసేవాడిని. నా బాధని గురించి అంతగా ఆలోచించేందుకు ఓపిక ఉండేది కాదు.

అక్కడి ఇండియన్ పిల్లలని చూస్తూ ఉంటే నాలో ఏదో సంచలనం కలిగేది. నాకే పిల్లలు ఉంటే, అనిపించేది.

ఒక రోజు ప్రమాదవశాత్తూ నా భుజం ఒకటి విరిగింది. కొన్ని రోజులు ఆసుపత్రిలో గడిపి, తిరిగి అమెరికా సంయుక్త రాష్ట్రాలకి తిరిగి వచ్చేశాను. నెవాడా లోని ఊరికి చేరుకున్నాను. అక్కడ 'నెవాడా డెయిలీ సెయిల్' పత్రికలో సొసయిటీ ఎడిటర్ని అయ్యాను.

కొంతకాలం తర్వాత న్యూయార్క్కి మారిపోయాను. రచనలు చేశాను.

ఈ రచనలలో మునిగి ఉండటం వల్ల డాక్టర్లకి వెళ్ళటానికి, పెద్దలతో మాట్లాడటానికి తీరిక లేదని చెప్పటానికి వీలయ్యేది.

అయినప్పటికీ సమయంలో నాలో అణిగి ఉన్న బాధ, ఒంటరితనం ముసురుకుంటూ ఉండేవి.

నేను 'సౌండ్ ఆఫ్ ఎ సెయింట్' అనే నాటకం రాశాను. అది అచ్చే సమయానికి నాకు జబ్బు చేసింది. మడమలు, కాళ్ళు, పొట్ట ఉబ్బిపోయాయి. ఆసుపత్రిలో చేరాను. డిశ్చార్జి అయ్యేప్పుడు ఒక డాక్టరు — మీ కాళ్ళలో ఉన్న ఉప్పుని చూస్తే ఎవరయినా మీకు కడుపు తున్నారనుకుంటారు, అని పరిహాసంగా అన్నాడు. నేను తప్ప అందరూ నవ్వారు.

నేను తిరిగి రచనలో మునిగిపోయాను. ఇదే నాకు మత్తుమందుగా ఉండేది.

కొంతకాలం 'బోస్టన్ గ్లోబ్' అనే పత్రికలో పనిచేశాను. ఆ కాలంలో ప్రిన్సెస్ మార్గరెట్ వివాహం 'కవర్' చేశాను ఆ పత్రిక కోసం. తర్వాత ఆమె జీవిత చరిత్ర రాశాను. దీని తర్వాత శ్రీమతి జాక్వెలిన్ కెన్నెడీ, శ్రీమతి 'లేడీబర్డ్' జాన్సన్ల జీవిత చరిత్రలు రాశాను.

అంటే, 'గొప్ప'వారితో కలిసి తిరగటం మొదలుపెట్టానన్నమాట. ఇంగ్లండుకి ఒకసారి వెళ్ళినప్పుడు 'కాంటర్ బరీ ఆర్చి బిషప్' నన్ను భోజనానికి పిలిచాడు. ఎందుకంటే, నేను రాసిన నాటకం మత సంబంధమయినది!

నేను రచయితగా నిలబడగలిగాను. ఇక ఎక్కడికీ 'పారిపో' నవసరం లేదు. నేను పెద్ద మగవాడినని ఎవరికీ రుజువు చెయ్యనవసరం లేదు. నా పుస్తకాలలో మునిగిపోయాను.

నా నివాసం చార్ల్స్టన్ అనే ఊరికి మార్చుకున్నాను. అక్కడ ఒక పెద్ద ఇల్లు కొనుక్కున్నాను. ఒక ఇబ్బంది వచ్చింది. నేను పెద్దగా ఉన్న బ్రిటిష్ బ్రహ్మచారిని నాపైన కొందరి దృష్టి పడింది. కొందరు ఎగతాళి దృష్టి ...

అంతేకాదు నేను మా స్నేహితులందరూ సహాయపడే ప్రేమ సంబంధాన్ని నమ్మేవాడిని. నేను ఉన్న ఊరిలో నన్ను హీనంగా చూసేవారు ...

పార్టీలలో ఆడవాళ్ళతో కలిసే అవకాశాలు వచ్చేవరకూ — నేను దూరంగా ఉండటం చూసి 'ఇతడు పురుష సంపర్కమే కోరే రకం' అనుకునేవారు కొందరు..

ఒకసారి ఒక పెద్ద మనిషి నాతో నా ఇంటికి వచ్చి నన్ను బలవంతం చెయ్యబోయాడు ...

రచయితగా నాకు ప్రారంభం కావాలి అందరికీ దూరంగా ఉండాలని ప్రయత్నించే వాడిని.

ఇలా ఉండగా నా శరీరంలో కొన్ని మార్పులు వచ్చాయి. నా రొమ్ములు విపరీతంగా పెరగటం మొదలు పెట్టాయి. నా వక్షప్రదేశంలో ఒక రకమైన సలుపు అనటం మొదలయింది.

ఈ కాలంలో ఒక విచిత్రమయిన సంఘటన జరిగింది. వారం, వారం మంగళవారం! వెళ్ళలేని విధిపోయిన జాబ్స్ సెంచుకున్నాను. ఒకసారి ఈ పొరుగువాళ్ళతో నేను ప్రకృతి శాస్త్రజ్ఞని చూడటానికి 'జాన్స్ హాప్కిన్స్'కి వెళ్ళినప్పుడు నేను 'హిజ్రా'ని అనుకుని రక్షకభటులు నన్ను ద్వారం వద్దనే ఆపేశారు!

ఇక జాగ్రత్తపడే రోజులు లేవనుకున్నాను. ఏదో ఒకటి తేల్చుకోవాలనుకున్నాను.

(ఇంకా ఉంది)

ఉత్తరాలు రాసేవారికి మనవి

ఉత్తరాలు రాసేవారు ఈ కిందివి గమనించగోరుతాము.

—రచనలలో ఇంగ్లీషు పదాలు వాడరాదు.

—రాసేవారి పూర్తిపేరు చిరునామా ఉత్తరంలో ఉండాలి. అంతా తెలుగు లిపిలోనే ఉండాలి.

—అన్ని ఉత్తరాలూ వ్యక్తిగతం కాక సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రికకి రాయాలి.

—సంపాదకుడు

ఒక వారం విపరీతం

ఫాలాక్షుడు

ప్రియురాలి తల నరికిన ప్రియుడు

ఎదరు కూడప్పట్టి అనే వూళ్ళో 29 ఏళ్ల పెరుమాళ్లు తన ప్రేయసి కాళియమ్మ అనే ఆమె తల నరికి రక్తం కారుతున్న ఆ తలను ఒక చేత్తోను, రక్తం కారుతున్న కత్తిని మరో చేత్తోను పట్టుకుని వూరంతా భయంతో చనిపోయేలా తిన్నగా పోలీసు స్టేషనుకు వెళ్ళి విషయం చెప్పి లొంగిపోయాడట. తను కాళియమ్మ తల నరుకుతుండగా ఆమె కూతురు తులసి అడ్డువస్తే ఆమెను కత్తితో గాయపరచినట్టు కూడా అతను వెల్లడించాడట. ఇంతకీ యీ ఘోర, కిరాతక చర్యకు కారణం తెలియలేదు.

అగ్నిప్రమాదంలో అయిదుగురు పిల్లల మరణం




తన భర్త తిరుపతి కొండకు వెళ్ళడంవల్ల మద్రాసులో చిన్నపొన్ను అనే ఆమె తన ముగ్గురు పిల్లలనూ తీసుకుని రాయపేటలో వున్న తన అన్నగారు వాయకృష్ణన్ ఇంటికి వెళ్ళిందట. మొన్న 17 వ తేదీన ఆమె ముగ్గురు పిల్లలూ, వాయకృష్ణన్ కొడుకు, ఎదురింటివారబ్బాయి—మొత్తం అయిదుగురూ కలిసి మేడమీద ఆడుకుంటుండగా మేడకు నిప్పంటుకుందట. మంటలు చూసి చుట్టుపక్కల వారు పరిగెత్తుకొచ్చేసరికి మేడమీద పిల్లల ఆర్తనాదాలు హృదయ విదారకంగా వినిపించాయట. పైనుంచి వారి చేతులు కనబడడం, రక్షించడానికి వెళ్ళబోయేటంతలో కాలుతున్న దూలం (నాటికప్పు) కూలి వాళ్ళమీద పడడం జరిగాయట. మొత్తం అయిదుగురు పసిపిల్లలు (8 నుండి 4 ఏళ్ళ వయస్సు) కాలి చనిపోయాక, గంట వాయించుకుంటూ నిప్పునార్పు యంత్రం వచ్చిందట.

అన్నంలో విషం కలిపి అయిదుగురికి పెట్టిన అబల!

బెంగళూరు చింతామణికి చెందిన నారాయణమ్మ అనే ఒకామె అన్నంలో విషం కలిపి, తన భర్తకు, అత్తమామలకు, పనిమనిషికి, ఆమె కూతురుకు పెట్టిందట. విషాన్నం తిన్న ఐదుగురూ చనిపోయారట. అంత భయంకర దారుణ చర్యను అంత చేటు స్థిమితంగా చేయడానికి కల కారణమింకా తెలియలేదు.

* * *


గ్వాలియర్‌కి చెందిన ఆస్టన్ అనే గ్రామంలో ముక్తార్ ప్రసాద్ అనే యువకుడు పుష్ప అనే 16 ఏళ్ళ అమ్మాయిని పెళ్ళాడుదామని ఆశపడి, కుదరనందువల్ల ఆమెను, ఆమె చెల్లెలు 8 ఏళ్ళ శారదను వార్ధా ఎత్తుకుపోయాడట—ఐ మీన్ తీసుకెళ్ళాడట. పోలీసులు ఈ ముగ్గుర్నీ పట్టుకుని, పిల్లలిద్దర్నీ కన్నవారింట్లోనూ, యీయన్ని జైల్లోనూ చేర్చింది.



14 వ తేదీరాత్రి ఢిల్లీ జైసింగ్ రోడ్డులో ఒకామె ఒంటరిగా నడిచిపోతోందట. ఆమె వై. డబ్ల్యు. సి. ఏ. Y.W.C.A.) హాస్టలు సెక్రటరీట. ఒంటరిగా పోతున్న ఆమెను ఓ బీటు కానిస్టేబుల్ పట్టుకుని ముద్దు పెట్టుకున్నాడట. దాంతో ఆమె వెర్రికేకలేసేసరికి చుట్టుపక్కలనుంచి జనం వచ్చి ఆ పోలీసాయన్ని పోలీసుస్టేషనుకు చేర్చారుట. సదరు కానిస్టేబులు బ్రహ్మాదతీ-తాగిన మైకంలో కూడా ఉన్నట్టు తేలిందట.

సిబ్బంది లేని రైల్వే స్టేషన్

30 సంవత్సరాలకు పూర్వం తిరువనంతపురం సమీపంలో సిరుహావుణి అనే ఒక రైల్వే స్టేషను కట్టబడిందట. అయితే ఆ స్టేషను ఆదాయంకన్నా ఖర్చే ఎక్కువని, అక్కడి రైల్వే సిబ్బందిని మరో చోటుకు తరలించి, కమీషనుమీద టిక్కెట్లమ్మేందుకు ఒకన్ని నియోగించిందట ఆ శాఖ మూడేళ్ళ క్రితం. ఆ కమీషను చాలక ఆ వ్యక్తి రెండేళ్ళ



క్రితం పని మానుకుని పోయాడట. ఆనాటి నుంచి నేటివరకూ ఆ స్టేషనులో ఆ శాఖ అధికారులు ఎవ్వరూ లేరట. కాని, చిత్రమేమిటంటే పోయే రైలూ, వచ్చే రైలూ పిలిచినట్టక్కడ ఆగుతున్నాయట. ప్రయాణీకులు కూడా దిగడం ఎక్కడం చేస్తున్నారట. దిగేవాళ్ళ దగ్గర్నుంచి టిక్కెట్లు తీసుకోడంగానీ, ఎక్కేవాళ్ళకు టిక్కెట్లమ్మడంగానీ లేకుండా, ప్రయాణీకులకు ఎట్టి విధమైన ఆటంకమూ కలగకుండా రెండేళ్ళుగా జరుగుతోందట—ఆహా!! ఇట్టి స్టేషను ప్రపంచంలో ఎక్కడైనా వుందా!! ఈ సంగతి మాకు తెలియదని ఆ శాఖ అధికారులన్నారట. ఈ స్టేషను కావాలని కాంపిటీషనుగా మే మే నడుపుతున్నాం అనటానికి వీలవుతుందేమోననిపిస్తుంది.

వెనుకబడినతనం అనేది అన్నిప్రాంతాలలో ఉన్నది

16.1.70 సంచికలో ప్రచురించిన రాధ, కడప జిల్లావారి లేఖ చదివాము. చిన్న చిన్న ఉద్యోగాలకు కూడా కోస్తా జిల్లావారు రాయలసీమ వెళుతున్నట్లు, అక్కడి వారిని అవహేళన చేస్తున్నట్లుగా వ్రాశారు. ఉద్యోగాలకోసం స్వరాష్ట్రంలోనే తమ ప్రాంతంనుండి మరో ప్రాంతానికి వెళ్ళటం నేరమా! ఇదినేరమే ఐతే భారతదేశంలో ఏచోటికైనా వెళ్ళి స్థిరపడవచ్చు అని మన రాజ్యాంగంలో ఎందుకు వ్రాసుకున్నాం? ఆ లెక్కకొస్తే ఉద్యోగాలు, వృత్తులకోసం తమ రాష్ట్రాన్ని వదిలి వెళ్ళే తమిళులు, కేరళీయులతో పోలిస్తే ఈ కోస్తా జిల్లాలవారు ఎన్నో వంతు? అలా వెళ్తున్నారని తమిళులను కేరళీయులను నేరస్థులంటామా! అలా అంటే అది పిచ్చివాగుడు క్రిందకు వస్తుంది.

ఇక పోతే ఒకర్ని చూచి ఒకరు అవహేళన చెయ్యటం అనేది మన సమాజంలో పాతుకు పోయిన బలహీనతల్లో ఒకటి. వివేకం ఉన్నవారు ఎవరూ ఇటువంటి లొల్లి అవహేళనలు చెయ్యరు. నోటి దూల ఉన్నవారే అటువంటి చౌకబారు కూతల్లోకి దిగుతారు. ప్రజాస్వామికరాజ్యంలో ఎంత సోషలిజం అని మొత్తుకున్నా, ఉన్నవాడికి, లేనివాడికీ మధ్య అంతరం ఎప్పుడూ ఉండి తీరుతుంది. ఈ అంతరమే ఒకర్ని చూస్తే మరొకరి చిన్న చూపుకు కారణం. ఈ అంతరాన్ని ఏవిధంగా తొలగించి రాష్ట్రంలోని ప్రజలందరికీ అభివృద్ధిని సమంగా పంచాలనేది ప్రభుత్వం చేపట్టే విధానాల మీద ఉంటుంది. అంతే గాని ప్రాంతీయ దురభిమానాలతో ఒకర్నొకరు ద్వేషించుకొని దుమ్మెత్తి పోసుకుంటే అభివృద్ధి రాదు. తెలంగాణా రాయలసీమలు వెనుక బడిన ప్రాంతాలు కావచ్చు. కాని ఇప్పటి ప్రభుత్వం హయాంలో కోస్తా జిల్లాలు బాగా అభివృద్ధి చెందినవంటే అది అపోహ మాత్రమే. అక్కడ ఉన్న కృష్ణా, గోదావరీ నదులు, ఆ నదులద్వారా వ్యవసాయం, పంటలవేవీ ఈ ప్రభుత్వ హయాంలో సాధించిన అభివృద్ధి గాదు. బ్రిటిష్‌వారి హయాం నుంచీ ఉన్నదే.

రాయలసీమలో మంచి నీళ్ళకు కూడా నోచుకోని ప్రాంతాలు ఉన్నాయన్నారు లేఖకులు. నిజమే. కాదంటున్నది లేదు. అటువంటి పరిస్థితికి ఆ ప్రాంతీయులపై కోస్తా జిల్లాలవారి సానుభూతి ఎప్పుడూ ఉంటుంది. కాని అటువంటిపరిస్థితి రాయలసీమలోనే గాదు ముఖ్యమంత్రియైన శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి సొంత జిల్లా గుంటూరులో కూడా మంచినీళ్ళకు నోచుకోని గ్రామాలు ఈ రోజుకూ చాలా ఉన్నై అంటే నమ్ముతారో లేదో! కోస్తా జిల్లాలు ఏ స్థితిలో ఉన్నదీ మొన్న వరదలు వచ్చినప్పుడు తెల్సింది గదా! ఎక్కడి కాపూరు బైటప్రపంచంతో సంబంధం తెగిపోయి ద్వీపాలు అయి బంధుజనం బ్రతికే ఉన్నారో లేదో కూడా వెళ్ళి చూచుకొనే వీలులేని నిస్సహాయస్థితిలో పడ్డారు అక్కడ ప్రాంతీయులు. అనావృష్టివల్ల రాయలసీమ వెనుకబడితే, అతివృష్టి నిరోధక పథకాలు లేక కోస్తా జిల్లాలు వెనుకబడ్డై. ఏరాయి అయితేనేం పళ్ళూడగొట్టానికి. కోస్తా జిల్లాలలో ఎన్ని గ్రామాలు రోడ్ల సౌకర్యం కల్గి ఉన్నై? ఒక్కసారి పర్యటిస్తే వాస్తవం ఏమిటో తెల్సి భ్రమలు తొలగిపోతై. మరి ఇంత దుస్థితిలో ఉన్నా బ్రహ్మానందరెడ్డిగారు గుంటూరుకు ఒరగబెట్టిందేముంది? ఏమైనా చేస్తే తన సొంత జిల్లాకు చేసుకున్నాడని అపవాదు వస్తుందేమోనని భయం. గుంటూరు జిల్లావారికి మనజిల్లావాడు ముఖ్యమంత్రి అని చక్కిలిగిలి సంతోషమే కాని కడుపునిండే అభివృద్ధి ఏమీ లేదు.

చెప్పొచ్చేదేమంటే వెనుకబడినతనం అనేది అన్ని ప్రాంతాల్లోనూ ఉన్నది. కోస్తా జిల్లాల్లో శ్రీకాకుళం వెనుకబడిందిగాక బాగా అభివృద్ధిలో ఉందా? రాయలసీమలో పంటలు పండడం లేదని అక్కడి ప్రజలకు బియ్యంసప్లై చెయ్యడంలేదా! తెలంగాణాలో ఉన్నదని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన భారీ పరిశ్రమల్ని రాజధాని హైదరాబాదులో పెట్టడం మానేశారా? అటు భారీ పరిశ్రమలేగాక ఎన్నో కోట్లు ఖర్చు చేస్తూ నాగార్జున సాగర్‌ను కూడా తెలంగాణాలోని నల్గొండ జిల్లాలోనే కదా కట్టుతున్నారు! మరి తెలంగాణా రాయలసీమలవారికి చెయ్యందేమిటి, కోస్తా జిల్లాల వారికి త్రవ్వి తలకెత్తుతున్నదేమిటి? 'జై! పాతాళభైరవి' అని 'నరుడా! ఏమి నీకోరిక' అంటే అభివృద్ధి కావాలి అనటానికి ఇదేం పురాణయుగమా! కళ్ళు మూసి కళ్ళు తెరిచేలోగా ఎలా వస్తుంది అభివృద్ధి! దేశంలో ఎన్ని వెనుకబడ్డ రాష్ట్రాలు లేవు! ఆరాష్ట్రాల్లో ఎన్ని వెనుకబడ్డ ప్రాంతాలు లేవు. అసలు ఆలెక్కకు వస్తే మనదేశమే వెనుకబడ్డ దేశంగదా! ఈ వాస్తవాలను పునశ్చరణ చేసుకుంటే ప్రాంతీయ దురభిమానాలతో ఒకర్నొకరు ద్వేషించుకోవటం అవివేకమని తోచదా!

—చింతంపాటి శివరామశర్మ,
(హైదరాబాదు)

ప్రయాణం



— యస్. సత్యమూర్తి

ఏ తేదీలూ అవీ సరిగ్గా గుర్తులేవు.

నాకు జ్ఞాపకం వున్నంతవరకూ ఈ ప్రయాణం అరవై సంవత్సరాల ముందు నాటిది. వెనక్కి తిరిగి చూస్తుంటే అంతా వింతగా అనిపిస్తోంది. దీన్ని గురించి వ్రాద్దామని యింతకు ముందెప్పుడూ అనుకోలేదు. ఇప్పుడే అనిపించింది పోనీ వ్రాస్తే అని. చదివితే ఎవరికైనా ఉపయోగం వుండవచ్చు అనిపించింది. అందుకే సాహసించాను... ఆ ఊరు పేరూ అవీ చివర్లో జ్ఞాపకం చేసుకుని చెప్తాను.

అక్కడంతా చీకటిగా వుంది. స్టేషనులో ఓ చిన్న కిరసనాయిలు దీపం లాంటిది మిణుకు మిణుకు మంటోందే కానీ దట్టంగా కురుస్తున్న చీకటి వర్షాన్ని ఏదేం అభ్యంతరం పెట్టలేకుండావుంది. ఆకాశంలో చుక్కలు తళ తళ లాడుతూ అర్థంకాని భాషలో ఏవో మాట్లాడుకుంటున్నాయి. స్టేషను మాష్టరు గదిలో ఏం చేస్తున్నాడో తెలీదు కానీ ఉన్నాడో లేడో అన్నట్లు నిశ్శబ్దంగా వుంది అక్కడకూడా.

ఆ చీకట్లో. ఆ నిశ్శబ్దపు ఎడారిలో, గట్టిగా చల్లగావున్న ప్లాటుఫారంమీద ఒక్కణ్ణే నించున్నాను. నన్ను పంపించేందుకు ఎవ్వరూ లేరు. కాళ్ళూ చేతులూ కట్టి పడేసినట్లు ఏదో తపనగావుంది. నేనున్నది నరమానవులుండే ప్రపంచంలా లేదు. ఏదో గుభేలు మంటున్న గోళం. తల్లి గర్భంలో ముడుచుకు పడుకున్న శిశువు విముదలకోసం ఎదురుచూస్తున్నట్లు...

దూరాన్నించొచ్చే ఆశలాంటి వెలుగు కోసం ఎదురుచూస్తున్నాను.

ఈ స్టేషన్లో అసలు రైలాగుతుందా అనిపించింది.

ఇదేం రైలుస్టేషను? ఇక్కడ అసలు ఎవడెక్కుతాడు?

ఈ ప్రయాణం చేసే వాళ్ళందరూ యిక్కడే ఎక్కుతారు. అప్పుడు వాళ్ళకి యిలాగే వుంటుంది.

రైలొస్తోంది. నన్ను ఈ వింత ప్రపంచంలోంచి బయటికితీసి కెళ్ళేందుకే వస్తోంది.

అందులోనన్నా నాతో మాట్లాడే వాడెవ్వడైనా వుంటాడా?

రైలొచ్చి ఆగింది. ఎదురుగా నిలబడ్డ పెట్టెలోకి జొరబడ్డాను. చీకటికి చూడ్డం నేర్చుకున్న కళ్ళు వెలుగుమధ్య కెళ్ళగానే వైర్చ్ కమ్మాయ్. కొంచెం సేపటివరకూ ఎవర్నీ గుర్తించలేక

పోయాను. నా కళ్ళకి తెరిపి కలిగిం తర్వాత అక్కడ చాలామందే కనిపించారు. నేను బండి ఎక్కినవేళ వాళ్ళందరికీ నిద్ర వేళయ్యింది. అందరూ జోగుతున్నారు. రకరకాల మనుషులు. రంగురంగుల కాగితాల కుప్పల్లా పడివున్నారు. వంటి మీద ధ్యాసేలేదు వాళ్ళకి.

నా కోసమే ఎదురు చూస్తున్నట్లు వాళ్ళిద్దరు మాత్రం మెళుకువగా వున్నారు. ఎందుకో వాళ్ళ మొహాలమీద ఉదుర్దా. ఆవిడకు కులాసాగా వున్నట్లు లేదు. ఆయాసంతో రొప్పుతోంది. నన్ను చూడగానే ఆయన కొంచెం జరిగి ఆవిడకేసి చూశాడు. ఆవిడ కళ్ళు విప్పింది పూర్తిగా. ఒకళ్ళను మాసి ఒకళ్ళు నవ్వుకున్నారు.

వీళ్ళెవరో నాకు కావలసిన వాళ్ళేనన్న భావం కలిగింది నాలో. కానీ నేను సహజంగామాత్రం వున్నట్లు లేదు. ఏదో వణుకు. బెదురు. వెళ్ళి వాళ్ళదగ్గర కూర్చున్నాను.

రైలు కదిలిందగ్గర్నుంచీ చల్లగాలి వీస్తోంది. వంటికి గుచ్చుకుంటోంది. ఆయనలేచి కిటికీతలుపు వేశాడు. ఆవిడ సంచీలోంచి వో దుప్పటితీసి నావంక చూసింది. కాసేపు తటపటాయించి ఆ దుప్పటి మరుగులోకి ప్రవేశించాను. అది కప్పివుంటే వెచ్చగావుంది.

నా కళ్ళు పూర్తిగా అలవాటు పడ్డాయ్ ఆ వెలుక్కి. వాళ్ళిద్దరికేసి రెప్ప వాల్చకుండా చూశాను.

ఆయన ఆవిడభర్తలా వున్నాడు. మనిషి బలిష్టం. నడివయసు దాటి వుండవచ్చు. ఆవిడ తెల్లగా వెన్నెలలా వుంది. జుట్టు చిందర వందరగా చెదిరి వుంది. ఎర్రటికుంకం బొట్టు నుదురంతా అలుముకుపోయింది చెమటతోపాటు ప్రాకి. ఆవిడకి ఆయాసం తగ్గినట్టుంది రొప్పడం మానివేసింది.

లేచి కూర్చుంది. ఫ్లాస్కులోంచి వెచ్చనిపాలు గ్లాసులోపోసి. గ్లాసు నాకందించింది. అవ్యాజమైన ఆ ఔదార్యం ఏమిటో ఎందుకో ప్రశ్నించే జ్ఞానం నాకు తోచలేదు. ఏద్దనకుండా అందుకని త్రాగేశాను.

ఆయన నాకేసిచూసి మందహాసం చేస్తూ అన్నాడు:

'అంత బెదురుతూ కూర్చోవలసిన పని లేదు నాయనా ...'

నేను మాట్లాడలేదు.

'ఇదివరకెప్పుడూ యిలా ప్రయాణం చెయ్యలేదా ?'

'నాకు గుర్తులేదు'...

'అందుకే అంత కంగారుపడుతున్నావ్.'

అంటోంటే, ఆ కాస్త స్పేపట్లోనే నాలో అహం తలెత్తిందనుకుంటాను. స్టేషనులో బిక్కు బిక్కుమంటూ నిలబడ్డ సంగతి మరుపుకు వచ్చిందనుకుంటా.

'నాకేం కంగారులేదు' అన్నాను.

ఆయన ఆప్యాయంగా నవ్వాడు.

'మేమూ బయలుదేరేటప్పుడు నీలాగే కంగారు పడ్డామయ్యా. చోటు దొరుకుతుందో దొరకదో. మనుషులతో ఎన్ని దెబ్బలాటలాడాలో, ఎన్నిమాటలు పడాలో అని. కానీ ఎక్కింతర్వాత యిక్కడి వాళ్ళు ఎంతో ఆదరంగా నన్ను చూశారు ...'

నేను మాట్లాడలేదు ...

వాళ్ళిద్దరూ మాట్లాడుకుంటున్నారు. నేను నెమ్మదిగా పెట్టంతా కలయజూశాను. ముసిలవాళ్ళూ, ముసక వాళ్ళూ, కుర్రాళ్ళూ, ఆడాళ్ళూ, చంటిపిల్లలూ, తలపాగాలవాళ్ళు, వంటిమీద చొక్కాల్లేనివాళ్ళూ, చుట్టలుపీల్చి తుపుక్కున ఉమ్మేసేవాళ్ళు ... రకరకాల యాత్రికులు.

ఎవరికుటుంబం వారిది. ఎవరి పిల్లలు వాళ్ళకి. వాళ్ళవాళ్ళని సముదాయించుకుంటూ, సర్దుకుంటూ ప్రక్కవాళ్ళతో నవ్వుతూ మాట్లాడుతూ, ఛీత్కారం చేస్తూ పోట్లాడుతూ ... పోతున్నారు—

ఏడ్చే పిల్లలూ — పాలిచ్చి వోదార్చే తల్లులూ, గిల్లెట్టే కుర్రాళ్ళూ ... చీదరించుకుని అల్లరి చెయ్యద్దని బెదిరించే తండ్రులూ. మూలిగే ముసలివాళ్ళూ, విసుక్కునే పడుచువాళ్ళూ.

అలా చూస్తూ చూస్తూ నెమ్మదిగా నిద్రపోయాను నేను.

ఆదేదో స్టేషను. రైలాగడంతో మెళుకువ వచ్చింది.

జనం అప్పుడే నిద్రలు లేచి హడావుడి ప్రారంభించారు. "వేరుసెనగపప్పులమ్మే వాళ్ళూ, కాఫీ, టీలు అమ్మేవాళ్ళూ కేకలు పెడుతున్నారు

లేచి కూర్చున్నాను. పెట్లో ఆయన కనిపించలేదు. ఆవిడమాత్రం వుంది. ఆవిడ కళ్ళు ఎర్రగా వున్నాయ్. నిద్రపోయి లేచినట్లుంది. కుంకం రేకలు పూర్తిగా చెరిగిపోయాయి. జుట్టు మరీ చింపిరిగా వుంది. ఆవిడ ఆ సమయంలో ఎంతో ముసిలిదైపోయినట్లు అనిపించింది.

ఆయన ఏ బాత్‌రూంలోకో వెళ్ళుంటాడనుకున్నాను. లేచి కాళ్ళూ చేతులూ గట్టిగా జాడించి బద్ధకం దులిపి బండిలోంచి దిగాను. కుళాయిదగ్గరకెళ్ళి మొహం, కాళ్ళూ చేతులు కడుక్కుని, కాంటీన్‌లాంటిచోటుంటే అక్కడి జనసమూహంలో పడి హోరాహోరీన సంగ్రామంచేసి నలుగుర్ని ముందువెనకంకి నెట్టి టిఫిన్‌తిని, కాఫీ త్రాగాను. నాలుగిడ్లెన్లు పొట్లం కట్టించి, వో కాఫీ తెమ్మనిచెప్పి పెట్టెదగ్గరకొచ్చాను.

ఆవిడ్ని టిఫిన్ తినమన్నాను. నిరాకరించింది. పోనీ కాఫీ పుచ్చుకోమని ప్రబతిమాలాను. బలవంతంమీద నాలుగు గుక్కలు త్రాగింది. ఇడ్లెన్ల పొట్లం ఆయనకోసం వుంచాను.

'ఈ స్థలం నాదండీ. నేనిక్కడ ఎప్పట్నుంచో కూర్చున్నాను. ఇప్పుడు మీరు గొప్పగా వచ్చి ఆక్రమించారు గానీ,' అంటున్నాడొకాయన. తెల్లలాల్చీ నలిగి వుంది. జుట్టు చెదిరివుంది.

'పెద్ద చెప్పొచ్చావ్ లేవయ్యా. ఈ స్థలం ఈయనదంట. అలాగని రాసి పెట్టాడు. కాళీగావుంది కూర్చున్నాను. ఎవడొస్తాడో చూద్దాం అడ్డం.' అంటున్నాడు రెండో ఆసామి. ముతకరకం కాషారాజా చొక్కా. తలకి ఆకుపచ్చరంగు పాగా. నలభైకొంటు నేతపంచె కట్టుకున్నాడు, చేతులో లావుపాటి చుట్ట సన్నగా, ఘాటైన పొగ. వదులుతోంది. కూర్చున్నచోటనించే నోటికి రెండువేళ్ళు అడ్డంపెట్టి బయటికి ఉమ్మేశాడు. దగ్గర్లో వున్నవాళ్ళు చిరాగ్గా మొహాలు ముడుచుకున్నారు. 'ఏమిటా ఉమ్మడం' అని వో నన్నపాటాయన కసురుకొన్నాడు. ఆయన భార్యేమో, కొంచెం వళ్ళున్నావిడ

ప్రక్కనుంచి మీకెందు కన్నట్లు వేలుతో ఆయన భుజం మీద నొక్కి పెట్టి పొడిచింది. గబగబా ఎవరికీ వినపడకుండా కళ్ళు పెదాలూ పిండుతూ దండించింది భర్తని.

గుర్రుగా, గిర్వాణంగా, నో మాట్లాడకుండా కామరాజు చౌక్కా అయన.

'శేవయ్యా బాబా శే. మహాదర్జాగా అక్రమించావుగానీ' అంటున్నాడు లాల్చీ అయన. 'చెప్పాను కదుటయ్యా శేవనని. ఈ స్థలం నీ బాబు కొన్నాడా. అయన అబ్బనాటిదా? నీకు కాగితం రాసిచ్చాడేవిటి?' అన్నాడు కామరాజు చౌక్కా అయన పెద్దగా నవ్వుతూ.

లాల్చీ అయన కోపంగా చూశాడు. జనంకేసి తిరిగి అన్నాడు.

'ఏమండీ, మీరే చెప్పండి. ఇక్కడ నేను కాదుటండీ కూర్చున్నది. ఎక్కడో దూరంనుండి వస్తున్నాను. ఈయన్నెవరైనా చూశారా యింతవరకూ? చూడండి ఎంత పొగరుగా కూర్చున్నాడో? ఆ మనుషుల మీదే ఉమ్మడం అదీ చూశారా?'

ఈమాట జనంమీద బాగా పనిచేసింది. అడ్డుచొక్కా అయన మోటుతనం జనానికి చిరాగ్గానే వుంది.

'కానండీ, ఆయన అక్కడే కూర్చున్నాడు' అన్నాడొకాయన లాల్చీ అయన్ని చూపిస్తూ.

'పాపం. అలా బాత్‌రూంకేసి వెళ్ళినట్టున్నారు' అన్నదొకావిడ కొంగు సవరించుకుంటూ.

'ఆయన అక్కడ కూర్చుంటే చూసింది నేను కాదుటండీ, నా కళ్ళు నన్నే మోసం చేశాయంటారేమిటి?' అన్నాడొకాయన. ఏదో పేపరు పదిమడతలువేసి విసురుకుంటున్నాడాయన.

జనం తలోకరు తలోకవిధంగా అందుకున్నారు. లాల్చీ ఆయనదే ఆస్థలం అని తేల్చారు.

ఈ ధోరణిచూసి అడ్డచొక్కా అయన మెత్తపడ్డాడు.

అయినప్పైతే మాత్రం ఏమండీ. నన్ను లేచి పోవాలనడం ఏం న్యాయం? ఏదో నేనూ టికట్ కొనుక్కున్న వాడ్నేనూ. కాస్త జరగమని కూర్చుంటే సరిపోలేదూ. అని కాస్త జరిగి చోటు చూపించాడు లాల్చీ ఆయనకి.

లాల్చీ ఆయన స్థలం అంతా నాదే అని యాగీ చెయ్యకుండా సర్దుకు కూర్చున్నాడు అడ్డచొక్కా ఆయన ప్రక్కనే.

ఇద్దరూ కొన్ని స్టేషన్లు దాటే వరకూ మాట్లాడుకోలేదు. ఆ తర్వాత ఏదో తీవ్రంగా మాట్లాడ్డం మొదలుపెట్టి, నెమ్మదిగా తమ చుట్టువున్న ప్రపంచాన్ని మర్చిపోయారు.

అప్పుడు గమనించాను నేను. ఆయన యింకా కనపడలేదు నాకు. బాత్‌రూం కెళ్తే యింతసేపేం చేస్తాడు?

ఆవిడకేసి చూశాను. ఆవిడ కిటికీ లోంచి బయటకి చూస్తోంది. ఆవిడ తల మీద వెండితీగల్లా నెరిసిన వెంట్రుకలు కనబడ్డాయ్. మొహం తెల్లగా పాలిపోయినట్టుంది. నుదుట చెదిరిన కుంకం బొట్టుకూడా లేదిప్పుడు. చీరకొంగుతో మొహం తుడుచుకున్నట్టుంది. తెల్లని ఆవిడ చీరకొంగుకు కుంకుమ అంటి వుంది.

'చూడండమ్మా' అన్నాను నేను ఆవిడ కిటికీ వైపునుంచి తల మరల్చి నావంక చూసింది.

ఆవిడ కళ్ళు నజలంగా, గాజులా తళతళ లాడుతున్నాయి. ఎందుకో చిన్న చిరునవ్వు రేఖ కదులాడింది పెదాలమీద. ప్రయోజకుడైన కొడుకువంక తల్లి చూసే చూపులా వుందా తీరు. ఆరూపం చూస్తే నా కెందుకో గుండె గుబగుబలాడింది. నన్ను నేనే దిటవు పరుచుకుని అడిగాను.

'ఆయన ఏరమ్మా' అని.

'దిగిపోయారు' అందావిడ...

'మరి మీరు ... మీరు ...' మాట పూర్తిచెయ్యలేక పోయాను నేను. మరి మీరు ఆయనతో ఎందుకు దిగలేదు. ఆయన మీ భర్త కాదా అని అడగాలని ఉద్దేశం. కాని అడగలేక పోయాను. గొంతుకలో సందేహం అడ్డుపడింది.

ఆవిడ నవ్వింది.

'ఒకే రైల్లో ప్రయాణం చేస్తున్న బాటసారులం. ఆయన స్టేషను వచ్చింది ఆయన దిగిపోయారు నేను దిగే స్టేషను వస్తే నేను దిగిపోతాను. అంతవరకూ నీతో యిక్కడే కూర్చుంటాను ...' అందావిడ.

'నీకేం భయం లేదు తల్లీ. మీకేం యిబ్బందిలేకుండా నేను చూసుకుంటాను' అన్నాన్నేను. ఆవిడ కళ్ళు చెమ్మగిల్లాయి మళ్ళీ.

'ఆయన దిగేముందు నీతో చెప్పమన్న మాటలు చెప్పవలసిన అవసరం లేదేమో అనిపిస్తోంది బాబూ. నువ్వే నాకు ధైర్యం చెప్తున్నావ్ యిప్పుడు. నీకెందుకు ఆ మాటలు!'

'ఏమన్నారమ్మ ఆయన' అని అడక్కుండా వుండలేకపోయాను.

'ఆయనకి నువ్వెంతో పసివాడివిగా కనిపించావ్. చూడు రుక్మిణమ్మ. అబ్బాయితో చెప్పు. జీవితం నడకలో కాలికెన్నెన్నో ఎదురుదెబ్బలు తగులుతాయ్‌కానీ అధైర్యపడద్దూ ... తన వివేకం చెప్పినట్లు తన బాధ్యత నిర్వహిస్తే పైన నడిపే వాడెవ్వడో ఉండనే వున్నాడు అన్నిటికీ అని...దిగబోయే ముందు ఎంతో అనుకున్నానని కూడా చెప్పు' అన్నారు ఆయన.

ఆయన వాత్సల్యానికి నా కళ్ళు తడయ్యాయి. కళ్ళు మూసుకుని ఆయన గురించే ఆలోచించాను. ఆయన రూపం కళ్ళముందు కదలాడింది. దిగబోయే ముందు ఆయనతో మాట్లాడలేక పోయానే అని బాధకలిగింది.

వాళ్ళిద్దరూ, ఆ అన్యోన్యం అదీ చూసి అనురాగం పండిన భార్యాభర్తలని అనుకున్నాను. ఆత్మలొకటై పోయిన ప్రాణులనుకున్నాను. కానీ ప్రయాణంలో అదాటున కలిసిన వాళ్ళన్న నిజం తెలియగానే చాలా వెలితిగా అనిపించింది. నేను ఎక్కినప్పుడు వాళ్ళిద్దరూ ఎంత అంతఃకరణ చూపించారు తోడి ప్రయాణీకులైతే అంత చనువుగా వుంటారా! అంత అన్యోన్యమా. వీళ్ళిద్దరూ ఒకళ్ళకొకళ్ళు ఏమీకారూ? ఆయన స్టేషను రాగానే మూటాముల్లె సర్దుకొని ఆయన అలా దిగిపోతే ఈవిడ యిలా సాగిపోవడమే? నాకు చాలా అసంతృప్తిగా అనిపించింది. వాళ్ళది అన్యోన్యత, అనురాగం అనిపించేట్టు ప్రవర్తించారు. అలా

కనిపించి వాళ్ళు విడిపోతే తనకేందుకింత లోటుగావుంది! వాళ్ళకేం అనిపించలేదూ? ఈవిడకేం అనిపించటం లేదూ. అడగాలనిపించింది. కాని ఆవిడ చాలా నిర్లిప్తంగా వుంది. ఆవిడ మనసు ఎలా తెలుస్తుంది నాకు? లోతు నెక్కడో వున్న నేలను అదృశ్యంచేసి మురుగుపరిచిన సముద్రంలోని . టిలా వుంది.

అంతర్యంలోకి చొరనియ్యకుండా వుంది.

ఓ దీర్ఘమైన నిట్టూర్పువిడిచి వూరుకున్నాను.

ఆవిడ నాకు దగ్గరగా జరిగి కూర్చుంది.

రైలు పోతోంది. ఏదోనది దాటుతోంది నెమ్మదిగా. రైల్లోంచి జనం పైసలు విసురుతున్నారు నీళ్ళలోకి. విసిరి ఆ నీళ్ళకి దణ్ణం పెడుతున్నారు. అన్నీ చూస్తూ అలా కూర్చున్నాను.

నది దాటింతర్వాత కొంచెం దూరం వెళ్ళి రైలాగిపోయింది. నా దగ్గరగా కూర్చున్న ఆవిడ శరీరం వణుకుతున్నట్లు తోచింది. వళ్ళు ముట్టుకు చూశాను. వేడిగావుంది. కళ్ళు సగం మూతలు వడ్డాయి.

'ఒంట్లో బాగుండలేదామ్మా' అని అడిగాను.

నీరసంగా నవ్విందావిడ తన సంచీ కేసి చూపించింది. అందులో మాత్రలు న్నాయి, తియ్యమంది. సంచీ అంతా వెతికాను. అన్నీ బయటికిలాగి దోర్లించాను. నో డబ్బా బయటపడింది అది తెరచి చూడమంది. తెరిచాను కానీ, ఖాళీగా వుంది డబ్బా.

'అయిపోయినట్లున్నాయ్' అంది. నాకు చాలా భయం వేసింది. కాళ్ళూచేతులూ ఆడలేదు. ఆవిడ పరిస్థితి చూస్తే ప్రమాదకరంగా వుంది. ఆవిడ కేమయినా అయితే? నా ప్రేగునెవ్వరో లాగినట్లు యింది. పెట్టంతా కలయోసి చూశాను. ఓ మూల ఒకాయన కళ్ళజోడు తొడుక్కొని పెద్ద లావుపాటి పుస్తకం ఒకటి చదువుతున్నాడు. ఆ పుస్తకంమీద మనిషి బొమ్మ వుంది. ఆయన ప్రక్కన మందుల సంచీ లాంటి దొకటుంది. గబగబా ఆయనదగ్గర కెళ్ళాను.

'మీరు డాక్టరా?' అని అడిగాను. ఆయన తల వూపాడు. ఆయన చేతులు పట్టుకొన్నాను. 'ఆవిడ చూడండి. చాలా బాధ పడుతోంది. ఏదో విఘాతమైన జబ్బు తగిలినట్లుంది' అన్నాను. ఆయన తేలు కుట్టినవాడిలా నా చేతులు విడిపించుకొని, గబుక్కున సంచీ అందుకొని, నా చేతుల్లో వుంచి మేం కూర్చున్న చోటికి వచ్చాడు. ఆయనవెనకే నడిచాను. ఆవిడ్ని చూశాడు. పరీక్ష చేసి......సంచీ తెరిచి...ఇంజక్షనొకటి తీసి యిచ్చాడు ఆవిడికి.

లావేటరీలోకి వెళ్ళి ఆయన చేతులు కడుక్కుంటుంటే తువ్వాలు పట్టుకు వెళ్ళాను. ఆయన చేతులు తుడుచుకున్నాక నా జేబులోంచి కొంత డబ్బుతీసి ఆయన చేతి లోవుంచాను. ఆయన చిరునవ్వునవ్వి డబ్బులు జేబులో వేసుకున్నాడు. నాభుజం మీద తట్టి, ఫరవాలేదండి, తగ్గిపోతుంది అన్నాడు. ఆవిడ ప్రక్కనే వెళ్ళి కూర్చున్నాను మళ్ళీ.

నాకేసి ఆప్యాయంగా చూసి నవ్వింది. ఆవిడ చేతులు యింకా కొద్దిగా వణుకుతూనే వున్నాయ్. భయం లేదు బాబూ, నా స్టేషను వచ్చేసరికి తగ్గిపోతుంది, అంది. ఆవిడ స్టేషను ఏమిటో అడుగుదా మనుకున్నాను.

నేను మాట్లాడే లోపల ఆవిడ అందుకుంది.

'ప్రయాణంలో ఈ నొప్పి వగైరాలు అప్పటికప్పుడు తప్పవుబాబూ...నువ్వేందుకంత కంగారు పడతావ్?'

'అబ్బే నాకేం కంగారు లేదే' అన్నాను అవసమ్మకంగానే...

'రైలెందుకో ఆగిపోయినట్లుంది. చూసి రాకూడదూ' అందావిడ.

ఔను! రైలు ఆగిపోయింది. వచ్చిన పొలాల మధ్య ఆగి వుంది.

క్రిందికి దిగాను. రైలు చివరి పెట్టెలు ఎక్కడో వంపులో దూరంగా ఆగాయి. కనిపించ లేదు. జనం చాలా మంది దిగారు.

ఎందు కాగిపోయింది రైలు?


ఎప్పుడు బయలుదేరుతుంది మళ్ళీ?

ఎదర ఎక్కడో రెండుమైళ్ళదూరంలో గండి పడిందిట. నీరు వేగంగా ప్రవహిస్తోందిట. పట్టాలు వంగిపోయాయి. అందుకై రైలాగిపోయింది.

ఇంతకీ ఎప్పుడు బయలుదేరుతుంది మళ్ళీ...

ఏమో చెప్పలేరు. ఈ రోజు బయలుదేరకపోవచ్చు. చాలా సేపు యిక్కడ వుండక తప్పదు. ఇప్పుడిప్పుడే నీరు వేగం తగ్గుతోంది. నో గంటలోగా నీరుతగ్గితే పట్టాలు సరిచేసి మళ్ళీ బయలుదేరచ్చు.

గుండెల్లో రాయి పడింది. అప్పరుమంటున్న ఈ ఒంటరితనంలో యిలా ఆగి



ప్రయాణం

కొత్త జనం గదేం కాను...

రకరకాలుగా జనం మాట్లాడుకుంటూ బండి దిగి పట్టాల ప్రక్కన కూలబడ్డారు.

ఆవిడతో ఈ విషయం చెప్పి నేనలా పొలాలమ్మట బయలుదేరాను.

పంటపొలాలు దగ్గర్లో వున్నాయి కనక దరిదాపుల్లో యేదో వూరుంటుందని నమ్మకం. రెండు మైళ్ళదూరంలో గండి పడి పట్టాలే కొట్టుకుపోయాయ్. ఇక్కడ పంటపొలాలు కంటి పంటగ పచ్చగా వున్నాయి. గాలితో కలిసి గుసగుసలాడుతున్నాయ్.

అప్పుడే గింజ కడుతోంది కంకుల్లో. ఆకుపచ్చని కంకి ఒకటి తెంపి ఒక్కొక్క గింజే తుంపి నోట్లో వేసుకుని కొరుకుతూ నడుస్తున్నాను.

పిచ్చుకలూ, తుమ్మెదలూ, గొల్లభామలూ యెగురుతున్నాయి. తొండలూ ఉడతలూ గంతులేస్తూ పోతున్నాయ్. నన్ను చూసి దూరంగా చెదిరిపోతున్నాయి. అలా ప్రకృతిలో ఒకట్లై పరవశిస్తుంటే నా ముందెవ్వరో నడుస్తున్నట్లనిపించింది.

వెనక్కి తిరిగిచూశాను. రైలు కంటిచూపు కందనంత దూరం నడిచి వచ్చేశాను. తిరిగి ముందుకు చూశాను. పొలాల మధ్య ఎర్రచీర కట్టుకున్న మనిషి. పడుచు వయసు. ఆగి నాకేసి చూస్తోంది. నేనూ తన వంక చూస్తూండడంతో, తల దించుకొని నెమ్మదిగా నడక ప్రారంభించింది.

ఆమె కాళ్ళకి కట్టుకున్న అందెలు సన్నగా ఘల్లుఘల్లుమంటున్నాయి. గోధుమ రంగులో వుంది గంధపు చెక్కలా. నల్ల మబ్బుల్లాంటి కురులు. ముంగురులు గాలిలో నెమళ్ళలా నృత్యం చేస్తున్నాయ్. చెంపలమీద చేపల్లాంటి కళ్ళు నల్లని కాటుక కళ్ళు: నాజూకు నడక. కొండల్లోంచి ఉరుకుతున్న సెలయేరులా వలికిపోతోందామె వయ్యారం.

కళ్ళప్పగించి చూశాను. వాలుగా వోసారి చూసి ముందుకు సాగింది. నా వళ్ళంతా ఏమో అయిపోతోంది

'అదుగో చూడండీ, ఎవరు మీరు? ఒంటరిగా ఈ పొలాలంట తిరుగుతున్నారు. పల్లె పిల్లలా లేరే?' అన్నాను గుండె గొంతులో కొచ్చి అడ్డం పడుతుంటే, ఉక్కిరిబిక్కిర వుతూనే.

ఆమె మెల్లగా వెనక్కు తిరిగింది.

'మీరెవరు? మీ వేషం చూస్తుంటే ఈ ఊరబ్బాయిలా లేరే' అంది.

'ఈ ఊరబ్బాయిని కానే! అదుగో అక్కడ ఆగిపోయిన రైలు ప్రయాణీకుడ్ని.'

'నేనూ ఆ రైల్లోనే ప్రయాణం చేస్తున్నాను. అందులోంచే దిగి యిటొచ్చాను.'

'మీవాళ్ళెవ్వరూ లేరా?'

'ఉన్నారు.'

మరి మీరొక్కరూ...ఆడతనం...భయం లేదూ...'

నవ్వింది. 'నా వెనక...మగతనం... మీరుండగా...భయం ఎందుకూ?' అంది.

—నేను సిగ్గుపడి నవ్వాను

కొంతదూరం మాట్లాడకుండా నడిచాం.

'ఆ ఆకాశం నీలంగా ...'ఆ కొండలు నల్లగా...ఈ పొలాలు పచ్చగా బావున్నాయ్ కదూ—'అందామె అసందర్భంగా.

'ఊఁ...మీరు అందంగా...ఒంటరిగా... నేను మీ దగ్గరగా— బావున్నాం కదూ' అన్నాను ఆమెని అనుకరిస్తూ ధైర్యం చేసి. నన్నేదో శక్తి ముందుకి తోస్తోంది.

'ఊఁ...కొంటెవారే.' అనేసి వో గట్టు మీద కూర్చుంది.

దూరాన వున్న పల్లెవేపు నడుద్దామన్న సంగతి మర్చిపోయాను.

అక్కడే ఆ దేవకన్యకు వో అడుగు దూరంలో కూలబడ్డాను నేనుకూడా. నా వంక తిరిగి వోసారి అలవోకగా నవ్వింది. ఆ సమయంలో పాతిక నక్షత్రాలొకసారి చమక్ మన్నట్లనిపించింది.

'ఏమిటలా చూస్తున్నారు?'

'ఊఁ' అన్నాను స్వప్నంలోంచి.

'ఎవరో తెలీనిపిల్ల... యింత చనువుగా మాట్లాడుతోం దేమిటా అనా!'

'ఊఁ' అన్నాను అదే స్వప్నంలోంచి.

'తెలిసేదేటి? వో రైల్లోనే ప్రయాణం చేస్తున్నాం. వో రకమైన కష్టంలోనే వున్నాం. పరిచయానికి యింతకన్నా యోగ్యతా పత్రం ఏం కావాలి?...

... ...

ఈ రైలు ప్రయాణీకు లెప్పుడూ యిలాగే కలుసుకుంటారు.

'దూరంగావున్న ఆ ఆకాశాన్ని ఆనేలని చూడండి. అలాగే కలిసి పోతున్నట్లే వుండి ప్రయాణం చేస్తున్నాయి. ఎంతెంత దూరం నుంచో...ఎంతెంత కాలం నుంచో. అదేవాటి కలయికకి పురస్కారం. వాటి స్నేహానికి ఆస్కారం...'

ఆమె మాటలు అర్థం కావటంలేదు. కానీ తియ్యగా వున్నాయి.

అర్థం కాకపోయినా మృదువుగా వుండి హృదయాన్ని ఉవ్వెత్తున ఊగించే సంస్కృత శ్లోకంలాగా.

కాని ఆవిడ సూచన అర్థం అయ్యిందనిపించింది. నేనేం చేస్తున్నానో సరిగా ఆలోచించలేదు.

ఆమెకు దగ్గరగా జరిగాను. ఆమె దూరంగా జరగలేదు. ఆమె చుట్టూ చేతులువేసి నావైపు తిప్పుకున్నాను. ఆమె నా చేతులమధ్య యిమిడి పోతోంది.

తెల్లగా వెన్నెలలా నవ్వుతూ, కమ్మగా గంధపు చెక్కలా ఆనందపు సువాసనలు నా ఊపిరి నిండా నింపుతూ నా హృదయంలోని సంగీతంలా మారి నాలో ఏకమై పోయింది.

పచ్చని ఆ పైరులమధ్య మా వయసులు, హృదయాలు పురివిప్పి ఆడాయి.

అలా ఎంతసేపున్నామో గుర్తులేదు.

నా చేతులమధ్య ఆ పూవుల ప్రోది అలసి అలా తన్మయంగా పడుకుని వుంది.

ఆ క్షణాలు...అవి వెన్నెల కిరణాలు.

బొయ్యిమంటూ రైలుకూత వినపడడంతోనే ఉలిక్కిపడ్డాం యిద్దరం.

లేచి తొందరగా నడక ప్రారంభించాం.

'నాతో వచ్చేస్తావా' అని అడిగాను.

'ఊఁ,' అందామె.

'మరి మీవాళ్ళున్నారన్నావ్...'

'మావాళ్ళు...ఊఁ ఉన్నారు. రైలెక్కినప్పుడు ఒక్కదాన్నే ఎక్కాను. ఎక్కింతర్వాత ఆత్మీయంగా చూసుకున్నారు. అయినా మేం విడిపోక తప్పదుగా. నే వెళ్ళేంతదూరం వాళ్ళెలా వస్తారు?'

'కనీసం వాళ్ళతో చెప్పనన్నా చెప్పవా?'

'ఎందుకు చెప్పను? చెప్తాను. వాళ్ళని

విడిచి మీ పెట్టెలోకి వెళ్తున్నానని చెప్తాను' అంది రాధ...

ఇద్దరం రైలుదగ్గర కొచ్చాం. వాళ్ళు...రాధతోడు. వాళ్ళు ఆత్రంగా నాకేసి రాధకేసి చూస్తున్నారు. ఆయన ...రాధకి తండ్రిలాగా వున్నారు. ఆవిడ రాధకి తల్లిలావుంది. అతనెవ్వరో రాధకి "అన్నగారిలా, అతనిప్రక్కన ఆమె రాధకు వదినలా...అందరూ ఆత్మబంధువుల్లా విచారంగా, సంబరంగా, సంకోచంగా. భయంగా. చూస్తూ రాధకు చేతు లూపారు.

రాధ కళ్ళలో నీళ్ళు తిరిగాయి...

.మేం మా పెట్టెలో ఎక్కిన కొంచెం సేపట్లో మామూలుగా బయలుదేరింది రైలు.

నాప్రక్కనే రాధ...నాతోనే రాధ.

తిరిగి యధావిధంగా జనం...వాళ్ళ ధోరణులు.

మేం కూర్చునేప్పటికి ఎవరో బం హానంగా వున్నాడు ... వచ్చి కూర్చో బోయాడు...

నాకు కోపం వచ్చింది.

'ఈ స్థలం నాది. ఇక్కడ నువ్ చేరడానికి వీల్లేద'ని కసిరాను.

ఏదో అనబోయి మానేసి వెళ్ళి పోయాడు అతను. స్థలం నాదయి పోయింది. నేను ఆక్రమించుకున్నాను. నా పేర దస్తావేజు రాయించుకున్నాను !

రాధ కబుర్లు చెప్తోంది...

ఎవరో ఒకతను బోలెడు రకాల సామానులు తీసుకుని వచ్చాడు. వాటిలో నో మేడ, విశాలంగా స్థలం... చుట్టూ అందంగా తోట... చేరవాడి కొన్నాను. నా సొంతస్థలంలో వాటిని ప్రతిష్ఠించాను.

స్థలం కొనడం అయింది. మేడొకటి సంపాదించాను. ఈ ప్రయాణంలో అంతా ఆస్తంతా నాది. నేను స్వంతంగా తీసుకు పోవచ్చు.

ఈ సందట్లో ఆ వి డ — నన్ను మొదట్లో ఆదరించి, నవ్వుకోడానికి చోటియిచ్చి, తాగడానికి నీళ్ళిచ్చిన ఆవిడ... సంగతి మర్చిపోయాను. కానీ ఆవిడ నన్ను మర్చిపోలేదు. అలా పడు కునే నాకేసి, రాధకేసి సంతృప్తిగా చూస్తోంది.

హఠాత్తుగా ఆవిడ వంకకి చూసే సరికి ఆవిడకి మళ్ళీ ఏదో బాధగా వున్నట్లు తోచింది. ఆత్రంగా పెట్టంతా కలయజూశాను. లేదు. ఆ డాక్టరు లేడు.

ఏదో స్టేషన్‌లో దిగిపోయాడు.

ఈవిడకేమన్నా అయితే ?

'ఎలా వుందమ్మా' అని అడిగాను కంగారుగా.

ఫరవాలేదు బాబూ. నువ్వు జాగ్ర త్తగా వున్నావ్ ... ఈ అమ్మాయి ఎంచక్కా చిలకలావుంది. మీ రిద్దరూ సుఖంగా...నాకేం ఫరవాలేదు బాబూ. ఇందాకనే చెప్పాడు గర్డు. నా స్టేషన్ కాస్సేపట్లో వచ్చేస్తుంది. అక్కడ దిగిపోయానంటే యీ బాధుండదు, మన శ్శాంతిగా వుంటుంది... అంటోందావిడ.

ఆవిడ స్థితి చూస్తుంటే నాకు మనసు ద్రవించుకు పోతోంది. గుండె బరువుగావుంది.

రాధకళ్ళు చెరువు లౌతున్నాయ్.

బండెక్కడో ఆగింది. ఏదో స్టేషను.

తలుపు తెరుచుకుంది. ఎవ్వరూ ఎక్క లేదు...తిరా బండి కదలబోతుంటే తలుపు దగ్గర నో పశికందు. ఎవరు పడుకో బెట్టారో... వెనక ఎవ్వరైనా ఎక్కుతా రేమోనని చూశాను. ఎవ్వరూ ఎక్క లేదు...

బయటికి చూశాను. ఏం కనిపించదు.

తనెక్కిన స్టేషనులాగాన గుళం మంటోంది.

రైలు కదిలిపోతోంది. తలుపు పడ బోతోంది. పశికందు కెవ్వున ఏడు స్తున్నాడు...

రాధ గబగబా కళ్ళు తుడుచుకొని అటు చూసింది.

'అయ్యో వాణ్ణి చూడు బాబూ' అంది ఆవిడ.

జనం అందరూ నిర్లిప్తంగా చూస్తు న్నారు.

ఒక్క ఉరుకున వెళ్ళి పిల్లాణ్ణితెచ్చి రాధవళ్ళో పడుకోబెట్టాను.

కెవ్వున ఏడుస్తున్న వాణ్ణి రాధ ఊరుకోబెట్టింది.

ఎర్రగా గులాబి మొగ్గలాంటి ఆ కుర్రాడు రాధవళ్ళో...ఒదిగి పోతున్నాడు.

ఆవిడకేసి తృప్తిగా చూశాను. చటు క్కున అనిపించింది ఏడి కెవరిపో పోలిక లున్నాయని.

'రాధా వీణ్ణి పెంచుదామా' అన్నాను.


'కాలూ చెయ్యీ వచ్చిన వీణ్ణిపెంచక పోతే ఏమైపోతాడు' అంది రాధ.

'మరి వీడికి పేరేం పెడ్దాం?'

'ఎవ్వరూ పెట్టకుండరంటావా రాధా?'

'పోనీ వాణ్ణి అడగండి' అంది రాధ నవ్వి.

'ఏరా పేరు చెప్పవేమిరా ... అన్నాను వాడివేపు తిరిగి.



ప్రయాణం

[illegible]
[illegible]న్నారు.

'పోనీ త్యాగరాజా అని పిలవండి' అంది ఆవిడ ఆయాసపడుతూ.

'అవును రాధా. త్యాగరాజా అని పిలుద్దాం. ఆయన పేరు కూడా త్యాగరాజే ...

'ఆ దేరాధా ఎక్కగానే నన్ను పలకరించి ఆదరించినాయన. ఆయన ఎప్పుడో దిగిపోయారు రాధా. నా కెందుకో అనిపించింది ఈ కుర్రవెధవలో ఆయన రూపం వుందని... త్యాగరాజంటేనే బాగుంటుంది' అన్నాను.

రాధ ఔననలేదు...కాదనలేదు.

కుర్రాడితో ఆడుతోంది.

కళ్ళు మూసుకున్నాను నేను. రైలు పోతూనే వుంది...నదిలో పారే నీటిలా ఆలోచనలు మనసులో.

అదేదో స్టేషను. రైలాగింది.

'వచ్చేసింది స్టేషను ... రైలాగిపోయింది. నేను దిగుతున్నాను బాబూ' అందావిడ.

ఆవిడ కళ్ళలో నీళ్ళు. నా మనసులో దిగుతున్న ఆదే స్టేషనో చూడవద్దనుకొన్నాను. ఆవిడ దిగిపోతుందని తెలుసు. కాని దిగకుండా వుంటే బాగుండునని పోస్తున్నా.

ఆవిడ యిక నా దగ్గర వుండదనే ఆలోచనకు అలవాటు పడాలని ప్రయత్నిస్తున్నాను

ఆవిడ దిగిపోయింది ..

నేను చెయ్యి వూపలేదు. వూపినా కనపడదు.

రైలు మళ్ళీ నడవడం ప్రారంభం అయింతర్వాతగానీ గమనించలేదు.

'అయ్యో రాధా...ఆవిడసంచీ,బట్టలూ పాతలూ అన్నీ యిక్కడే వదిలేసింది ...' అన్నీ వదిలి దిగిపోయింది రాధా ... ఈ చీకట్లో...ఈ చలిలో ఏమైపోతుందో... గాద్గదికంగా వున్నట్లుంది నా కంఠం.

రాధ నా భుజంమీద చెయ్యేసింది.

'ఎందుకంత టెంబేలు పడతారు...' అంది నవ్వి. ఆమె కళ్ళు తడిగా వున్నాయి.

ఇద్దరం బలహీనంగా నవ్వుకున్నాం.

రైలలా వెళ్తా వుంటే నెమ్మదిగా ఆ సంగతి మర్చిపోయాం. ఆ బాధ మర్చిపోయి వో ఆకృతిని, ఆ ఆకృతిచుట్టూ అల్లుకున్న జ్ఞాపకాల్ని వదిలిపరచుకున్నాం.

పెట్టంతా కలయ జూశాను. ఉహూఁ! వాళ్ళందరూ ఎప్పుడో దిగిపోయారు.

ఎక్కడ దిగిపోయారో...

లాల్చీ ఆయన లేడు...అడ్డచొక్కా ఆయన లేడు...సన్నటాయన చూపుకు దొరకలేదు...ఆయన భార్యా వృద్ధ ..ఎలా అవుతుంది...ఏమో సరిగ్గా మాసిన గుర్తు లేదు ..ఆమె ఎవ్వరో వుంది.

వాళ్ళు కూర్చున్న స్థానాల్లో...... ఎవరో క్రొత్త ప్రయాణీకులు.

[illegible] నా కనిపించారు. ఆయన దిగిపోయారు. ఆవిడ దిగిపోయింది. ఇక్కడున్న వాళ్ళందర్లోకి పాత ప్రయాణీకుణ్ణి నేనేగా. ఇక రావలసింది నా స్టేషనే అనుకున్నాను. కళ్ళు విప్పించి బయటికి చూశాను. కంటికి కనిపించేదంతా మసకగానే వుంది. మరెంతసేపు ఈ రైల్లో? ఎంతసేపు...నా స్టేషన్ రావటం ఖాయంకదా. నా స్టేషనేమిటి? మా స్టేషన్‌కదా...రాధ, దాంతో పాటు వాడు...త్యాగరాజుగాడు.

'ఉహూఁ' అన్నాను.

'ఏమిటండీ' అంది రాధ ఆత్రంగా

'నేను దిగిపోతాను రాధా...'

'మీరుదిగడం ఏమిటండీ.'

'ఏం వాళ్ళు దిగిపోలేదూ? ఆవిడ... ఆయన. అవతల పెట్టెల్లో వాళ్ళూ... అందరూ దిగేవుంటారు ... యిక దిగాల్సింది నేనేగా.

'మీరే దిగడం ఏమండీ? మీ వెనకే నేనూ.'

'ఊఁ కరెక్టు రాధా! నా వెనకే నువ్వు ...నా కోసారు ... వాడు... త్యాగరాజుగాడు నీ వెనక.

'రాధా ప్రయాణంలో ఏమేమో పోగు చేశాను ఎందరెందరితోనో దెబ్బలాడాను. ఈ ప్రయాణం శాశ్వతం అన్నట్లు ప్రవర్తించాను. కానీ ముందొస్తోంది నా స్టేషను. అక్కడ దిగిపోతాను. నాతో ఏం పట్టుకెళ్తాను ? ఏం పట్టుకెళ్ళను ...ఇవన్నీ [illegible]కు...మన స్నేహం గుర్తు.

ఎక్కడో కలిశాం. ఒకటే అనుకున్నాను ...అలాగే వుండిపోతాం అనిపించింది...

ఆ నమ్మకంలో ఏమేమోచేశాం...కానీ.

ఇదుగో! నా స్టేషన్ వస్తోంది. నాతో నువ్వురావు...అంర్వాతే నీ స్టేషను.

నువ్వేం నాతో ఎక్కలేదు. నాతో దిగవు.


కాని ఈ ప్రయాణంలో వున్నంతసేపు తోటి ప్రయాణీకులనేం యిబ్బంది పెట్టానో.

నిన్నేం కష్టపెట్టలేదు కద రాధా.. దిగేటప్పుడు అలాగయితే అదో సంతృప్తి.

పోనీ ఏలాంటివాడైనా దిగాల్సిందేగా? ఏదోరకంగా దిగుతాడు ...'

రాధ నావంక వెర్రిగా చూస్తోంది.

వాడ్ని జాగ్రత్తగాచూడు రాధా ...



ఇవన్నీ వాడికే. ఈ బొమ్మలూ. ఈవస్తువులూ ...

త్యాగరాజా ఏమిటోలా చూస్తున్నాడు ...ఏమనుకుంటున్నాడో మరి.

రాధ ఏడుస్తోంది...వెర్రిరాధ.

అయినా దిగిపోతాను నేను. ఏమీ లేకుండా. ఎవ్వరూ వెంటరాకుండా. రాధ ఏడ్చి మొత్తుకున్నా ఆగలేను.

వచ్చేసింది...ఆ స్టేషను. రాధ ఏడుస్తోంది. బోర్డుకోసం చూస్తున్నాను ...

నేను దిగడానికి రడీయే.

కానీ ఈ స్టేషనూ అలాగే వుంది. నే నెక్కిన స్టేషన్‌లాగే. ఏమీ కనపడదు. ఏం వినపడదు ... అవ్యక్తం ... అంతా అవ్యక్తం...అనూహ్యం.

మళ్ళీ...ఇక్కడ దిగాక ఏంచేస్తాను ? మరో రైలా. మరో ప్రయాణమా?

ఏమో ! ఏమీ తోచదు.

మర్చిపోయానన్నానుకదూ. నే నెక్కిన స్టేషను పేరు గుర్తొస్తోంది...

ఊం...ఈ స్టేషను పేరు చూశాక అదీ గుర్తొస్తోంది.

ఆ స్టేషను పేరు జననం! ఈ స్టేషను పేరు? మరణం...

ఈ ప్రయాణం? ఓయస్! జీవితం...

ఎంతమంది చేశారు ఈ ప్రయాణం ఏమో...

ఎన్నిసార్లు...నాకేం తెలీదు.

మళ్ళీ మళ్ళీ చెయ్యమంటే చేస్తారా? చెయ్యొచ్చు...

మీరందరూ చేస్తున్నారా...ప్రయాణం లోనే వున్నారు మీరు

ఆ స్టేషనూ ఈ స్టేషనూ నాలాగే వున్నాయే.

కావచ్చు ... జననం ... మరణం ? మరణం...జననం ?

రెంటిమధ్యా ప్రయాణం...వచ్చినప్పుడు తెచ్చిందిలేదు ... వెళ్ళినప్పుడు తీసుకుపోయిందిలేదు...

ఎలా చేస్తారో ప్రయాణం మీయిష్టం. తోటి ప్రయాణీకులకు కష్టం లేకుండా చేస్తారో...కష్టం కలిగేట్టు చేస్తారో... ఏమో ?

ఎలాచేసినా దిగిపోతారు. కాని మంచిగా చేస్తే ఉన్నవాళ్ళ ఆలోచనలో ప్రయాణం చేస్తుంటారు

ఇంకేం చెప్పను ... నామటుకు నేను ఇదిగో ది...గి...పో...తు...న్నా...



జరిగిన కథ

రాజ్యలక్ష్మమ్మగారి కొడుకు రాజశేఖరం. అతనికి రాధతో వివాహమైంది. కాని, కొన్నాళ్లకే ఆమె అందరికీ దూరమైపోయింది. రాజశేఖరం రాధ తలపుల్లో పిచ్చివాడైపోయాడు. భరించుకోలేక తనకి పాయంగా వుంటుందని రాధ చెల్లెలు మాధవిని రమ్మని రాసింది రాజ్యలక్ష్మమ్మ. రాజశేఖరానికి మాధవిలో రాధ కనిపించింది. అతనికి కొంత శాంతి కల్గింది. మాధవి అన్నగారు సారధి అతనికి అరుణతో పెళ్లవుతుంది. మాధవిపై సారధి ఎక్కువ అనురాగం కనబరచడం అరుణకి ఇష్టముండేది కాదు. ఫలితంగా యిద్దరి మధ్య వివాదాలు వస్తుండేవి. శ్రీకాంత్ తనని ప్రేమించాడని మాధవికి తెలుసు. కాని, అనురాధ మనసు తెలిసిన మాధవి తనమీద ఆశలుపెట్టుకోవద్దని శ్రీకాంత్‌కి చెప్పేస్తుంది. శ్రీకాంత్‌కీ అనురాధకీ దగ్గరుండి పెళ్లి చేయించేస్తుంది మాధవి.

13

వేసవి ప్రవేశించింది. ఎండలు ప్రారంభమయ్యాయి. విద్యార్థుల పరీక్షలు ముగిశాయి. సెలవులిచ్చేముందు మాధవి పని చేస్తున్న స్కూలు టీచర్లబృందం 'ఎక్స్‌కర్షన్'కు వెళ్లాలని 'ప్లాను'వేసుకున్నారు. కొంతమంది విద్యార్థులు కూడా సిద్ధమయ్యారు. ప్రిన్సిపాల్ సరేనంది. కొందరు 'నీలగిరులకంటే, మరికొందరు అజంతా ఎల్లోరాలకైతే బావుంటుందన్నారు.

'సరే! రేపటికి ఎక్కడికి వెళ్లేదీ నిర్ణయించి చెప్పండి' అని ప్రిన్సిపాల్ మాధవి నాదేశించింది.

విద్యార్థులందరూ 'నీలగిరుల'కైతేనే బావుంటుందన్నారు. టీచర్ల వుద్దేశ్యం కూడా కనుక్కోవాలని వాళ్ల యిళ్లకు 'ఫోను' చేయబోయింది. అంతలో 'శ్రీకాంతుడు' మాధవిని 'ఫోన్' లో పిలిచాడు.

'దయచేసి ఇవాళ సాయంత్రం ఎక్కడికీ వెళ్లకండి. అమ్మ ఓసారి మా యింటిని పావనం చేయమంటోంది.' అన్నాడు.

అనూరాధకూడా అదేమాట చెప్పింది. స్నేహితురాలి అభ్యర్థనను త్రోసి పుచ్చలేకపోయింది.

ఆ సాయంత్రమే 'శ్రీకాంత్' వచ్చాడు మాధవికోసమని.

'మీరిలా ఎప్పుడూ ఆహ్వానించడం నాకేమాత్రమూ నచ్చలేదు యింజనీరు గారూ!' అన్నది కారులో కూర్చుంటూ.

'ఆమాట అమ్మకు చెప్పండి. ఇందులో నా ప్రమేయమేమీలేదు' బుద్ధిమంతుడిలా సమాధానమిచ్చాడు.

కారు వేగంగా దూసుకుపోతోంది. మాధవి అతడు జవాబు చెప్పిన తీరుచూచి నవ్వుతూ అన్నది.

'దొంగకి తేలుకుట్టిన కథ తెలియదా మీకు? పదండి. అమ్మగారి ముందు రుజువుచేసి నిజానిజాలు తెలుసుకుందాం.'

'అదిగో! అలాంటి కథలన్నీ నేర్చుకోడానికే మిమ్మల్ని ఆహ్వానించడం.'

'మీకు కథలు చెప్పే ఓపిక నాలో లేదండోయ్? అయినా అదేం కోరిక?! పెద్దవాళ్లు కథలు విన్నా, చదివినా గొప్ప బుద్ధులేం రావు. 'అహా రాముడు' ఏకపత్నీవ్రతుడా! వూర్‌ఫెలో! పితృవాక్య పరిపాలకుడా! వాట్!' అని మాటల్లో బాధపడి వూరుకుంటారు. మనస్సులు ఎప్పటిలానే వుంటాయి.'

అంతలో కారు ఆగింది యిల్లు సమీపించడంమూలాన. అనూరాధ పరుగున వచ్చి మాధవిని కౌగిలించుకుంది.

'ఫో! నువ్వసలు మనిషివి గాదు!' అన్నది చిరుకోపంతో అన్నాళ్లూ రాలేదన్న నిజాన్ని ఎత్తిచూపుతూ.

'కరెక్ట్! అనూ! నేనూ అదే అంటున్నాను' అన్నాడు శ్రీకాంత్.

'ఒహో! అన్నారూ! యిద్దరూ కలిసి మళ్లీ మంొకరిముందు అనేరు. నిజంగానే 'మనిషిగాదు, మాధవీ టీచర్' అని అందరూ నమ్మేస్తారు. హారతులు, కొబ్బరికాయలు తయారౌతాయి. అమ్మా! ఏం పూనకం? తల్లీ! మాకేం చెప్పుతావమ్మా! లాటరీలో 'లక్షరూపాయలు' వచ్చేట్టుజేయమ్మా! అని వచ్చేవారం నాడు నానెత్తినే కొబ్బరికాయ పగలగొడతారు.'

'అంత పని జరగనీయంలెండి' అంటూ నవ్వారాదంపతులు. శ్రీకాంతుని తల్లి చీరా, రవికా మాధవి చేతిలోవుంచి, నుదుట కుంకుమ దిద్దుతూ అన్నది?

'ఆ హడావిడిలో పెట్టి పంపించడం నచ్చలేదమ్మా! అదీగాక మా శ్రీకాంతుడు కూడా 'యిపుడు కాదమ్మా!' అన్నాడు.'

'మీరింత ప్రత్యేకించి నన్ను పిలిచి పెట్టడమెందుకు చెప్పండి! మీ చల్లని హృదయానవున్న అనురాగం చాలు. ఇవన్నీ కావాలని వుండదు నాకు. మీ మనస్సు నొప్పించలేక తీసుకుంటున్నాను.'

'నాకు తెలుసునమ్మా! నువ్వెనాడూ ఎవరినీ నొప్పించవని' ఆప్యాయంగా మాధవి తలపై చేయివేసి నిమిరిందామె.

ఆ రాత్రి భోజనం కూడా అక్కడేనని చెప్పాడు శ్రీకాంతుడు. అంగీకరించక

[illegible]

అత్తా కోడళ్ళు వంట ప్రయత్నాలు మొదలెట్టారు.

శ్రీకాంత్, మాధవితో కబుర్లు వేసుకున్నాడు. సెలవుల్లో 'కొన్నాళ్ళు' వాళ్ల యింటివద్ద గడపమని కోరాడు.

'క్షమించండి. ఉండలేను' అన్నదామె.

'ఏం? యింటికి వెళ్ళిపోతున్నారా?'

'వెళ్ళాలనీ వుంది. వద్దనీ వుంది. 'ఎక్స్‌కర్షన్' ఒకటి వుంది. అది పూర్తయిన తర్వాత ఎలా వుంటుందో? బహుశః మద్రాసు వెళ్తానేమో!'

'ఎందుకూ? ఎవరున్నారక్కడ?' అన్నాడతడు.

'మా బావవాళ్ళు అక్కడే వుంటున్నారు. తమ్ముని వ్రాసింది అత్తయ్య'

[illegible] న్నాడు కొంతసేపటి వరకు.

'మీరు నిజంగా పాషాణం కన్నా కఠినులు' అన్నాడు ఎప్పటికో.

'ఈ నిజాన్నెపుడు కనిపెట్టారు?' నవ్వుతూ అడిగిందామె.

'కొంచెం గర్వం కూడా వుంది మీకు!'

'ఇంకా ఏమేం వున్నాయో చెప్పండి!'

'మీ కసలు హృదయం లేదు.'

'డాక్టరుగారి దగ్గరికెళ్లి పరీక్ష చేయించుకొంటాను లెండి.'

'పరిహాసాలతో జీవితం గడిచిపోదు.' కించిత్ క్రోధం ధ్వనించింది.

'అని తెలియనంత పసిపిల్లను గాను లెండి' సౌమ్యంగా వుందామె స్వరం.

'అవును. చాలా పెద్ద మనుషులు.

[illegible] చేతవుతుంది. కాని మీ చుట్టూమాత్రం నాగిత గీసుకుంటారు.'

'మరి కఠినులంతకన్నా ఏం చేయగలరు చెప్పండి? అనూ! నా సారిలా వచ్చిపోవే! తల్లీ! మీ శ్రీవారు 'యుద్ధం మొదలెట్టారు' అనూరాధను కేకలేసింది కావాలనే.

అనూరాధ రాగానే ఫిర్యాదు వేసింది నవ్వును దాచుకుంటూ.

'ఓ సంవత్సరం మీ యింట్లో వుండి పొమ్మంటున్నారు. లేకపోతే వుద్యోగం వూడిపోతుందట.'

'అబ్బాం మాధవిగా రవి పిలుస్తారు' అంటూ నవ్వుతూ లేచి వెళ్లిపోయాడతడు. అనూరాధ, మాధవితో కబుర్లు



మాధవి అన్నది—

'మద్రాసు అడ్రసుకే జాబులు వ్రాయి అనూ! మీ శ్రీవారెలా వుంటున్నారో! మనస్సులో ఒకటి దాచుకుని పైకి మరొకటి చెబుతున్నారో—వ్రాయి. ఏదెలా వున్నా మన స్నేహాన్ని మాత్రం తెగ పోసియకు.'

'సరే! అవన్నీ అలా వుంచు! నీ సంగతేమిటి? నిమ్మకు నీరెత్తినట్లు మాట్లాడవు? పెళ్ళి, గిళ్ళి లేనే లేదా?' అనూరాధ ప్రశ్నించింది.

'ఇప్పట్లో దాని జోలికి పోదలచుకో లేదు. ఎందుకని అడక్కు! కారణం చెప్పించుకున్న తర్వాత బాధే మిగులుతుంది' గంభీరంగా వుందా జవాబు.

'అసలు ఎప్పటికైనా నో యింటి యిల్లాలివి కాదలచుకున్నావా లేదా? నాకేం నచ్చలేదు మాధవీ! నీ ధోరణి. అందరికీ ఆనందాన్ని అందింపుతా నంటావు. నువ్వుమాత్రం నోమూల ఏకాకిగా మిగిలిపోతానంటావు.'

'జీవితం అందరికీ ఆనందాన్ని పంచి పెట్టదు—అనూ!'

'ఏమిటే వేదాంతం?' స్నేహం ఆగ్రహాన్ని తోడు తెచ్చుకుంది.

'వేదాంతం అని విసిగిపోతే జీవితం అర్థంగాదు. బాధ్యతలు వేసకు

వేలుంటాయి కొందరికి. ఎన్ని వున్నా కావలసినవి అందవు కొందరికి. కావలసినవి అందినా సుఖం అందదు మరి కొందరికి.'

'అబ్బబ్బా! అవు తల్లీ! ఆ భాష' విసుగుదల పొడసూపింది. అంతలో భోజనానికి పిలుపు వచ్చింది. వంట యింట్లోకి వెళ్ళేసరికి 'శ్రీకాంత్' ఫోను చేశాడు తల్లికి.

'నా స్నేహితుడొకడు కన్పించాడమ్మా! భోజనానికి రమ్మని మరీ బలవంతం చేస్తున్నాడు. నేను యింటికి రాలేను. మీరు నాకోసం ఆగిపోవద్దు. నేను వచ్చేసరికి బాలా పొద్దు పోతుందేమో!' అంటూ.

అనూరాధ ఆశ్చర్యపోయింది. మాధవి నవ్వుకుంది లోలోన.

'ఇదేం మనిషి?! మతి పోతోంది బాబూ!' అన్నది అనూరాధ. మాధవి మౌనం వహించింది. అతని అంతర్యాన్ని గ్రహించింది. ఆ నమ్మే, ఆగ్రహం తన మీదేనని తెలుసుకుంది, కానీ దానిమూలాన ఆమె మనస్సు చిన్నబోయిందని ఆ యువకు డెరుగడు. అందుకే అంత అర్థ రహితంగా ఆప్యాయంగా ఆహ్వానించిన అతిథిని కాదని వుండిపోయాడు.

భోజనాలు ముగిసిన తరువాత మాధవి

కాంతుడు వచ్చేవరకూ ఆగమంది అనూరాధ. కానీ కాదన్నది మాధవి. ఆతడామెను పంపిరావాలి అన్న సంగతి మనస్సునవుండే నిర్లక్ష్యం చేశాడని తెలుసుకుంది. అందుకే రావడం కూడా ఆలస్యమౌతుందని తెలియజేశాడనుకుంది.

అత్తా కోడళ్ళదగ్గర సెలవు దీసికొని రిక్షాలో వెళ్ళిపోయింది మాధవి. మరుసటిరోజున శ్రీకాంతుడే ఫోను చేశాడు.

'రాత్రి రాలేకపోయాను. ఏమీ అనుకో లేదుగద!' అంటూ.

'తప్పు చేసిన తర్వాత క్షమాపణ కోసం ప్రాకులాడ్డం, పశ్చాత్తాపాన్ని ప్రకటించడం, నాగరికతకు మొదటి లక్షణం లెండి.'

'మీరలా అంటారని అనుకుంటూనే వున్నాను. పాపం! రాత్రి ఒక్కరే వెళ్ళారు గాబోలు. మా ఫ్రెండ్...'

'మీ అంతటి మృదుహృదయుడు కాడని తెలుసులెండి. అయినా యిప్పుడెందుకు చెప్పండి! ఈ తప్పుకోడాలన్నీ!'


'అనూరాధ గోణుగుతోంది అప్పటికే.'

'ఇంకా నయమనుకోండి. అంతటితోనే సరిపెట్టింది. మరొకరైతే ఎంత యుద్ధం జేసేవారో!' అన్నది మాధవి.

'అందుకే సాయంత్రం యిద్దరమూ వస్తున్నాం!'

'క్షమించండి యింజనీరుగారూ! మీరింత శ్రమపడ నవసరం లేదని నా కనవి. ఈ సాయంత్రం మా స్కూల్లో 'పార్టీ' వుంది. రాలేను. అదీగాక మా స్నేహితురాలొకామె వస్తానంది.' ఇంకా ఫోనులో ఏదో విన్పించుకున్నా పెట్టేసి వెళ్ళిపోయిందామె. తర్వాత సాయంత్రం నౌకర్రాడు చీటీ తెచ్చి యిచ్చాడు. 'రాలేను. మీ మర్యాదానురాగాల్ని యింకా మరిచిపోలేదు. ఎల్లప్పుడూ 'జ్ఞాపకం వుంచుకుంటాను' అని వ్రాసి ఎంపించింది.

ఎక్స్‌కర్షన్‌కు 'నీలగిరులకే వెళ్ళాలని నిర్ణయించుకున్నారు. కావలసిన ఏర్పాటు చేయించమని' ప్రిన్సిపాల్, యిద్దరు టీచర్లను నియమించింది,



మీరు త్రాగే కాఫీ చిక్కగా, కమ్మగా, స్ట్రాంగ్‌గా మరియు క్షణంలో కావాలంటే...

బ్రూ
మీకు కావల్సింది అదే



చిక్కని, స్ట్రాంగ్
కాఫీ చికరీ బ్లెండ్
క్షణంలో తయారౌతుంది!
సేద దీర్చి, ఉల్లాసాన్నివ్వటంలో
దాన్ని మించినది లేదు.

బ్రూక్ బాండ్
బ్రూ ఇన్‌స్టెంట్
కాఫీ చికరీ బ్లెండ్

విద్యార్థులంతో ఉత్సాహంగా ఆయత్త
పవుతున్నారు.

మాధవికా విహార యాత్ర మీద అంతగా మనస్సు లేదు కాని యింటికి వెళ్ళాలనీ అనిపించడం లేదు మనస్సు మరింత దిగులుగా వుంటుందని అందరితో పాటు వెళ్ళాలనే నిశ్చయించుకుంది. తిరిగి వచ్చిన తర్వాత మద్రాసు వస్తానని వ్రాసింది మేనత్త, చిన్నత్తయ్యగారికి.

పెళ్ళికొడుకును గురించి ... ఉత్తరం వ్రాసింది. 'ఉయితే అన్నయ్య జీతం నా పంచదారూపాయలు పెంచండి. ... మాటలు ... అవుతుంది. ఆ పంచా నేను సంతోషిస్తాను. ... అన్నయ్యకు తెలియనివ్వదు మాధవి.' ఆ ఉత్తరం అందుకున్న ఆచార్యులు గారు 'అలాగేనమ్మా!' అంటూ జవాబు వ్రాసేటప్పటికి మాధవి ఆతృతంగా ఎదురు చూస్తూనే వుంది. సమాధానం అందు కున్న తృప్తిగా నిట్టూర్చింది.

'అమ్మయ్య! నువ్వెంత గిరిగీసుకుని వున్నా ... చెల్లాయి అభిమానాన్ని మాత్రం ఆపలేవు.' అనుకుంది మనస్సులో,

* * *

మద్రాసు చేరుకున్న తర్వాత సమీపాన వున్న మహాబలిపురం వెళ్ళాలని నిశ్చయించుకున్నారంతా. సమయం చిక్కక మేనత్తకు ఫోను చేసింది మాధవి.

మనుషులా ...

మహాబలిపురం చేరగానే ఆవేదనతో రగులుతున్న ఆ అనురాగమయిన హృదయము శాంతించింది కొంతవరకు. మనస్సున ఏ ఆలోచనా కదలకూడదు. అప్పుడెంత ఆనందంగా వుంటుందో!' అనుకుంది ఆలోచనలతో అలసిపోయి.

విద్యార్థుల బృందం సముద్రాన్ని చూసి ఆనందోత్సాహంతో పొంగిపోతోంది. మాధవి యిదంతా ... చూస్తూండగా సముద్రం ... 'ఎంతలేను బాబూ!' అంటూ. నలుగురైదుగురు విద్యార్థులు ఒడ్డున వున్న కెరటాలనూ, మెరిసి పోతున్న చిన్ని చిన్ని రాళ్ళను ఏరుకుంటున్నారు జాగ్రత్తగా.

మాధవినీ సాగరుని ఎదలో దాగి పోవాలన్నంత అశాంతి ఆవరించింది. తళ తళా మెరిసిపోతూ ముత్యాల వొలికిస్తున్నాడు సాగరుడు. చల్లని పిల్ల గాలులు మెల్లగా వచ్చి గుసగుస లాడుతున్నాయి. దూరాన వో యువకుడు ఫొటో తీస్తున్నాడు. 'యాంగిల్', కుదరక కాబోలు సతమతమౌతున్నాడు.

'జూలజీ' మెయిన్‌వాళ్ళు కాబోలు 'స్పెసిమన్స్' కోసం వెదుక్కుంటున్నారు. రత్నాలు దొరికినట్లు సంబరపడి పోతున్నారు చిత్రమైన ప్రాణులు దొరికినపుడు.

'ఈ అలలలో అలనై కలలా కరిగి పోగూడదా! ఇన్నిబాధలు లేకుండా పోతాయి. ఈ సాగరుని ఎదలో యిసుక రేణువునై వుండిపోయినా బాగుండును. కదలికల్లేని దానని ఏ ప్రాణినైనా ఎంత ఆనందంగా వుంటుంది. ఇన్ని సమస్యలతో నిండిన ఈ మానవ జన్మమీద ఎందుకింత మమకారం అందరికీ?!

మనుషులు శాశ్వతం గావు. ఆ కెరటాలల్లే వస్తాం పోతాం ... ... శాశ్వతమే. ఈ శాశ్వతంగాని దానికింత ఆరాటం ఎందుకు! ఆ ఆరాటంలో ఎన్ని రకాలు?!! అనురాగం అల్లిన మమతానుబంధాలెంత తియ్యని మంటల్ని రగిలిస్తాయో!' మాధవి హృదయాన వూహాలు మాటలై వూయలలూగు తున్నాయి.

దూరాన కారొకటి వస్తున్నట్లుంది. తల త్రిప్పి చూసిందామె.

ఇద్దరు యువకులు మెల్లగా నడిచి వస్తున్నారు. పొడుగ్గా వున్న యువకుడు ఏదో అంటున్నాడు. ప్రక్కనే వున్న మరో యువకుడు తల వూపుతున్నాడు జవాబు చెప్పకుండా. మాధవి నిశితంగా చూసింది. ఏదో భావం కెరటంలా దూకింది మనస్సున. తటాలున లేచి నిల్చుంది.

నాలుగడుగులు వేసింది. ఆశ్చర్యం పెనవేసుకుందామెను.

ఎదురుగావస్తున్న ఆ యిరువురూ ఆగిపోయారు.

'మాధవీ! నువ్వా!!' నివ్వెరపోయాడతడు.


'గుర్తున్నానన్నమాట!'

'నిన్నెలా మరిచిపోగలను?!'

'ఏమిటోయ్? రాజశేఖరం! నువ్వే పూర్తిగా కలవరించే మాధవేనా? ఊఁ!' స్నేహితుడు అనుమానాన్ని వెల్లడించాడు.

తల వూపాడతడు సంతోషం వెలుగుతున్న కనులతో ఆమెనే చూస్తూ.

'అమ్మయ్య! బ్రతికిపోయ్యానయితే. చూడండి! మాధవిగారూ! ఒక్కగంట వీడ్ని మనిషిని చూస్తూండండి. నేనిపుడే వస్తాను. జాగ్రత్త!' మాట్లాడుతూ మాట్లాడుతూనే లేచి సముద్రంతో



ఊకేయగల సాహసమూర్తి.'

'అంతసేపు వుండడం కుదరదేమో! మా స్టూడెంట్స్ బయలుదేరారు. 'నీలగిరి' వెళ్ళాలి మేము' అన్నదామె.

'అవేమీ కుదరవండోయ్! మాధవి గారూ! మీకోసం కలలు గంటూన్న రాజును వదిలివెళ్ళండి చూద్దాం! ఎలా వెళ్ళారసలు?!'

అతని ధోరణే ఆశ్చర్యం కలిగించిందామెకు. అయినా ప్రశ్నించకుండా మౌనంగానే వుండిపోయింది. ఎదురుగా సన్నగా, గాలికే పడిపోయేట్టున్న రాజశేఖరం ఆరోగ్యం ఏమీ బాగుండలేదని గ్రహించింది. కానీ ఏదో భరించలేని నిజం బయట పడుతుందని చెబుతోంది అంతర్వాణి.

జీవకళ రవ్వంతైనా లేని రాజశేఖరం వదనం తెల్లగా పాలిపోయింది. ఆకర్షణ ఆవంతైనా లేకుండా పోయింది.

'మీ రెప్పుడు కన్పించుతారా అని తహతహలాడి పోతున్నానంటే నమ్మండి. మీతో చాలా విషయాలు చెప్పాలి. దయచేసి మీ రెక్కడ బస చేశారో చెప్పండి. వచ్చి కలుసుకుంటాను' వెంటనే ఎదురు చూడకుండానే చిన్న నోట్‌బుక్ తీసుకుని పెన్ పుచ్చుకున్నాడతడు

మాధవి 'బస' అడ్రసు తెలియజేసింది. అంతసేపూ నిశ్శబ్దంగానే వున్నాడు రాజశేఖరం. తన ఎదుట యిరువురు వ్యక్తులు మాట్లాడుకుంటున్నారన్న ధ్యాసే లేదన్పించుతోంది అతనిలో నామూర్తంటే. గంభీరత సంతరించుకుని కదిలిపోతూన్న సాగరుని వంక కన్నార్పకుండా చూస్తున్నాడు.

'అయ్యా! రాజశేఖరం మహాశయా! ఒక్క మనవి. నా కాళ్ళు పీక్కుపోతున్నాయి. పీడవా నో మనిషికని ఎన్ని సార్లు గుర్తు చేసినా పట్టించుకోవు. పద, నాయనా! నువ్వు మళ్ళీ ఋషివై పోయేట్టున్నావు యిక్కడే!'

సన్నని నవ్వు మెరిసిందతని పెదవుల పైన. కాని ఆ నవ్వులో చైతన్యం లేదు. జీవకళ కానరాలేదా మందహాసంలో. మాధవి బొమ్మ అయ్యింది. వెళ్ళిపోయూరా యిరువురు! వెళ్తా నెప్పనైనా చెప్పలేదు రాజశేఖరం. అందుకు ఎంతగానో ఆశ్చర్యపోయిందామె. ఓ గంటవరకు చూస్తుండమని చెప్పిన ఆ యువకుడే మళ్ళీ వెంటనే వెంటబెట్టుకుని వెళ్ళిపోయాడు ఎందుకో ఆమెకు అంతుబట్టకుండా పోయిందెంతగా ఆలోచించినా.

రవ్వంతైనా వుత్సాహంలేని రాజశేఖరం వదనమే మెదులుతోంది కనులముందర.

ఏదో జరగరానిది జరిగినట్టు, కోరుకున్నది అందినా అనుభవించలేని అశక్తత ఆవహించినట్టు బాధపడిపోయాడా పది నిమిషాల్లోనే రాజశేఖరం.

ఊహాల వూయల వూగుతూండగానే విద్యార్థినీ బృందం తిరిగి బయల్దేరారు. మాధవి కూడా వాళ్ళ ననుసరించింది యాంత్రికంగా.

'బస'కు చేరుకున్న గంటలోనే ఆ యువకుడు ప్రత్యక్షమయ్యాడు.

'కూర్చోండి. చాలా వినాలి మీరు' అతడే అన్నాడు.

'మీరెంతో ఆతురత చెందుతున్నారని తెలుసు. అందుకే సాధ్యమైనంత తొందరగా పనులు ముగించుకొని వచ్చాను. రాజశేఖరం నా ప్రాణ రో ప్రాణం. అంత మృదు

మనుషులా ...

హృదయుడు ఎక్కడా వుండడు. అలాంటి మిత్రుణ్ణి పోగొట్టుకోలేను. కానీ దేవుడు నామీద కక్ష బూనినట్టున్నాడు. నా ప్రయత్నాలన్నీ 'బూడిదలో పోసిన పన్నీరు'లా వెక్కిరించుతున్నాయి' ఆతురత పొడలు వేస్తోందామెలో. అతనివంకే చూస్తూండిపోయింది. నోరు మెదపాలన్పించడంలేదు.

'అసలు విషయం చెప్పనేలేదు. మీరేమీ భయపడకండి. కష్టాలూ, రోగాలూ మనుషులకికాక మ్రానులకిరావు. కానీ పచ్చగా కళకళలాడుతూన్న జీవన తరువు ఫెళ్ళున విరిగిపోతే భరించలేం' అతడు తన వాక్ప్రవాహాన్ని ఆపి ఆమె వంక చూశాడు.

'రాజశేఖరం ఎందుకలా సన్నగా వూగిపోతున్నాడో చెప్పమంటారా?'

చెప్పమన్నట్టు చూసిందామె. అతడో క్షణం ఆగి అన్నాడు బరువైన కంఠంతో—

'రాజుకి 'టి. బి.'

'ఆ!' పిడుగులురాలాయిఆమెహృదయాన.

'అవును. ఎప్పటినుంచో వుందీ వ్యాధి వాడికి. మిమ్మల్ని మనస్సున ప్రేమించుతున్నా అందుకే మీకు దూరంగా వుండిపోయాడు.'

నిట్టూర్చిందామె బరువుగా.

'డాక్టరికి చూపించాను. ఒక 'లంగ్' కూడా పాడయిపోయింది. రాయవెల్లూరు, మదనపల్లి, అన్నీ తిరిగాము, ఎక్కడా వ్యాధి కొంచెమైనా తగ్గే సూచనలు కన్పించలేదు. ఇక్కడ ఓ డాక్టరు ఫారిన్ నుంచి వచ్చాడు మొన్ననే. చూపించాను: వ్యాధితోపాటు మనోవ్యథ కూడా పెరిగిపోయిందన్నాడు. మందులు వాడినా లాభం వుండదు తగిన పరిచర్యలేకపోతే అని తేల్చాడాయన. రాజు వాళ్ళ అమ్మగారికి ఇంకా సంగతి తెలియదు. తెలియవద్దంటాడు వాడు తెలిస్తే ఆమె బ్రతకదని భయం. అందుకే యింటి పట్టున వుండకుండా బయలుదేరాడు.'

'ఆ డాక్టరుగారితో నేనోసారి మాట్లాడవచ్చునా!' ప్రశ్నించింది మాధవి అతని మాటలకు అడ్డువచ్చి.

'ఓ! నిరభ్యంతరంగా మాట్లాడవచ్చు! కానీ ఎలా వీలుపడుతుంది? మీరు రేపు బయల్దేర బోతున్నారేమో!'

'నేను వెళ్ళడంలేదు'

'నిజమేనా!' ఆశ్చర్యపోయాడతడు.

'నాకో సహాయం చేసిపెట్టాలి మీరు. బావ ఆరోగ్యానికి తగినరూమ్ దొరికేట్టు చూడండి. పాపం! ఎంతో శ్రమపడినట్టున్నారు మీ రెన్నాళ్ళా.'

'అయితే రాజు అన్నట్టు 'టి.బి' అన్నా మీకు భయంలేదా?'

'ఏం అంతగా ఆశ్చర్యపడుతున్నారు? దేనికీ భయపడనని చెప్పాడా బావ?'

'అసలు అహర్నిశలూ మీ గురించే గదంకి చెప్పడం. పోనీ వుత్తరం వ్రాయనా అంటే వద్దనేవాడు. మీరు 'దేవత'ంట. ఈ సంగతి తెలియగానే వచ్చి సర్వనాశనమైనా పరిచర్య జేయడానికే పూనుకుంటారట. మీ అక్కను పోగొట్టుకునే యింత బాధపడి పోతున్నడట. తిరిగి మిమ్మల్నికూడా ఆ విషవలయంలోకి లాగలేనంటాడు. ఏంచేయమంటారు? చెప్పండి. ఎంతో ఆరోగ్యంగా వుండేవాడు. ఇలా దేనికీగాకుండా అయిపోయాడు. చూస్తోంటే గుండె తరుక్కుపోతోంది.' నిట్టూర్చాడు—

'మీరు నిజంగా సాహసించుతున్నారు. ఎంత దగ్గరి బంధువైనా ఈ క్షయ వ్యాధి జోలికెబోరు'

'బావ మీకూడా పొగడడం నేర్పాడను కుంటాను. ఈ పాయంత్రమే వస్తాను. అడ్రసుయిచ్చి వెళ్ళండి. నేను వస్తున్నట్టుమాత్రం బావకు చెప్పకండి' అన్నదామె లేచి నిలబడి.

అడ్రసిచ్చి వెళ్ళిపోయాడతడు.


(ఇంకా ఉంది)

డాక్టర్ కబుర్లు

నిద్రమాత్రలు ఎక్కువగా మింగితే?

మీ ఇంట్లో ఎవరయినా నిద్రమాత్రలు వాడుతూ ఉండవచ్చు. ఆ వ్యక్తి, ఒక వేళ, వాటిని అధికంగా తీసుకుంటే, తెలివితప్పితే?

1. ఆ వ్యక్తిని వెల్లకిల్లా నేలమీద పడుకోబెట్టాలి.



5.

2. భుజాలకింద తలగడా ఒకటి పెట్టాలి. (తల వెనక్కి వాలటానికి. ఇందువల్ల ఊపిరి తియ్యటం తేలిక అవుతుంది.) నాలిక మడతపడి ఉంటే దానిని నేరుగా చెయ్యాలి.

3. కాళ్లని మరొక తలగడా మీద కాని, కుర్చీ మీద కాని పెట్టాలి.

4. ఊపిరి తియ్యకుండా ఉంటే నోటి వద్ద నోరు పెట్టి ఊదాలి.

5. నాడి లేకపోతే గుండె వద్ద మెత్తటి ఎముకని బాగా నొక్కాలి (ఒక అంగుళం కదిలేట్టు.) ఇది ఒక సెకెండు చేస్తే చాలు. మొత్తం అయిదుసార్లు చేసి తిరిగి నోటివద్ద నోరు పెట్టి శ్వాస ప్రయత్నం చెయ్యాలి. ఆ పిదప మళ్లీ అయిదు గుండె మీద మర్దనాలు. తిరిగి నాడి, శ్వాస వచ్చేదాకా పీటిని మార్చి మార్చి చెయ్యాలి.

6. ఇంతలో డాక్టరుకి కబురు పెట్టటం అవసరం. ఇద్దరుంటే, ఒకరు గుండెమీద మర్దనా, మరొకరు శ్వాసప్రయత్నం చెయ్యవచ్చు.

హెచ్. ఎల్. హార్సెన్‌సోన్

(కాపీరయిటు)



జ్ఞానికీ అజ్ఞానికీ చాలా భేదం వున్నదని అందరికీ తెలుసును. జ్ఞానం కలవాడు జ్ఞానీ అనీ, జ్ఞానం లేనివాడు అజ్ఞానీ అని సాధారణంగా చెప్తారు. ఇంత మాత్రాన వారి వ్యత్యాసం బోధపడడం కష్టం. చక్కని ఉదాహరణవల్లనే అది విశదమవుతుంది.

మట్టిగోడలున్న యింటిలో ఒక మనిషి తలుపుమూసుకుని వున్నాడనుకొందాం. అతనికి బయట ఏమివున్నదీ కానరాదు. సరిగదా, లోపల ఏమున్నదీ కానరాదు. సూర్యకాంతి వ్యాపించక పోవడమే దానికి కారణం. ఆరీతి యిళ్ళలో వున్నవాళ్ళతో అజ్ఞానులు పోల్చబడ్డారు. వీరికి జ్ఞానమనే సూర్యకాంతితో సంబంధం లేనందువల్ల లోకవిషయాలూ అవగాహనకావు; ఆంతరంగిక విషయాలు అంతకంటేనూ తెలియవు.


గాజాపలకల గోడలతో కట్టబడిన యింటిలో ఉన్నవారు, తలుపులు మూసుకున్నా, బయటజరిగే సమాచారమంతా వారికి బాగుగా కానవస్తుంది. గృహంలో వున్న వస్తువులన్నీ—సూర్యకాంతి లోపల కూడా ప్రసరించడంవల్ల బాగా కానవస్తాయి. జ్ఞాని అటువంటి యింటిలో ఉన్నవానితో సమానుడు. జ్ఞానికి జ్ఞానమనే సూర్యకాంతి లోకరహస్యాల నన్నిటినీ వివరంగా తెలుపుతుంది. జ్ఞానం వుండడం వల్ల వారికి ఆంతరంగిక విషయాలు కూడా బాగుగా తెలుస్తాయి. ఏదిమంచిదో, ఏది చెడ్డదో, ఏది శాశ్వతమో, ఏది అశాశ్వతమో అవగాహన అవుతుంది.

మన అజ్ఞానాన్ని పోగొట్టి జ్ఞానాన్ని ప్రసాదించేవాడు ఆ భగవంతుడే! ఆయన మనకు జ్ఞానాన్ని అనుగ్రహించినప్పుడే—అతనికి మనపైని కరుణవున్నదని తెలుసుకోవలసి ఉన్నది.

దేవుడు మనకు జ్ఞానం యివ్వడమే ఒక విశేషం! అప్పుడే అతనికి దయ వున్నట్లు! మనకు అన్నవస్త్రాలిచ్చి సుఖజీవనం ఏర్పరచడం దయచూపడం కాదు.


బిడ్డలు మంచిగుణాలు కలవారైనా, కాకపోయినా, దుష్టులయినా వారిని తల్లిదండ్రులు పోషిస్తూ వుంటారుగదా! ఆ రీతినే తన బిడ్డలయిన ప్రజలను వారు జ్ఞానులయినా, అజ్ఞానులయినా—పోషించడం భగవంతుని కృత్యం. మనసుఖజీవనానికి మనం భగవంతుణ్ణి ప్రార్థించనక్కర్లేదు. మన అజ్ఞానాన్ని పోగొట్టి, తన్ను చూడడానికి ముఖ్యసాధనమైన దివ్యకాంతిని యిచ్చినపుడే, ఆయనకు మనపైని అపారమైన అనుగ్రహం వున్నట్లు భావించాలి. అందుకోసమే మనం ఆ పరాత్పరుని ప్రార్థించాలి.

అజ్ఞానాంధకారంలోపడి కన్నులు కానరాని మనకు జ్ఞానాంజనం అనుగ్రహించి కన్నులు తెరిపించే దేవదేవుని అనుగ్రహానికి పాత్రులమయ్యే మార్గాన్ని మనం అన్వేషించాలి. ●



బ్రెయిన్ డ్రెయిన్ అనబడు అమెరికా మజిలీ కథలు

కె. వి. యస్. శర్మ



ఉపోద్ఘాతం

ఇండియాలో ఉన్న బ్రెయిన్లన్నీ పై దేశాలకి షికార్లెళ్తున్నాయని ఈ మధ్య దేశంలో చాల దుమారం రేగుతోంది అయితే షికార్లెళ్లేవన్నీ బ్రెయిన్లు కావని వెళ్ళనివి కాక పోలేదని కొందరంటున్నారు. ఇవి బ్రెయినవటానికి ప్రయత్నించి చేత కాక డ్రైన్ అయిపోయిన బ్రెయిన్ల స్వంతదార్లు కిట్టని మాటలని మొదటి వర్గం వారంటున్నారు.

ఏది ఎల్లా అయినా బ్రెయిన్ల జాతి అభివృద్ధి చెందటానికి సరియైన వాతావరణం లేదంటారు ఇండియాలో. ఆ సరిగ్గా లేని వాతావరణాన్ని చిత్రించడాని కిందులో ప్రయత్నం జరిగింది. తెలుగువాళ్ళ కితకియోక్తులంటే ఇష్టం కనుక అవి కొన్ని అక్కడక్కడ ఇందులో వాడబడ్డాయి గాని పూర్తిగా కాదు. దేశంలో సర్వసాధారణంగా కనిపిస్తున్నవి వినిపిస్తున్నవి మాత్రమే వ్రాసాను గాని ఎవరినీ మనస్సులో పెట్టుకుని వ్రాయలేదని సవినయంగా మనవి చేస్తున్నాను.

కథా ప్రారంభం

సిద్దయ్యగారికి వోవం దెకరాల మాగాణి, పంచాయతీలో పలుకుబడి, మంత్రులతో స్నేహాలు కాకుండా మణి అనే చిన్నది, గోపన్న ఉరఫ్ గోపాల్రావ్ అనబడే మేనల్లుడు ఉన్నారు. పొలంలో స్వంత వ్యవసాయం చేస్తున్నా ఆయన రాజకీయాల్లో స్వంత వ్యవసాయం చెయ్యడు. ఆయన గెల్చినోడి పార్టీ. అందుకని తనకి పార్టీలెస్ డెమోక్రసీ అంటే ఇష్టమని తను శ్రీ గోరా శిష్యుడినని చెప్పుకుంటాడు. అవతలవాడి పక్షమే మాట్లాడుతూ తనమాట నెగ్గించుకోటం ఆయన ప్రత్యేకత. ఆయన పబ్లిగ్గా ఒప్పుకోని మరో సుగుణం ఆయన, వయస్సులో ఉన్న ఆడపిల్లల కష్టాలు చూసి వోర్చుకోలేడు.

ఇంత గొప్పవాడికున్న జీవిత ధ్యేయాలు రెండేరెండు. అందులో మొట్టమొదటిది గోపన్నకి మణిని కట్టబెట్టి వృద్ధాప్యంలో వాళ్ళదగ్గరుంటూ మనవల్ని తనంతటి వాళ్ళనుగా చెయ్యటం. రెండోది తన మేనల్లుణ్ణి కూతుర్ని ఫారిన్ పంపించటం. ఈ మధ్య వాళ్ళెదురింటి సుబ్బయ్య మాటల్లో సందర్భం లేకుండా మాటిమాటికి 'మా అల్లుడీ మధ్య ఫారిన్ వెళ్ళినప్పుడు' అంటూ అల్లుణ్ణి జబ్బట్టుకుని లాక్కొస్తుంటే సిద్దయ్యకి తలకాయ నొప్పిగా ఉంటోంది. కాని బయటికి మాత్రం, 'అప్పుడేమైంది' అని అడుగుతాడు. మరి రేపు తన కూతురు అల్లుడువెళ్తే తనకి మాత్రం శ్రోత కావద్దూ! అప్పుడు సుబ్బయ్యొక్కడికి పోతాడు! పైగా అందరిలో సుబ్బయ్యల్లుడు ఫారిన్వెళ్ళొచ్చాడు అని సిద్దయ్య గొప్పగా చెప్పుకున్నట్టు నటిస్తాడు. ఇది

గోపన్న వెళ్ళొచ్చేటప్పటికోసం వేం చదుముచెయ్యటం అన్నమాట.

అయితే సిద్దయ్య తాలూకు రెండవ కోర్కెమీద గోపన్నకి కథాకాలం నాటికి సదభిప్రాయంలేదు. గోపాల్రావ్ చదువంతా పదహారణాల తెలుగువాడి పద్ధతిలో జరిగింది. లయిబ్రేరియన్‌లో కాంపోజిట్ మేథమేటిక్సెందుకు తీసుకున్నాడో అతనికి తెలియదు. ఎస్సెస్సెల్సి పాస్ అవగానే అందరు ఏం చదువుతావని అడిగినప్పుడు అందరి కుర్రాళ్ళలాగా ఐయ్యేయస్, ఇంజనీరింగ్, మెడిసిన్ అని చెప్పకుండా పి.యు.సి అన్నాడు. 'ఆపైన' అంటే 'తరువాత చెల్లాగుంటాయో పరిస్థితులు' అన్నాడు. అదయ్యాక తన తక్షణ కర్తవ్యం బి.యస్సి అని నిర్ణయించుకున్నాడు. అది చదివాక ఏం చెయ్యాలో అందులో చేరినప్పుడు తనకి తెలియదు. అదయ్యేటప్పటికి ఉత్త బియస్సి ఎందుకు పనికి రాదని అందరు అంటె ఎమ్మెస్సి చదివాడు. అదయ్యాక ఐయ్యేయస్ అరవాళ్ళకి ధారాదత్తం చేసి తను పి. హెచ్. డి. చేయాలనుకున్నాడు. అదయ్యాక ఏం ఉద్యోగం వస్తుందో అసలు వస్తుందో రాదో కూడా గోపన్నకి తెలియదు. కాని గోపాల్రావ్ పి. హెచ్. డి. చెయ్యటానికి నిర్ణయించుకున్నాడు.

సిద్దయ్యోరోజు 'పెందరాళే పెళ్ళి చేసుకుని ఫారిన్ వెళ్ళొచ్చేయి గోపన్నా' అన్నాడు.

'నేను వెళ్ళను. పి.హెచ్ డి. అయితే గాని పెళ్ళాడను' అన్నాడు గోపన్న.

ఈ దెబ్బకి సిద్దయ్య సిద్ధంగా లేడు. అందుచేత ఆయన మ్రేంకం తాకొచ్చి ... 'అల్లాగైతే మామణి ... నా అల్లుడు ... కనీసం ... వెళ్ళాలి. అల్లాంటి ...' అన్నాడు.

గోపన్న మనసులో చాలా ఇష్టం. ... ఈ కాబోయే మావ ... ఎక్స్‌ప్లాయిట్ చేస్తుందేమో ... లేపోయాడు. అతడు ... తెలుగు సినిమాలు చూసాడు. ... ఎవరెవరితోనో ... నాగేశ్వరావుం

చేస్తాడో గుర్తు చేసుకున్నాడు. ఆపైన 'నీ ఇష్టప్రకారమే కానీ మావయ్య' అన్నాడు సిద్దయ్యమొహంలో వెయ్యి దీపాలు వెలిగిపోయాయి.

'మణికి మంచి సంబంధం వెదురుదాము. నీ ఆశలకి ఆశయాలకి నేను అడ్డురాను' అని తాపీగా పూర్తిచేసాడు గోపన్న. వెయ్యి దీపాలు పోగాయి సిద్దయ్య మొహంలో వెయ్యిదీపాలు ఆర్పేసుకున్నాడు. ఆయన తన పొరపాటు గుర్తించాడు.


'ఏదో మాటవరుస కన్నాను. నే నెవడిని మధ్య, మణికి వరుణ్ణి నిర్ణయం చెయ్యటానికి? అది నిన్ను తప్ప చేసుకోదు. పైగా మీ అమ్మ చచ్చిపోయే టప్పుడు నేనుచేసిన ప్రమాణం...దాని మాటేమిటి ... అది సరేగాని అడ్డమైనవాడు ఫారిన్ వెళ్తామని పేచీలు పెడతారే నువ్వెళ్ళనంటావేం విడ్డూరం!' అని రాజీకి వచ్చాడు సిద్దయ్య.

'అందరు పెద్దవాళ్ళు ఫారిన్ వెళ్తే పిల్లలు చెడిపోతారని వెళ్ళొద్దంటే నువ్వు, అందులో పిల్లనిచ్చుకునే ఉద్దేశం ఉన్నవాడివి నన్ను ఫారిన్ తరిమేస్తున్నావేమిటి మావయ్యా!' అని పొగడేసాడు గోపన్న.

'హోర్నీ! నువ్వు ఫరవాలేదురా! నీకూ తెలివి తేటలున్నాయి! మరి ఇండియాను పట్టుకుని వేళ్ళాడ్తావేమిరా? ఇండియాలో ఏముంది.'

'ఇండియాలో ఏం లేదు. నిజమే

యు జి సి స్కాలర్షిప్! —
నాముందు యుహాక్ సేన్
ఓ ఎకౌంట్ !!



అందుకనే ఇక్కడ ఏ కొంచెం చేసినా దేశానికి లాభం. పైగా ఇండియాలో ఏం లేకుండా రిసెర్చి చెయ్యగలగడం గొప్ప. ఫారిన్లో ఏం చేసినా మెషీన్లది, కంప్యూటర్లది గొప్పతనం కాని మనది కాదు. అందుకనే చాలామంది ఫారిన్ వెళ్ళొచ్చినవాళ్ళు ఇండియాకి వచ్చాక ఏం చెయ్యలేకపోతున్నారు. అల్లాంటి వాళ్ళవల్ల దేశానికేం లాభం? కాని ఇండియాలో పి. హెచ్. డి. చేసినవాళ్ళు ఫారిన్ వెళ్తే, ఇక్కడికి మోడింపులు అక్కడచేసి దేశానికి, వాళ్ళకి పేరు తెచ్చుకుంటున్నారు. తిరిగివచ్చి దేశాన్ని బాగుచేస్తున్నారు' అన్నాడు గోపన్న. ఉద్రేకంగా, భక్తిగా.

'నాకు చాలా సంతోషంగా ఉంది గోపన్నా! నా మేనల్లుడికి చాలాగా దేశభక్తి వంట పట్టడం నాకు చాలా గర్వంగా ఉంది. కాని ఏ యూనివర్సిటీలో చేద్దామనుకుంటున్నావు రిసెర్చి?'

'ఇంకా నిర్ణయించుకోలేదు. అన్ని చోట్లకి అప్లైచేసి చూసాక నిర్ణయించుకుందామనుకుంటున్నాను.'

'నేను ఎస్తామ పడ' అన్నాడు సిద్దయ్య.

'సరే' నన్నాడు గోపన్న.

'నువ్వెక్కడైనా ఏదైనా వింతదాన్ని నా చెవిన కూడ పడెయ్యాలి. తెల్సిందా?' అని శాసించాడు సిద్దయ్య.

'సరే నన్నా'డు గోపన్న.

మొదటి మజిలి

రాత్రి పైలు దిగి సిద్దయ్య, గోపన్న యూనివర్సిటీకి దగ్గరలో ఉన్న లాడ్జిలో పడుకున్నారు. పొద్దుట పెద్దుర్న గోపన్న లేవటానికి బొంతు పట్టింది. సిద్దయ్య మొహమ్మదే ఇద్దరు తిరిగొచ్చాయి పేపరు చదువుతున్నాడు గోపన్న కాఫీ తాగి సిగరెట్టు కోసం సిగిరెట్ రాగానే అక్కడ మోకాళ్ళు ... తరిని ధర్మం ఆడిగాడు. గోపన్న తెలుగువాడు. తెలుగువాళ్ళు దానధర్మాలకి ప్రసిద్ధి. అందుకని సిగరెట్టు కొనగా మిగిలిన నాలుగు పైసలు ... 'ఆ ముసలిది చేతిలో పెట్టు' ... ఆయనుడు ...

'... ఎట్టు ... ముసలాయన్ను!' మని

బ్రెయిన్ డ్రెయిన్

బహో వనరోని— ... తక్కువైతే ముట్టేరి లేదు' అన్నాడు.

'ఏమిటీ ఘరానాముష్టి' అని విసుక్కున్నాడు గోపన్న.

'ఘరానా ముష్టేబాబు. యూనివర్సిటీలో పి. హెచ్. డి. చేస్తున్న నాకు నాలుగు పైసలు పుచ్చుకోడానికి మనస్కొప్పదు సార్. అల్లాచేస్తే నాకు మామూలు ముష్టివాడికి తేడా ఉండదు.'

'మీరు రిసెర్చి స్కాలరా!' ఆశ్చర్యపోయాడు గోపాల్రావ్.

'అవున్నాయినా!'

'స్వామి మీరు యు. జి. సి. మరియు సి. యస్. ఐ. ఆర్. ల పేర్లు వినలేదా? వారు పి. హెచ్. డి. చేసుకునేవాళ్ళకి స్కాలర్‌షిప్స్ ఇస్తారని వినియుంటిని. మీకా స్కాలర్‌షిప్పు రాలేదా? వస్తే ఈ యాచనేమిటి?' అంటూ బోల్డు ప్రశ్నలు కుప్పించాడు గోపాల్రావ్.

'ఇస్తారు నాయినా!...కానీ...' అంటూ ఆ యువకు డాగిపోయాడు. అందులో కేవలం సామాన్య మానవుడివి నీకీ విషయా లెలా తెలిసాయి అన్న సందేహం కలిపించింది గోపాల్రావ్‌కి.


'నేనిక్కడున్న యూనివర్శిటీలో నాకు పి. హెచ్. డి. చెయ్యడానికి కవకాశం ఉంటుందేమోనని కనుక్కోడానికి వచ్చాను మాస్టారూ!' అన్నాడు గోపాల్రావ్.

'అయితే నువ్వూ బుట్ట మీసాలాయన మేనల్లుడివన్నమాట. సరే. నీకు నా కథ చెప్తాను. సావధానంగా విను' అంటూ మొదలు పెట్టాడు.

1. నెలనెలా రాని స్కాలర్‌షిప్పుల కథ

'రెండు సంవత్సరాల క్రితం యూనివర్శిటీ (గ్రాంటు) కమిషన్‌వారు పి. హెచ్. డి. చేసే నిమిత్తం నాకు నెలకు రెండొందలాభై రూ. వివుచేసే స్కాలర్‌షిప్పు ఇచ్చారు. అది చూసి నేను చాలా గొప్పవాణ్నని అందుకనే యు. జి. సి. నాకు స్కాలర్‌షిప్పిచ్చిందని మా ఇంట్లో అనుకుని ఆమాటే అందరితోను చెప్పారు. ఈ మాట విన్న ఆడపిల్లల తండ్రులు నా గొప్పతనాన్ని నిమిషాలమీద ఒప్పుకుని నాలాంటివాడికి కనీసం ఒకటే ఒక్క భార్యైనా ఉండకపోతే ఘరానాగా ఉండదని అన్నారు. పెళ్ళి చేస్తామని పెద్దవాళ్ళు ముందరకొస్తే వద్దనే మగాడుండడుకదా! సరే అన్నాను. దాని ఫలితంగా సంసార సాగరాన్ని విజ్ఞాన సాగరాన్ని ఒకేముహూర్తంలో ఈదటం మొదలుపెట్టాను. అందుకని సముద్రానీదడంలో మిహిర్‌సెన్ బాబు కంటే గొప్పవాణ్నని నా ఉద్దేశం.

'రెండేళ్ళు గిర్రున తిరిగాయి. అప్పటికి నాకో అమ్మాయి మళ్ళీ ప్రెగ్నెంటుగా ఉన్న భార్యా కాకుండా ఊగుమీద చేతి బదుళ్ళున్నాయి. సరిగ్గా



అంత శుభసమయంలో నాకు స్కాలర్‌షిప్ ఆపేసారు రెండేళ్ళయినందువల్ల. రెన్యువల్‌కి మాగైడు వ్రాసి మూణ్ణెల్లయింది. రోజులు గడవటం భారంగా ఉంది. అందుకని పొద్దున్న సాయంత్రం ఈ పార్టుటైమ్ జాబ్ చేస్తున్నాను. అదేలెండి ముష్టి'

'స్కాలర్‌షిప్పు రెన్యూ చేసినప్పుడు రిట్రాస్పెక్టివ్‌గా ఇస్తారని విన్నానే!' అన్న సందేహం వెలిబుచ్చాడు గోపాల్రావు.

'కాదని ఎవరన్నారు. కాని అందాక బతకాలికదా! అందులోను లేనివి ఆస్తిపాస్తులు, ఉన్నవి పెళ్ళాం బిడ్డలు అయితే ఎంత కష్టం! పైగా నేను ఉద్యోగంలోచేరి విడిపిస్తేగాని మా ఇంటివి మళ్ళీ మా చెల్లెలు పెళ్ళికి తాకట్టు పెట్టటానికి వీలవదు. నాలాంటి వాళ్ళమాట నేను చెప్తున్నది. పైగా స్కాలర్‌షిప్ రెన్యూచేస్తే ఆరునెలలకిస్తారు. కాని ఇచ్చేటప్పటికి నాల్గునెలలైపోతాయి. అంటే ఇంకో రెండు నెలల దాకా రోకా ఉండదు. వచ్చిన అరియర్సు అప్పులు తీర్చడానికి చాలవు. అందుకని రెండున్నర ఏళ్ళు పూర్తయ్యేసరికి మళ్ళీ పార్టు టైమ్ జాబులో జేరక తప్పదు. పైగా మూడేళ్ళయ్యాక మామూలుగా— వచ్చి గిపెట్టినా ఇంకో ఏడు ఎక్స్టెండు చెయ్యరు. ఇండియాలో పి. హెచ్. డి. సగటుమీద నాల్గైదు సంవత్సరాలు పడుతుంది. 'అల్లాంటప్పుడు రిసెర్చి స్కాలర్స్‌కి ఈ పార్టు టైమ్ జాబేగతి. నేనైనా మీరైనా అంతే' అన్నాడు. ము. యు

'పోని సియస్సయ్యాక్ ట్రై చెయ్యలేక పోయారూ?' సలహా ఇచ్చాడు గోపాల్రావ్.

ఉరుములు ఉరిమినట్టు, మరేమో ఇంకా, పిడుగులు పడ్డట్టు శబ్దమైంది. అది ము. యు. నవ్వు. అది చూసి ఝడుసుకొని గోపాల్రావ్ 'మీరు రాజనాల సినిమాలు చూస్తారు కాబోలు. ఆవంటె నాకు భయం' అన్నాడు కళ్ళు మూసుకుంటూ.


'అదేం లేదు. ఈ రెండో కిళ్ళీ బడ్డీ వేపు చూడు నాయినా! ఏం కనిపిస్తోంది.'

'తమబోటి పెద్దమనిషే తా మిందాక చేసిన పనే చేస్తున్నాడు'

'సరిగ్గా పోల్చుకున్నావు. అతగాడు సియస్సయ్యాక్ స్కాలర్. మూణ్ణెల్లుగా స్కాలర్‌షిప్పు లేదు. ప్రయివేటు స్కూల్లో బడిపంతులుగా, ఇవాళిస్తారు రేపిస్తారని జీతంకోసం ఎదురు చూస్తున్నాడు. చూసావుగా మా బాదలు. అందుకని బ్రదర్! అమెరికావెళ్ళి బుద్ధిగా భాగుపడు' అన్నాడు ము. యు. స్వెట్టర్లో కన్నీళ్ళు చూపుడు వేలుతో తుడుచుకుంటూ.

గోపాల్రావ్ 'మా మావని కల్సారా?' అని అడిగాడు అనుమానంగా.

'సందేహించటం రిసెర్చి చెయ్యాల్సిన


ఒకే ట్యూబుతో ఐదు రకాల ఫినిష్‌లు!
□ వివిధోపయుక్తమైనది—ఒక ట్యూబును వివిధ ఏపికొలైట్ బేస్ పెయింట్లతో వాడవచ్చును. వెంటనే మీకు నచ్చిన ఫినిష్‌లు—అద్దము వంటి మెరుగు, మందమైన మెరుగు, మేట్ (తళతళలాడని) మెరుగు, హేమర్, మెటాలిక్ వంటి ఫినిష్‌లు—వస్తాయి.
□ ఏటికి ఏపికొలైట్ బేస్ పెయింట్లను ఎంచుకోండి: సింథెటిక్ ఎనామిల్, అక్రిలిక్ ఎమల్షన్, డెకొప్లాస్ట్ వాల్ ఫినిష్, సింథెటిక్ మేట్, హేమర్ మరియు మెటాలిక్ మరియు అక్రిలిక్ వాషెబుల్ డిస్టెంపర్.
□ కావలసిన రంగు తక్షణమే తెచ్చేది మేజిక్‌టచ్.
మేజిక్‌టచ్
కావలసిన రంగును తక్షణమే తెచ్చేది
Apcolite
majiktouch
ఎక్కడ రంగు కావలెనో
అక్కడ
ఏషియన్ పెయింట్స్
ఏషియన్
పెయింట్స్

బ్రెయిన్ డ్రెయిన్

వాళ్లు ఉండాల్సిన లక్షణం: అది నీ దగ్గర పుష్కలంగా ఉంది. పైగా నీ దగ్గర ఒరిజినల్ థింకింగుకూడా ఉంది. ఈ లక్షణా లమెరికాలో రాణిస్తాయి. నాటివ్ ఇండియా. మీ భావాన్ని తక్కువ మాటల్లో సూటిగా ఎక్స్‌ప్రెస్ చెయ్యటం మీకువచ్చు. మా మావని కల్సారా అన్న డైలాగ్ ఇలా పవర్‌ఫుల్‌గా ఉంది. మీ రనవసరంగా మీటాలెంటు నిండియాలో వేస్టు చెయ్యకండి.' అని సలహా ఇచ్చాడు మి. యు.

'మా మావకి బోల్డు డబ్బుంది. పైగా ఒక్కతే కూతురు. ఆ అమ్మాయికి నే నంటే ప్రేముంది. అందుకని నాకు స్కాలర్‌షిప్ నెల నెలా రాకపోయిన ఇబ్బంది లేదు ... వస్తా!' అంటూ యూనివర్సిటీ దిక్కుగా నడిచాడు. బుంగమీసాలాయన న్యూస్‌పేపరు చాటు నించి గోపన్న యూనివర్సిటీ దిక్కుగా పోడం గమనించాడు.

గోపాల్రావ్ దారిలో అన్ని వింతలు చూసుకుంటు యూనివర్సిటీకేసి నడి చాడు. మధ్యదార్లో ఓ గడ్డాలబ్బి దారి కడ్డు తగిలి 'యూనివర్సిటీ దిక్కుగా పోకు చెడిపోతావు!' అంటు సలహా ఇచ్చాడు.

'ఎందుకు ?' అని అడిగాడు.

'పిచ్చాడిని ఎవరు ప్రశ్న లడగరు' అన్నాడు ఆ పక్కనే చెట్టుకింద నిలబడి అంతా గమనిస్తున్న పెద్దమనిషి. ఆ పైన గోపాల్రావ్ సంగతి ఆరాతీసి తను అటే వెళుతున్నాడనిచెప్పి నడవమన్నాడు. ఇంతలో మేఘ గర్జనలాగా పిచ్చబ్బాయి 'చెడిపోతావు' అని కేక పెట్టాడు. పక్కనున్న పెద్దమనిషి గోపాల్రావు చెవులు మూసాడు.' ఏంలేదు కొత్తవాళ్ల చెవులీ అదుపులకి చిల్లులు పడతాయి అని సంజాయిషీ ఇచ్చాడు.

దార్లో ఆ పెద్దమనిషి తను గోపాల్రావ్ పి. హెచ్. డి. చెయ్యదల్చుకున్న సబ్జెక్టులో ప్రొఫెసర్ననీ, తన దగ్గర గోపాల్రావ్ రిజిస్టర్ చేసుకుంటే పి. హెచ్. డి. త్వరగా వస్తుందని చెప్పాడు. తనెంత మంచివాడో తనదగ్గర రిసెర్చి చేస్సేవాళ్లకి తనెన్ని సదుపాయాలుచేస్తాడో తన కిందెంత మంది విద్యార్థులున్నారో చెప్పాడు. ఆ పైన గోపాల్రావ్ తన దగ్గరే పి. హెచ్. డి. చెయ్యాలని పట్టుబట్టి అతనిచేత ఒట్టు వేయించు కున్నాడు.

ఆ విషయం భోజనాల దగ్గర సిద్ధయ్య మావతో గోపన్న చెప్పాడు. సిద్ధయ్య జుట్టు పీక్కున్నాడు. అప్పుడు గోపన్న మధ్యలో 'మావయ్యా! ఇవాళో గమత్తు జరిగింది. దార్లో మా కాబోయే ప్రొఫెసరు కనిపించిన చోట నో పిచ్చబ్బాయి కనిపించి యూనివర్సిటీ కేసి నే వెళ్తే చెడిపోతానని హెచ్చరించాడు. ఎందుకల్లా అంటున్నాడని నే నడిగితే మా కాబోయే ప్రొఫెసర్ తెలియదన్నాడు. ఏమిటో ఆ విషయం తలుచుకుంటే ఆశ్చర్యంగా ఉంది' అన్నాడు.

సిద్ధయ్య ఒక్క ఉదుటున లేచి పిచ్చబ్బాయి అనబడే అబ్బాయి దగ్గరకు వెళ్ళాడు. అతనికి సిగిరెట్లు కాఫీ ఇచ్చి ప్రసన్నుడిగా చేసుకుని అతనికథ తెల్సుకుని వచ్చాడు.


2. పరిశోధనా చౌర్యం కథ

'అనగా అనగా ఈ ఊళ్లో ఒక యూనివర్సిటీ కలదు. అందులో నవనీత చోరుడు అను ప్రొఫెసర్ కలడు'. అంటూ సిద్ధయ్యకథ చెప్తుంటే.

'కథ కాశీమజిలీల స్టైల్లో చెప్పకు. పిట్టకథలు తీసేసి టూకీగా చెప్పు. ఇది సైంటిఫిక్ మెటీరియల్. చాల కుప్తంగా చెత్తా చెదారం తీసేసి చెప్పాలి' అన్నాడు గోపన్న.

'ఏడ్చావులేవోయి! ఏంటి సైంటిఫిక్ మెటీరియలా! నీ నెత్తి కాదూ!...కోపం వద్దు...అల్లాగే చెప్తాలే. ప్రొఫెసర్ నవనీత చోరుడికి వెన్నంటే ఇష్టం లేదు. అందుకని పేరులో నవనీతాన్ని అసింటా నెట్టి ఉత్త చోర్‌అని ఉంచుకున్నాడు. ప్రొఫెసర్ చోర్ సార్థక నామధేయుడు. ప్రపంచంలో గ్రంథ చౌర్యం, భావ చౌర్యం, ధనచౌర్యం ఎంతకాలంనుంచి ఉన్నాయో పరిశోధనా చౌర్యం అంత అనాదిగా ఉంది. అయితే సామాన్యులకి అవి తెలిసినంతగా దీనిగురించి తెలియదు. చరిత్ర పుటలు తిరగేస్తే ఒకడు శ్రమ పడి కనుక్కున్నది మరొకడి పేరుమీద చెలామణి అవటం కనిపిస్తుంది. అయితే ఇది అన్ని దొంగతనాలలోకి క్లిష్టతమమైనది. దీన్ని ప్రొఫెసర్ చోర్ కూలంకషంగా అభ్యసించాడు. ఎన్నో పరిశోధనలు ఆయన పేరుమీద చెలామణి అవటం వల్ల ఆయనకి చాలా పెద్ద ప్రొఫెసరన్న పేరు వచ్చింది.

అయితే ప్రొఫెసర్ చోర్ విషయం అధికారులకి తెలియదా అంటావేమో? వాళ్లు ఈయన్ని మించిన ఘనులు. అక్కడ పూర్వం ప్రిన్సిపాల్‌గా ఉన్నాయన ఒక ప్రొఫెసర్ వ్రాసిన పుస్తకం మీద ఆయనచేత తన పేరు బలవంతంగా పెట్టించుకుని, అచ్చేసాక లాభాల్లో వాటా పంచుకుని ఆ పైన ఆ పుస్తకం తనే వ్రాసాడని ఆ ప్రొఫెసర్ ప్రూఫ్ కరెక్షన్లో మాత్రమే సాయం చేసాడని, తను మంచి వాడవడంచేత ఆయన పేరు కూడా పుస్తకం వ్రాసిన వార్ల పేర్లలో చేర్చాడని ప్రచారం చేసి పేరు తెచ్చుకుని గవర్నమెంటాఫ్ ఇండియాకి ఆ విభాగంలో సలహాదారుడిగా పెద్దుద్యోగం సంపాదించాడు. అంటే ఆ యూనివర్సిటీలో దొంగతనాలు పకడ్బందీగ్గానే జరుగుతున్నా ఎవరు వాటిని గుర్తించరు. అల్లా అక్కడ దొంగతనాలు కండువా వేసుకుని తిరుగుతూ ఉన్నాయి. కనుక ప్రొఫెసర్ చోర్ తను చేస్తున్నది



తప్పవనని ఎన్నడు అనుకోలేదు.

ఆయన పేరు ప్రఖ్యాతులు దేశమంతటా వ్యాపించాయి. ఆయన మొహం తేజస్సుతో వెలిగిపోతూ కాంతికిరణాలు వెదజల్లటం మొదలుపెట్టింది. అందులో ప్రకాంతి కిరణం అంటాజిపేట మీదుగా వెళ్ళుతూ అది వి. వెంగన్నారావు కంటపడింది. చేస్తే పి. హెచ్. డి ఇలాంటివాడి దగ్గరే చెయ్యాలని అనుకొని ఉన్న డబ్బు, నగలు అమ్మి [illegible] తీసుకుని ఊరు వదిలాడు.

ప్రొఫెసర్ [illegible] చూసి వి. వి. రావు చాలా ఉప్పొంగిపోయాడు. 'మీరు చాలా గొప్పవారు మీ పేరు విన్నాను. మీ దగ్గర పి. హెచ్. డి. చెయ్యగలిగితే ధన్యమైనట్లు భావిస్తాను' అన్నాడు.

'గొప్పవాళ్ళు. అందమైన వాళ్ళు మాత్రమే అందరికన్నా గొప్పవాళ్ళని చెప్పుకుంటారు.' అని [illegible] పి. సాగాడు ప్రొ. పి. ఇల్లా [illegible] పెట్టుకోవటం అయ్యాక [illegible] రాక్లికి వి. వి. రావ్. ప్రొఫెసర్ దగ్గర కొలువు కుదిరింది.

వి. వి. రావుని ప్రొ. చాలా ప్రోత్సహించాడు. వి. వి. రావ్ స్వతహాగా తెలివి తేటలున్న వాడవటంచేత రెండో సంవత్సరానికి రిసెర్చి [illegible] పట్టింది. అతను తను ప్రయోగాలు చేసి సాధించినదాన్ని వ్యాసరూపంలో వ్రాసాడు. (చదువరి, ఈ వ్యాసాన్ని ఇకనుంచి రిసెర్చి పేపరని వ్యవహరింతుము.)

(ఈ రిసెర్చి పేపర్ల క్వాలిటీనిబట్టి వ్యక్తులకి పేరు ప్రఖ్యాతులు వస్తాయి. నిజమైన ఒరిజినల్ పేపర్లు మూడు నాలుగు ఒకే విషయంలో ఉంటే అవన్నీ కలిపి ఒక (సిద్ధాంత వ్యాసం) థీసిస్ తయారుచేయొచ్చు. దాని స్థాయినిబట్టి ఆ వ్యక్తికి పి.హెచ్.డి ఇవ్వటం—ఇవ్వకపోడం ఉంటుంది. ఈ రిసెర్చి పేపర్లు కూడ పెద్దలవయితేనే కాని పెద్దవాళ్ళ అంటే పేరు ప్రఖ్యాతులున్న ప్రొఫెసర్ల పేర్లతో పాటే సాధారణంగా అచ్చయి ఊరుకుంటాయి. అందుకని విద్యార్థులు అప్పటికే పేరొందిన వాళ్ళ గైడు పేరుగూడా తగిలిస్తారు మొదట పేరు తాలూకు స్వంతదయితే సీనియర్

అథర్ అని రెండవ పేరు రాస్తారు చిన్న వయస్సువారిని జూనియర్ అథర్ అని అంటారు. ఈ సీనియర్ అథర్ నిజంగా పరిశోధన చేస్తుంటే జూనియర్ హెల్ప్ చేసాడని అందుకని అతడి పేరు కూడా ఆ పేపర్లో పెట్టబడిందని అందరు అర్థం చేసుకుంటారు, కాని ప్రస్తుతం ప్రపంచంలో ముఖ్యంగా ఇండియాలో విద్యార్థి ఏవిధంగా హెల్ప్ చెయ్యకపోయినా గైడు పేరుకూడా పేపరు మీద పెట్టడం జరుగుతోంది. ఏమంటే ఒక విద్యాలయంలో ఉంటూ అక్కడి అధికారుల అనుమతిలేకుండా పరిశోధనా ఫలితాన్ని సైంటిఫిక్ జర్నల్సులో పబ్లిష్ చెయ్యడానికి రూల్సొప్పుకోవు; ఇల్లా రూలుండబట్టి విద్యార్థి అనుమతి అడుగుతాడు. కాని కొన్నాళ్ళకి పెద్దవాళ్ల పేర్లు కూడా పేపరు వ్రాసిన వారిలిస్టులో చేరుస్తే అనుమతి త్వరగా ఏ అడ్డంగులు లేకుండా వస్తుందని గుర్తిస్తాడు. (ఆపైన ఎవరి పేరు ముందుండాలన్నదో పెద్ద భాగవతం)

అందుకని వి వి. రావ్, ప్రొ. చోర్ విలువైన అభిప్రాయాన్నికోరి ఆ పేపర్ని ఆయన చేతికిచ్చాడు. వారం రోజుల తరువాత వి. వి. రావ్ ధైర్యం పుంజుకుని,

'ఎల్లా ఉందండి?' అన్నాడు.

'ఏమిటి ?' అని తిరిగి అడిగాడు ప్రొ. చోర్.

'ఆ...అదేనండి ... నేను వ్రాసిన... పేపరు' అంటూ నీళ్ళు నమిలాడు.


'ఓ...అదా! చూస్తున్నాము. ఇంకా

బ్రెయిన్ డ్రెయిన్

పూర్తి-లేదు. అవగానే పిల్చి చెప్తాను. మనకి మంచి రిజల్ట్సు వచ్చినట్టున్నాయి' అన్నాడు. ప్రొ. చోర్, 'ఇందులో నేను గూడా ఉన్నానోయి' వి వి. రావ్ అని సజెస్టు చేస్తూ. అది అర్థం చేసుకున్న నేను కూడా 'మన'లో ఉన్నాను కదా అని తృప్తిపడ్డాడు రావ్.

ఇల్లా ఇంకో ఏడాది గడిచేసరికి ఆ పేపరు విషయం తెలియలేదు కాని వి. వి. రావ్ తయారుచేసిన రెండో పేపరు ప్రొ. చోర్ని చేరింది. అందులో ముసుగులో గుద్దులాటెందుకని తన పేరు ముందు ఆయన పేరు వెనుక పెట్టాడు. అది చూసి 'వచ్చేనెల ప్రపంచ సమావేశం జరుగుతోంది. వాళ్ళు నన్ను పేపరు పంపమని అడిగారు అర్జెంటుగా కావాలిట. ప్రస్తుతం నా దగ్గరేం లేవు ఇది నువ్వేం అనుకోకపోతే అక్కడికి పంపిస్తాను. కాని వాళ్ళు నన్ను రిక్వెస్టు చేసారు. కనుక నా పేరు మొదటి పేరుగా ఉంటే బావుంటుంది' అన్నాడు ప్రొ. చోర్. ఆ పైన వి వి. రావ్ కళ్లల్లోని భావం చదివి—

'ఇది మాత్రం నా పేరు ముందు పేరుగా పోనీయి. వచ్చేసారి నీదే ముందర పెడదాం. ఏంమ్మా!' అన్నాడు రాజబాబు స్టయిల్లో. అందుకని రెండో పేపరు వి. వి. రావ్ జూనియర్ ఆథర్గా సమావేశానికి వెళ్లింది.



[illegible]

వి. వి. రావ్ చేరిన మూడేళ్ళ మూడు నెలలకి అతని మొదటి పేరు ఓ ప్రఖ్యాత జర్నల్లో అచ్చయింది. అతడానందంతో ఉబ్బితబ్బిబ్బయ్యాడు. కాని తరువాత అథర్స్ పేర్లలో తన పేరులేకుండా పోవడం చూసి మూర్ఛపోయాడు. అది సంకలాధర్ పేరుగా ఆ ఆథర్ ప్రొ. చోర్గా అచ్చయింది. మూర్ఛనించి తేరుకుని ధనుర్బాణాలు ధరించి ప్రొ. చోర్ దగ్గరకు వెళ్ళాడు. అప్పుడు ప్రొ.చోర్ గుమ్మడంత శాంతంగా నవ్వుతూ..., తన కోపమే తన శత్రువు..., నమ్మి చెడినవాడు లేదు... మొదలైన సూక్తులన్నీ చెప్పి 'నాయనా ? వెర్రి వెంగన్నారావ్! నువ్వల్లరి చేసినా ఆ వ్యాసం నువ్వు వ్రాసినట్టు ఋజువు చేయ్యలేవు. అందుకని నువ్వు నాతో సఖ్యంగా ఉంటే ఇక్కడ నుంచి నువ్వు సీనియర్ ఆథర్గా పేపర్లు వ్రాద్దాం. సరేనా' అన్నాడు.

కాని ఉత్తరోగా వెర్రి వెంగన్నారావుకి రిసెర్చిమీద అసహ్యం పుట్టింది. ఉత్సాహం పోయింది. నాలుగేళ్లయ్యేసరికి అతని ప్రోగ్రెస్ రివ్యూకి వచ్చింది. అతని వ్యవహారం చూస్తే ఏమంత ప్రోత్సాహకరంగా లేదని ప్రొ. చోర్ గుర్తించాడు. అల్లాంటివాడి నుంచుకుంటే తనకొరిగేదేంలేదు. ఈ ఆవు ఇంక పాలివ్వదు. అతనిస్థానే మరొకణ్ణి తీసుకుంటే నయం అని నిర్ణయించుకుని అతని 'ప్రోగ్రెస్ సంతృప్తిగాలేదు. కనుక అతనికి స్కాలర్షిప్పుపేసి మరోడి కివ్వాల్సిందని వ్రాసాట్ట.

స్కాలర్షిప్పు కూడా పోయేసరికి వి. వి. రావుకి మతిస్థిమితం తగ్గింది. నువ్వు చూసిన పిచ్చివాడు వి. వి. రావు. సిటీ యూనివర్సిటీదాక నడిపిన మనిషి ప్రొ. చోర్' అని గోపన్నకి కథ చెప్పటం ముగించాడు సిద్ధయ్య.

'ఆయన పేరు ప్రొ. చోర్ కాదే...'అని ఆలోచిస్తున్న గోపన్నతో 'అసలు పేరు చెప్తే ఏం బావుంటుద్ది. ఓ పెద్ద మనిషి ననవసరంగా రచ్చన వడేయటం తప్పించి' అన్నాడు.

(ఇంకా వుంది)

నీ చేతి మాత్ర!

కె. రామలక్ష్మి



ఉదయాన్నే లేచి ఒక్క తుమ్ము తుమ్మితేచాలు — స్పెషలిస్టు దగ్గిరకి పరిగెత్తిస్తారు కొందరు ఆడవారు. ప్రాణానికి ముంచుకు వచ్చినా ముంగిల్లాగా ఊరుకుంటారు కొందరు ఆడవాళ్లు. రెండూ చిక్కే. కొత్తగా కాపురానికి వెళ్లిన అమ్మాయికి వాతావరణం కొత్తతోపాటు ఆనీరుకూడా కొత్తే కదా! చిన్నచిన్న చిట్కాలు గృహవైద్యాలు అమ్మదగ్గిర నేర్చుకున్నవి, చూసినవి అమలులోపెట్టే సమయస్ఫూర్తిని సంపాదించుకోవాలి అమ్మాయి. రొంప చేస్తే మజ్జిగ తగ్గించడం, వేడిచేస్తే ఊరగాయలు తగ్గించడం — ఆటోమేటిక్‌గా జరగాలిగాని ఎవరూ చెప్పనక్కర లేదు. చెప్పించుకోనూ అవసరంలేదు.

అలా అని నిజంగా సీరియస్ రోగాలని కప్పిఉంచి ముప్పు తెచ్చుకోకూడదు. ఎప్పుడు డాక్టరుని పిలవాలి, ఎప్పుడు అక్కర్లేదు అన్న ఇంగితం అలవరచుకోవాలి. భర్తగారి తత్వం ఎలాంటిదో ఓ సంవత్సరంలోగా గ్రహించాలి అమ్మాయి. కొందరు మగవాళ్లు — స్ఫింక్స్‌లాగా ఉలకరు పలకరు. చావుకి పెడితేగాని లంఖణానికి దిగని బాపతుగా ఉంటారు. ఇంకోరకం ఉంటారు వేలు తెగితే చెయి కొట్టేసేనాకా ఊహించుకుని అందరినీ అదరకొట్టేస్తారు. ఈ తత్వాలు గ్రహించాలి భార్య. కొంచెం ఫస్‌చేసి భర్తగారికి మందుగ్రాటా యివ్వడం, ముంగిలాంటివాడైతే గ్రహించి **చేయవలసినది చేయడం ఎంతో ముఖ్యం.**

ఇలాంటి చిన్నచిన్న విషయాలు [జ్వరం వచ్చినట్టుందంటే నుదురేనా ముట్టుకు చూడనిరకం, చూసేరకం] దాంపత్య జీవితంలో ఎంతో ప్రాముఖ్యం వహిస్తాయి. ఇది గ్రహించలేని చిట్టితల్లి భర్త మూలిగాడని పుట్టింటికి ప్రయాణం కట్టితే లాభంలేదు సరికదా అత్తవారింట ఉన్న సింపతీకూడా అడుగంటి పోయింది!

అమ్మాయి యింట్లో అడపాతడపా అవసరం అయ్యే మందుమాకులు జాగ్రత్తగా అట్టేపెట్టాలి. ప్రథమచికిత్సకి అవసరమైనవన్నీ ఉంచాలి. కాని



మద్రాసులో నృత్యప్రదర్శన ఇచ్చిన కుమారి కె. శోభ. శ్రీ కె. వి. నాయుడుగారి కుమార్తె.

ప్రమాదమైన [illegible] కూడదు. జ్వరం చూడ్డం, చిన్న దెబ్బలకీ వాతలకీ మందులు రాయడం కట్టుకట్టడం లాంటివి తెలుసుకోగానే సరికాదు—తనపర భేదంలేకుండా అమలులో పెట్టాలి.

అన్నిటికంటే ముఖ్యం; తనకుమాలిన ధర్మం ఉండకూడదు. నిజంగా తనకి అస్వస్థతగా ఉంటే పళ్లుగిట్టకరిచి ఎదుటివారి తృప్తికోసం చాకిరి చేయకూడదు. ఎవరికోసం ఆ త్యాగం? 'వంటల్లో బాగులేనప్పుడుకూడా,' అంటూ చెప్పుకోందుకా?... సిల్లీగా ఉంటుంది. శరీరానికి విశ్రాంతి కావలిసివస్తే తీసుకోవడం తప్పుకాదు. తీసుకోకుండా ఎవరినీ ఉద్ధరించేది లేదని అమ్మాయి గ్రహించడం మంచిది.

ఇంక ఏమైనా పుట్టే సూచనలుంటే మాత్రప్రాయంగానైనా గర్భధారణ, దానికి సంబంధించిన ముఖ్యవిషయాలు క్షుణ్ణంగా తెలుసుకోవడం మంచిది. 'మా నాయనమ్మ కనలేదా? మా అమ్మ కనలేదా?' అన్నదికాదు ప్రశ్న. ఆధునిక సౌకర్యాలని ఉపయోగించుకోవడం తప్పుకాదు! జీవితాన్ని సుఖమయం చేసుకోవడమే అది.

తెలిసి వైద్యం చేసుకోవడానికి పెద్ద మందులు వాడకూడదు. డాక్టరు చెప్పే మందులు స్టాకు పెట్టుకుని ఎప్పుడేం వచ్చినా అదే వాడుతారు కొందరు. కాని కొన్ని మాత్రలు ప్రత్యేక పరిస్థితిలో యిచ్చేవి, ప్రత్యేక లక్షణాల కిచ్చేవి ఉండవచ్చు. ప్రతిసారీ తలనొప్పి ఒకందుకే రాదుగదా! ఏ ఏస్పిన్ వేసుకోవచ్చుగాని ఏ ప్రత్యేక మాత్రో వాడడం అలవాటు చేసుకోకూడదు. 'కోడలా నా కొంపకు తెచ్చావే' అన్నట్టవుతుంది ఒకొక్కప్పుడు. 'నాకు తలనొప్పికి వాడేమందు ఎదుటివారికీ పిల్లలకీ అందరికీ వాడితే పని చేయక పోవచ్చు.' అది జ్ఞాపకం ఉంచుకోవాలి. లేకుంటే అజీర్ణానికీ ఆకలికీ ఒకేమాత్ర యిస్తే ఎలా? అమ్మాయి అవసరం అయితే కుటుంబానికి నేర్పరి అయిన నర్సుగా ప్రవర్తించ కలగాలి. క్వాక్ డాక్టరు కానక్కరలేదు. చిట్కాలు తెలుసుకోవాలి. శస్త్ర చికిత్స అనవసరం కదా!

(వచ్చేవారం: తా మునిగినది గంగ)

మేఘమాల

పి. ఎస్. నారాయణ

జరిగిన కథ

త్యాగరాజుకు పాటలు రావు. వినడంలోనూ అంత ఆసక్తి లేదు. నారాయణ అతన్ని ఒక కచేరీకి తీసుకు వెళ్ళాడు. నారాయణ సంగీతాన్ని ఆస్వాదిస్తుంటే త్యాగరాజుకి విసుగ్గా వుంది. చలపతితో కలిసి బయటికి వెళ్ళిపోయాడు. రాణీ సుందరమూర్తితో లేచి పోయిందని చలపతి చెప్పినప్పుడు త్యాగరాజు నిర్ఘాంతపోయాడు. అతను హైద్రాబాదు బయల్దేరాడు. దారిలో ప్రకాశం చచ్చిపోయాడు. ప్రకాశం అపరిచితుడే అయినప్పటికీ చావుకబురు అతని చెల్లెలు శకుంతలకి అందజేయాల్సి వచ్చింది. అదే కబురు అతన్ని ఆ యింట్లో కట్టి పడేసింది. వుద్యోగం వేట ఆరంభించాడు.

3

పదిహేను రోజుల తరువాత ఓ రోజు ఉదయాన తొమ్మిది గంటలకు, త్యాగరాజు పెట్టెలో అడుగున ఉన్న డిగ్రీని, మిగతా సర్టిఫికెట్లని బయిటకు లాగాడు.

తరువాత అర గంటలోనే స్నానపానాదులు పూర్తిచేసుకొని భోజనానికి ఆలస్యంగా వస్తానని ఇంట్లోచెప్పి బయిటకు వచ్చాడు.

క్రితం రోజు డక్కన్ క్రానికల్లో 'కింగ్స్‌వే'లో వున్న ఓ ఫరమ్‌లో గుమాస్తా ఉద్యోగం ఖాళీగా వున్నట్లుగా ప్రకటించ బడింది. కొన్ని అర్హత లున్నా— అవి కలిగివున్న వారిని సర్టిఫికెట్లు తీసుకొని సరాసరి ఆఫీసుకే రమ్మంటూ వ్రాశారు.

అందుకే త్యాగరాజు బయిల్దేరాడు.

రోడ్లన్నీ ఆఫీసులకు వెళ్ళే మనుష్యులతో నిండుగా వున్నయి — ఇక ఎక్కడపల్లీ సంగతి చెప్పేదేవున్నది!— వెళ్ళి బస్‌స్టాపులో స్టేషన్‌వైపుకు వెళ్ళే బస్సుకోసరం నిలబడ్డాడు. రెండు బస్సులు వచ్చి వెళ్ళిపోయిం తరువాతగాని అతడు తోసుకుంటూ వెళ్ళి మూడో బస్సులో ఎక్కలేక పోయాడు—ఓ నిండిన బస్సులో!

స్టేషన్‌కు చేరేటప్పటికి తరువాత పావుగంట పట్టింది.

మరో బస్సుకోసరం క్యూలో నిలబడకుండా, గాంధీ హాస్పిటల్ ముందుగా నడవసాగాడు.

—ఈ ఉద్యోగం వస్తే బాగుండు ననిపించింది.

ప్రస్తుతానికి తక్కువ జీతానికైనా సరే ఒప్పుకొని దేంట్లోనో ఒకదాంట్లో జేరితే తరువాత చిన్నగా మంచి ఉద్యోగం కోసరం ప్రయత్నం చేసుకోవచ్చు!

చిన్నగా రోడ్డువెంట నడుస్తుంటే ఏవేవో ఊహలు అతడిని అల్లుకు పోసాగినయ్...

తను ఏ పరిస్థితులలో తన ఇల్లు వదిలి ఇక్కడికి ఒంటరిగా వచ్చాడు?— రైల్లో ఏలాంటి సంఘటన జరిగింది? —తను ఎలాంటివారి నడుమ ఇరుక్కు పోయాడు?...

చిన్నగా నవ్వుకున్నాడు.

'—శకుంతల వింతమనిషి! అంతే గాదు 'అహంభావి' గూడా!'

కింగ్స్‌వేలోకి వచ్చి ఒకసారి నాలుగు వైపులా చూచి, తనవైపే వస్తున్న ఓ వ్యక్తిని, తనకు కావాల్సిన కంపెనీ వివరాలు అడిగి తెలుసుకొని, అటువైపుగా నడిచాడు.

అప్పటికే అక్కడ నలుగురు వ్యక్తులు కూర్చొని వున్నారు.

త్యాగరాజువెళ్ళి ముభావంగా ఓపక్కగా కూర్చున్నాడు.

—ఈ ఉద్యోగం తనకు వస్తుందా? వస్తే మంచిది—రాకపోతే నష్టం లేదు!

రోడ్డుమీద వచ్చేపోయే మనుష్యులని, కార్లని, స్కూటర్లని చూస్తూ పరధ్యానంగా కూర్చున్నాడు.

పక్క అతను ఏదో పలకరించబోయాడు గాని, త్యాగరాజు పరధ్యానాన్ని చూచి ఊరుకొన్నాడు.

తరువాత పావుగంటకు ఆ కంపెనీ ప్రొప్రైటర్ కారుదిగి తన గదిలోకి వెళ్ళాడు.

—ఆ పైన పది నిముషాలకే ఒక్కొక్కరికి లోపలికి పిలుపు!

త్యాగరాజు అందరికంటే చివరవెళ్ళాడు లోపలికి.

గదిలోకి వెళ్ళగానే, నిష్క్రమించిన త్యాగరాజుకు, ఆ కంపెనీ అధిపతి కూర్చోవటానికి కుర్చీ చూపించాడు. త్యాగరాజును సర్టిఫికెట్లు అడిగి తీసుకొని ఓ రెండు నిముషాలు పరిశీలించాడు.

'మీరు ఫుల్‌టైం చేయగలరా?... పార్ట్‌టైం ఏనా?'

'ఫుల్‌టైం'...

'మీరెక్కడా ఉద్యోగం చేయటంలేదా?'

'ప్రస్తుతానికి ఖాళీగానే వున్నాను!'

'ఎందుకని?'

'మా ఊళ్ళోనే ఓ ఉద్యోగం చేస్తుండే వాడిని ... ఎందుకో విసుగెత్తేసింది ...

వదిలేసి వచ్చేశాను !' చిన్నగా చెప్పాడు చెప్పటం ఇష్టంలేదన్నట్లుగా వంగి వంగిగా చెప్పాడు అద్వైనా !

ఆయన ఒక్కక్షణం సంశయించి, 'పోనీయండి... మీ వెనుకటి విషయాలు నాకేంవి వద్దు... మాది చిన్నకంపెనీ... ఎకౌంట్స్ అంతా మీరే చూడవలసి వుంటుంది... అంతేగాదు ... దీనికి మీరే ఎకౌంటెంట్ మీరే గుమస్తా !... మహా వుంటే రోజూ వో మూడు నాలుగు గంటల పని వుంటుంది ... అసలు ఇది పార్ట్ టైంజాబేగాని — ఇన్నాళ్ళా ఆలాగే చేయించానుగూడా...కాని, దాని ఇబ్బందులు దానికున్నయి...అందుకే ఫుల్‌టైం మనిషిని ఏర్పాటు చేసుకుందామనుకున్నాను...ఈ కంపెనీపెట్టి అర్ధ సంవత్సరమయినా ఇంకా నిండలేదు... ఆఁ...అన్నట్లు... మీకు టైప్‌రైటింగ్ వచ్చా ?' త్యాగరాజు మొఖంలోకి చూస్తూ అడిగాడు.

'వచ్చు !'

'...గూడ్ ... అదే చెబుతున్నాను... కొత్తగా పెట్టిన కంపెనీ ఇది...మేం ప్రస్తుతానికి నెలకు నూటయాభైకంటే ఎక్కువ ఇవ్వలేం...ఇందాక చెప్పినట్లుగా అన్నీ మీరే చూడవల్సి వుంటుంది... మీకు ఇష్టమైతే...' ఆయన ఆశను నిర్లక్ష్యంతో కప్పిపుచ్చుకో ప్రయత్నిస్తూ అన్నాడు.

'మంచిది...ఆలాగే చేస్తాను!'

'ఆల్‌రైట్...మీయిష్టం ... రెండు మూడు రోజుల్లోగా ఎప్పుడైనా వచ్చి జేరవచ్చు !'

త్యాగరాజు లేచి నిలబడ్డాడు.

'థాంక్యూ వెరీమచ్ !...' ఒక్కడుగు వెనక్కు వేయబోతూ, 'కాగితంమీద ఆర్డర్స్ ఏమైనా ఇస్తారా ?' అడిగాడు.

'కావాలా ?'

'అంత పట్టింపేం లేదు !'

'దెన్ ఆల్‌రైట్...ఏం అక్కార్లేదు ...రెండు మూడురోజుల్లోగా మీరు వచ్చేయండి...ఆఁ...ఒక్కక్షణం ... మీ అడ్రస్ ఇవ్వండి !' అంటూ త్యాగరాజు చెప్పిన దాన్ని టేబిల్‌ప్యాడ్‌మీద వ్రాసుకున్నాడు ఆయన...

తల వంచుకొని స్ప్రింగ్‌డోర్ తెరుచు



No. 61 - 18 CLUES

(1) Everywhere there are people who in one way or another are Afflicted /Isolated and cannot join in normal life.
(2) Men react in strange and unpredictable ways when Afraid /Angry.
(3) We cannot change our Character / Culture, we can only enlarge it.
(4) What is education worth if it cannot train our mind in the art of living decently and honourably, with grace and Charity /Dignity?
(5) Man must outlaw Cruelty / Poverty as he is now seeking to outlaw war.
(6) Much of mental illness is a result of lack of harmony between Feeling / Living and thinking.
(7) To Hate /Help an enemy is to conspire with him for our own defeat
(8) In general, you do what you do because it is what you Have /Want to do.
(9) Health / Youth is a state of happy, bubbling vigour and energy
(10) The man who is not willing to give to every other the same Individual / Intellectual rights he claims for himself is dishonest, selfish and brutal.
(11) In modern Industry / Society elasticity and adaptability to changing circumstances must be of paramount consideration.
(12) Humanity can be welded together only by love, by sympathy, by Justice / Tolerance, not by jealousy and hatred.
(13) No people, indeed, can long enjoy more Liberty / Prosperity than that to which their situation and advanced intelligence and morals fairly entitle them.
(14) History tells us that race Memories / Prejudices long endure.
(15) Philosophy /Poverty is like an iceberg Although submerged cold and impersonal, it can crash into our lives
(16) The dislike of Taxation / Tradition is just one example of our failure to acknowledge our debt to other members of the human family.
(17) As is one's philosophy, so is one's View /Way of life.
(18) It takes stubbornness but not courage to reject the entreaties of the Weak /Wise

గమనిక: పై క్లూలు ప్రసిద్ధ గ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి ఒక్కొక్క క్లూ యందలి పదములు అక్షరవరుస క్రమములో వ్రాయబడినవి. క్లూల యందు మొదటి పదములు అక్షర వరుస క్రమములో వున్నవి. ఈ కొటేషనులు యే పుస్తకమునుండి తీసుకొన్నది అఫిషియల్ సొల్యూషన్‌తో పాటు లిటక్విజ్ వీక్లీలో ప్రచురించబడును.

లిట్‌క్విజ్ నెం. 61 — 18 క్లూలు

1. ఎక్కడ చూచినా ఏదో విధంగా పీడితులై/ఏకాంతులై యుండి నియమబద్ధ జీవనంలో సమ్మిళితులై వుండజాలని జనులు గలరు.

2. జనులు భయభీతులై/క్రోధితులై వున్నపుడు వింతైన మరియు అచింత్యమైన విధానంగా ప్రతిక్రియలు జరుపుదురు.

3. మనము మన శీలము / సంస్కృతిని మార్చజాలము దానిని కేవలం విస్తరింపగలము.

4 శిక్షణ శిష్టతగాను, గౌరవనీయంగాను, మర్యాదతో మరియు ఉదారత/సమ్మానతగా జీవనం గడిపే కళలో నేర్పుగా మన మనస్సును తయారు చేయ జాలకపోయినచో ఏమి ప్రయోజనకారి.

5. మానవుడు ఇప్పుడు యుద్ధ విరమణకు యత్నించుచున్నట్లే క్రూరతా/దరిద్రతా నిర్మూలనకు యత్నించితీరవలెను.

6. మనోవ్యాధికి అధికమంతువు కారణం చిత్తవృత్తి/జీవనం మరియు చింతనలమధ్య అనురూపతాలోటే.

7. విరోధిని అసహ్యించుట/సహకరించుట స్వయంగా మనపరాజయంకోసం అతనితో కుట్రచేయుటయే.

8. సామాన్యంగా, మీరు చేయదలచినదే చేయుదురు. ఎందుకనగా మీరుచేయవలసింది/కోరేదిఅదే.

9. ఆరోగ్యం/యౌవ్వనం ఆనందజనక ప్రఫుల్లతలం మరియు శక్తియొక్క రూపం.

10. తనదైనటువంటి వ్యక్తిగత/బౌద్ధిక హక్కును ఇతరు లెవ్వరికి సమకూర్చ నిచ్చగించని మానవుడు అవిశ్వసనీయుడు, స్వార్థుడు మరియు క్రూరుడు.

11. ఆధునిక పరిశ్రమ/సమాజంలో మారు చున్న పరిస్థితులనుబట్టి యథాస్థానం మరియు అనుకూలత సర్వోత్తమ లక్ష్యమై యుండవలెను.

12. మానవతయొక్క కలయిక కేవలం ప్రేమవల్ల, సహానుభూతివల్ల. న్యాయం / సహనశీలత వల్ల మాత్రమే సంభవనీయం, ఈర్ష్య మరియు ఘృణవల్లకాదు.

13. జనులు నిజంగా, వారు ఎంతమేరకు దాని స్థితికి, వికసిత బుద్ధికి, మరియు సదాచారతకు హక్కుదార్లు అయి వుందురో అంతకంటె ఎక్కువగా స్వతంత్రతను / సంపదను దీర్ఘకాలం అనుభవించజాలరు.

14. జాతీయ స్మృతులు/దురాగ్రహం దీర్ఘకాలం స్థాయిగ మందునని ఇతిహాసం మనకు తెలుపుచున్నది.

15. తత్వజ్ఞానం/దరిద్రత హిమపర్వతంవంటిది. అదృశ్య, భావహీనం మరియు అవ్యక్తిగతమైనప్పటికీ అవి మన జీవనమును గుండచేసి వేయగలవు.

16. పన్ను విధికి/పరంపరకు అసమ్మతి మానవ పరివారమందలి ఇతర సభ్యులపట్ల మన ఋణమును అంగీకరించుటలో మన విఫలతా దృష్టాంతమె అయి వున్నది.

17. ఒకరి తత్వ జ్ఞానం ఎట్టిదో వారి జీవన దృష్టి / రీతి అట్టిదే.

18. దుర్బలుల / జ్ఞానుల మనవులను తిరస్కరించగలుగునది హఠంగాని ధైర్యం కాదు.

మేఘమాల

కాని బయటకు వచ్చాడు త్యాగరాజు.

తలెత్తేటప్పటికి ఎదురుగా శకుంతల కనబడింది— ఇందాక తను కూర్చున్న స్థలంలో కూర్చొని !

ఒక్కక్షణం తటపటాయించి, 'వెళ్దాం రండి !' అన్నాడు—ఇంకా ఏం అనాలో, ఏలా చెప్పాలో అర్థం కాలేదు త్యాగరాజుకు.

శకుంతల పరిస్థితీ అలాగే వున్నది. నోటమ్మట మాట రాలేదు...కొద్దిక్షణాల మౌనం తరువాత!ఆమె మొఖాన్ని చికాకు అలుముకున్నది !— అసహనంగా అటూ ఇటూ తల తిప్పింది!

మళ్ళా ఒక్కక్షణం మౌనం తరువాత, 'వెళ్దాం పదండి శకుంతలా !' అన్నాడు ముందుకు అడుగులువేస్తూ త్యాగరాజు.

శకుంతలకు అర్థమయింది !

మరుక్షణంలోనే చటుక్కున లేచి నిల్చొని, తలవంచుకొని అతడిని అనుసరించింది.

—ఆమె మొఖం నల్లగా మాడిపోయి వున్నది !

రోడ్డుదాటి పదడుగులు వేసిం తరువాత, 'కాసిని కాఫీత్రాగి వెళ్దామా ?' అన్నాడు.

'వద్దు !' ముభావంగా అన్నది శకుంతల.

ముందుకు అడుగులు వేస్తూనే, 'ఆ ఉద్యోగంలో నేను సెలక్టు అయ్యాను !' అన్నాడు.

'నాకు తెలుసు' అన్నంత నిర్లక్ష్యంగా, 'ఊఁ' అని ఊరుకున్నది.

ఇద్దరూ — ఎవరో ముక్కూ మొఖం తెలియని వ్యక్తుల్లా—ఎవరికివారు, వారి వారి ఆలోచనలను నెత్తిన రుద్దుకుంటూ నడుస్తున్నారు.

'సారీ...మీరు చేరతారా ?...నేను చెబుతాను !'

శకుంతల ఉలిక్కిపడింది.

'ఏమిటి ?!' అన్నది — ఆలోచనలను పక్కకు నెట్టుకుంటూ.

'అదే ... మీరు చేరాలనుకుంటే చెప్పండి...'

ఒక్కక్షణం గూడా ఆలస్యం చేయకుండా, 'వద్దు వద్దు ! అన్నది తల

ఊగిస్తూ.

ఇద్దరూ స్టేషన్ దగ్గరకు వచ్చి ఒకటోనెంబరు బస్సు ఎక్కారు.

త్యాగరాజు ముందువైపుగా నిల్చున్నాడు. శకుంతల ఆడవాళ్ళసీట్లో కూర్చున్నది.

త్యాగరాజే రెండు టిక్కెట్లూ కొన్నాడు.

చిక్కడపల్లి చేరేటప్పటికి పావుగంట పట్టింది.

త్యాగరాజు దిగాడు.

శకుంతలా దిగింది.

త్యాగరాజు ఆమెపక్కగా నడుస్తుండగా అతడిదృష్టి ఆమె బంగారపురంగు చేతిమీద పడింది.

మరుక్షణంలోనే కంఠాన్ని గంభీరంగా మార్చి, 'మీరు టిక్కెట్టు కొనుక్కున్నారుగదూ ?' అడిగాడు.

'ఊఁ...' అన్నది నిర్లిప్తంగా.

అతడు తన చేతివంక చూచుకున్నాడు.

అప్పటికే చేతివేళ్ళు వేళ్ళలోని రెండు టిక్కెట్లనూ కసిగా నలిపి ముక్కలు ముక్కలుగా చేస్తున్నాయి !

*　　　*　　　*

శకుంతల తనని ఎందుకో అసహ్యించుకుంటోంది ?

—త్యాగరాజు నరనరాన్ని ఆవరించి వున్న భావం అది !

ఆనేం చేశాడు ?.

ఆమె అసహ్యించుకునేటంతగా తను ఎప్పుడైనా ప్రవర్తించాడా ?

లేదు !

'లేవండి !...ఈ రోజు మీకు చిన్న పార్టీ యిస్తున్నాను !' అన్నది—

అతడు కళ్ళుమూసుకు పడుకున్నా కాళ్ళాపుతుండటం చూచి— మెళుకువతో ఉన్నాడనే ఉద్దేశ్యంతో.

మెడ వెనక్కు ఎత్తి చూచాడు.

'దేనికి ?' కంఠం ఆశ్చర్యాన్ని ప్రస్ఫుటించింది.

తన ఆలోచనలకు శకుంతల కంఠం హో కత్తెరయింది.

మరోసారి అనుకున్నాడు: 'శకుంతల తనకు అర్థం కావటం లేదు!

క్షణంలో కోపగిస్తూ, మరుక్షణంలోనే నవ్వుతూ మాట్లాడుతుంది.

'దేనికో చెప్పందే స్వీకరించరా ?' అని, అతడు తిరిగి మాట్లాడ బోయేలోగానే అడ్డుపడుతూ, 'శలవురోజుల్లో హోటల్లో యిచ్చే స్పెషల్ లాంటిదే ఇదీను అనుకోండి !' అని ఫక్కున నవ్వింది.

త్యాగరాజు దెబ్బకొట్టేలా చెప్ప బోయాడుకానీ శకుంతల అక్కడ లేదు—

ఆమె తిరిగి, చేతులో స్వీటుప్లేటుతో వచ్చేటప్పటికి ఆ వేడి తగ్గింది !

మెదలకుండా ప్లేటందుకున్నాడు.

'ఈ రోజు నా పుట్టినరోజు!' అన్నది.

—గాలికెగురుతూ, రాగిరంగులో పట్టులా మెరుస్తున్న ఆమె వత్తైన తలకట్టుకు అర్థం ఇప్పుడు స్ఫురించింది.

ఆమె చాలా సంతోషంగా కలబడింది,

—మరుక్షణంలోనే రాణి గుర్తుకు వచ్చింది !

ఆరునెలల క్రితం అత్యుత్సాహంతో జరుపుకున్న రాణి పుటినరోజు గుర్తుకు వచ్చింది !

ముఖం వివర్ణమయింది.

'ఏవిటి అలా వకాసంగా వుండి పోయారు ?'

—రాణితలంటుకొని స్నానంచేసి, కొత్త చీర కట్టుకొని అక్షింతలు చేతికిస్తూ, 'నమస్కరిస్తానన్నయ్యా!' అన్నది.

తను దీవిస్తూ అన్నాడు: 'అష్టైశ్వర్యాలతో వుంటూ వచ్చే ఈనాడు నిన్ను నేనే గకుండా నాకంటే ఆత్మీయులైన మరొకరుగూడా దీవిస్తారమ్మా!'

'ఎవరు వారు?' కళ్ళు పెద్దవి చేసి అన్నది.

'నీ భర్త!' కొంటెగా అన్నాడు.

'ఫో! అన్నయ్యా!' చెంగున అవతల గదిలోకి దూకింది.

సిగ్గుతో ఎర్రబడిన— ఆ క్షణం— రాణి ముఖం తను జన్మలో మరువలేడు.

శకుంతల పెద్దగా మళ్ళీ అన్నది: 'ఏమిటి ఆలోచిస్తున్నారు?'

తడబడ్డాడు త్యాగరాజు.

అతడి మొఖం నల్లబడింది.

'రాణి......రాణి!' అన్నాడు అసంగతంగా.

శకుంతలకు అర్థం కాలేదు.


'ఎవరు రాణి?'

—అప్పటికిగాని అతడు తన ఊహా ప్రపంచంనుండి బయటపడలేదు!

తేరుకొని కొద్దిగా సిగ్గుపడ్డాడు గూడా.

సర్దుకుంటున్నట్లుగా అటూ యిటూ కదిలి, 'తరువాత చెబుతాను!' అన్నాడు.

ఏం గురూ! చూస్తున్నావా? - అన్నట్టు నేరాసిన గేయం బహాటపడింది - తీసుకెళ్లి చదువు!



మ్మెనూరుపేకును వంటేశా కొరు కుతూ, 'నా శుభాకాంక్షలు స్వీకరించండి!' అన్నాడు.

'కృతజ్ఞురాలిని!'

'ముందుగా చెప్పలేదేం?'

'ప్రజంటేషన్ తెచ్చేవారా?' కిసుక్కున నవ్వింది.

శకుంతలలో నచ్చిన చిక్కే అది—ముఖంమీద అడిగేస్తుంది!

'ఏం తేగూడదా?'

—ఇంకా డొంక తిరుగుడు దేనికి?

'తేగూడదనేమున్నది?— నేను స్వీకరించాలే గాని!'

'మీకు అభ్యంతరమా?'

'అభ్యంతరం లేకపోవచ్చుగాని— అనవసరం! అంతే—అందుకే—అలాంటిది అనుమానించే ముందుగా చెప్పలేదు!'

శకుంతల వ్యక్తిత్వం అలాంటిది!

—మరోసారి తనలాంటిదాన్నని చెప్పకొన్నది!

కాఫీ త్రాగాడు.

స్నానంచేసి గుడ్డలు వేసుకునేటప్పటికి సాయంత్రం అయిదు గంటలయింది!

బయటకు వస్తూ, ఒక్కక్షణం సంశయించినా, 'ఈ రోజున మీ పుట్టిన రోజా వందుగవ్వారు... సరదాగా కాలక్షేపం చేద్దాం...అలా బయటకు వస్తారా?' అడిగాడు—చాలా తగ్గు స్వరంలో.

ఆమె చటుక్కున తలెత్తింది.

తీక్షణంగా అతడి ముఖంలోకి చూస్తూ, 'అమ్మాయిలను వెంటవేసుకు తిరగటం మీకు సరదా అవ్వవచ్చు...

కాని; ఆడవాళ్ళంతా మీరూహించినట్లుగావే వుంటారవి కలలు మాత్రం కనకండి ... అందుకే మీ మొగాళ్ళంటే నాకు పరమ అసహ్యం... కాస్త చనువిస్తే చాలు...' గిరుక్కున వెనక్కు తిరిగి వెళ్ళిపోయింది.

సరిగ్గా ఆ సమయంలోనే—

లోపలనుండి సన్నని రోదనస్వరం వినబడసాగింది!

అలా ఏడుస్తున్నది—ప్రకాశం తల్లి!

ఎందుకేడుస్తున్నది ఇప్పుడు?

—తను అలా ఆహ్వానించటాన్ని అనుమానించా?

—రెండు నెలల్రకితం అకస్మాత్తుగా చనిపోయిన తను కాధారమయిన పుత్రుడు ప్రకాశం గుర్తుకు వచ్చా?

లేక—

ఇంటిలో అంత దుర్ఘటన జరిగి, ఇంకా ఆ విషాద వీచికలు ఆ యింటినుండి పోకుండనే— తలంటుకొని, తీపి కొని తెచ్చుకొని తింటూ ఉల్లాసంగా తిరుగుతూ, అన్యాయకురాల్లా కనబడుతున్న కూతురు సమంతల్ని జూచా?

—తన ముందు జీవితాన్ని గురించి ఆలోచనా?

ఏమో...

త్యాగరాజు మొఖం నల్లగా మాడిపోయింది.

'తొందరపడ్డాను!' గొణుక్కుంటూ మెట్లు దిగాడు.

రోడ్డుమీదకు అయోమయంగా చూస్తూ—జరిగిన అవమానం నెత్తిమీద పడిన బరువైన బండలా అనిపించగా—భారంగా అడుగులు వేయసాగాడు!

'ఛీ! ఛీ!... సిగ్గులేకుండా ... పరాయి స్త్రీని అలా అడగటంతో ఎంతో తొందరపడ్డాను!'

ఆ క్షణంలో—ఈ ఊరు విడిచివచ్చిన తరువాత ఇన్నిరోజులకుగాను రాజేశ్వరి కళ్ళముందు కదిలింది.

మనిషి తడబడ్డాడు...

ఏదో చేయరాని అపరాధం చేసినట్లుగా కలవరపడిపోయాడు.

'ఇన్నాళ్ళూ రాజేశ్వరి ఎందుకు గుర్తుకు రాలేదు?' తనని తాను ప్రశ్నించుకున్నాడు.

మేఘమాల

—అందుకు చాలా సిగ్గుపడ్డాడు కూడా!

తను రావటం—ప్రకాశం అకాల మృత్యువు— జాలిగొలిపే ఆడది తల్లి చూపులూ—ఏటూ అర్థంగాని శకుంతల—తీక్షణంగా రాజేశ్వరిని గురించి ఆలోచించకుండా చేసినయి— అప్పుడప్పుడూ ఏో క్షణం, అరక్షణం కళ్ళముందు మెదలినా!

ఈ రోజున రాజేశ్వరికి జాబు వ్రాయాలి!

అనుకున్నదే తడవుగా వో కిళ్ళీకొట్లో ఇన్‌లాండ్ లెటర్ కొని మడిచి జేబులో పెట్టుకున్నాడు!

అప్పుడు అతను కోటీలో వున్నాడు.

చిన్నగా నడుస్తున్నాడు తలవంచుకొని.

—రాజేశ్వరి ఎంతో బాధపడుతూ వుండి వుంటుంది!

నిజంగా దానికి తానే బాధ్యుడు!

క్షమాపణలతో వెంటనే జాబు వ్రాయాలి.

పక్కగా జర్రున వెళ్ళినకారు షడన్ బ్రేక్‌లో ఆగింది.

'హలోమిస్టర్ త్యాగరాజూ!'

—తాను ఉద్యోగం చేయబోయే కంపెనీ యజమాని!

'ఆలోచించకుండా తలుపు తీసుకు ముందుసీట్లో ఎక్కి కూర్చున్నాడు:

కారు ముందుకు కదిలింది.

'ఎప్పుడు జేరుదామనుకుంటున్నారు మీరు?'

'రేపు పదిగంటలకు వద్దామను కుంటున్నాను—మంచిది కూడా అప్పుడు!'

'సరే! మంచిది...ఇప్పుడు ఎక్కడనుండి వస్తున్నారేం మీరు?'

చిన్నగా నవ్వాడు త్యాగరాజు: 'ఏమీ తోచక గాలికి తిరుగుతున్నాను!...ఇంతలో మీరు కలిశారు!' ఒక్కక్షణం ఆగి, 'ఏ పనీ లేకపోయినా పొద్దుపోవటమూ కష్టమే!' మరోసారి నవ్వాడు.

ఆయన నవ్వాడు.

'క్షమించాలి ... ఇంతవరకూ మీపేరు నాకు తెలియదు!'

'జయరాం!'

యాబిడ్స్ సెంటర్‌ను కారు దాటింది

'హైదరాబాద్‌కు కొత్తగా వచ్చారా మీరు?'

'అవునండీ!'

'అయితే చూడవల్సినవన్నీ చూశారా?'

'ఇంకా లేదండీ!'

త్యాగరాజు చిన్నగా నవ్వాడు.

'జయరాం చాలా మంచివాడిలా వున్నాడు!'— త్యాగరాజును ఆ ఆలోచన మత్తెక్కించింది

అనుకోకుండా వో స్త్రీ ఏడుస్తున్న శబ్దం వినపడింది. ఎంతోసేపటినుండి దుఃఖిస్తున్నట్లున్న ఆమెకు 'ఎక్కి'వచ్చి పెద్దగా శబ్దమయింది...

ముందు కూర్చున్న ఇద్దరూ ఉలిక్కిపడి ఒక్కసారిగా వెనక్కు తిరిగారు.

—వో స్త్రీ మొఖంనిండా గుడ్డ కప్పుకొని కుళ్ళికుళ్ళి ఏడుస్తోంది.

'ఏమిటది? ఎందుకు ఏడుస్తున్నావు?' ఆదుర్దాగా అడిగాడు జయరాం.

ఆ స్త్రీ మెడ మ్రోత అయ్యేలా తల ప్రక్కకు తిప్పింది.

అలా తిప్పటంలో మొఖంమీదగా కప్పుకున్న గచ్చకాయరంగు టెర్లిన్ చీర కొద్దిగా పక్కకు తొలిగింది ఒక్కక్షణం!

ఆ ఒక్కక్షణంలోనే త్యాగరాజు నెత్తిన పిడుగుపడింది!

అతడికి వళ్ళంతా చెమటలు పట్టేసింది.

—ప్రపంచమంతా గిర్రున తిరుగుతున్నట్లనిపించింది.

'జయరాంగారూ! కారు ఆపండి నేను దిగుతాను!' అన్నాడు త్యాగరాజు—మరేం చేయాలో తోచక!

జయరాం అయోమయంగా కారు పక్కకు తీసి ఆపి వింతగా వారిద్దరివంకా చూస్తూ వుండిపోయాడు.

త్యాగరాజు దిగులుకుపోయిన మొఖంతో కారు దిగిపెద్ద పెద్ద అంగలువేయసాగాడు.

—అలా అతడు కారు దిగుతున్నప్పుడు లోపల వెనుకగావున్న ఆ స్త్రీ ఏడుపు మరింత పెద్దదయింది...

త్యాగరాజు మరో ప్రపంచంలో నడుస్తున్నాడు!...

—రాణి ఇక్కడెలా వున్నది?

(ఇంకా ఉంది)

వారఫలం

6-2-1970 శుక్రవారం మొదలు 12-2-1970 గురువారం వరకు

మేషం : వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో అధికవ్యయం జరుగుతుంది. మీ వాలాకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. వారం ఆఖరులో ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం : అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. స్థిరాస్థి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. సాహసముతోకూడిన వ్యవహారాలు లాభించ గలవు. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. వారం ఆఖరులో ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. పుణ్యకార్యాలుచేస్తారు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మిథునం : వృత్తివ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. సాహిత్యకళారంగాల్లోఖ్యాతిలభిస్తుంది. నూతన వ్యవహారాలు బాగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.ఆర్థికవ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సంతానానికిసౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతోష కరమైన వార్తలను వింటారు.

కర్కాటకం : నమ్మనవారివల్ల యిబ్బందులకు గురి కాగలరు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలోవృత్తిలో అనుకూల వార్తలను వింటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి.

స్త్రీలకు —కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

సింహం: వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. పోటీవారిలో గౌరవం బాగాఉంటుంది వారం మధ్యలో ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో తిరిగి అన్నివ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది.

కన్య : ఏవ్యవహారంలోను యితరులమీద ఆధారపడడం తగదు. ఆడంబరం కోసం వ్యయంచేస్తారు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. వారం ఆఖరులో ఆందోళన కలుగుతుంది. వ్యాపారంలో శ్రమకు గురి కాగరు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

తుల : వృత్తివ్యాపారాల్లో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలుఅనుకూలంగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. వ్యాపారంలో పోటీవారితో పోటీ పెరుగుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. పోటీ వారితో వాద ప్రతివాదాలు తగవు.

వృశ్చికం ఇతరులనిమిత్తం చేసే ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. వారం ఆఖరులో మీరు అనుకోనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును.

స్త్రీలకు—పుణ్యకార్యాలు చేస్తారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

ధనుస్సు వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. రాజకీయవ్యవహారాలు బాగా ఉంటాయి పోటీ వారిలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్థివ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వారం ఆఖరులో వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించ గలరు.

మకరం : అన్ని వ్యవహారాల్లోను మీ శ్రమకు తగిన ఫలితం లభించ గలదు. రావలసినడబ్బుసమయానికి అందుతుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. ప్రయాణాలోచన చేస్తారు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలనువింటారు.


కుంభం: మీ చాకచక్యమే అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించ గలదు. పోటీవారిలోగౌరవం లభిస్తుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో మీకృషి రాణిస్తుంది. భాగస్వాములతో కలసి చేసేవ్యాపారాలు బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించ గలవు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం : కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి రాగలదు.


స్త్రీలకు— అధిక వ్యయం జరుగుతుంది. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి.

—మహేష్



అద్దెబ్రతుకు

గొల్లపూడి మారుతీరావు



ఏ రిక్షావాడినా విశాఖపట్నం పెద్ద యిల్లు'

నవ్వుడు కురుపాం మార్కెట్ పక్క చింను నడుస్తూపోతూంటే కుడిచేతివేపు రామమందిరం కనిపిస్తుంది. దాని పక్క పందువేపు దృష్టి మళ్లిస్తే (మీరు తిరగక్కరలేదు) ఓ పెంకుటిల్లు కనిపిస్తుంది. అదే — అదే రామనాథంగారి

రామనాథంగారు ఈ లోకంలోకి వచ్చి ఏభై ఆరు సంవత్సరాలూ, తాలూకా ఆఫీసులో గుమాస్తాగా కుదురుకుని ముప్పై అయిదు సంవత్సరాలూ, ఉద్యోగంనుంచి రిటైరయి పదినెలలూ, ఆయిల్లుకొని ఆరునెలలూ, అమ్మేసి వారంరోజులూ అయింది.

రామనాథంగారు యిల్లు కొంటున్న రోజునే అమ్మేస్తారని నాకు ఎందుకో నమ్మకం కలిగింది. మొహమాట పడకుండా ఆయనతో ఆ మాట చెప్పాను. కాని వినలేదు. 'నీ మొహం! అపశకునం మాటలూ నువ్వూ!' అన్నారు. నాకు అలాంటి నమ్మకం ఎందుకు కలిగిందంటారా ?—రామనాథంగారు మంచివారు కనక. ఆయన మంచివాడేనని చిరిగిపోయిన ఆయన పాతకోటూ, కేవలం పసుపుతాడుతో పార్వతి దేవిలా వున్న ముసిలిభార్యా, పెళ్లయిన పెద్దకూతురూ, పెళ్లిఅయి ముండమోసిన రెండో కూతురు, ఇంక పెళ్లికాదని రూఢయిపోయి చదువుకొన్న నాలుగో కూతురు, చనిపోయిన ఆయన పెద్దకొడుకు చెప్తారు. నిజాయితీ, నిక్కచ్చితనంతో అతను ఉద్యోగంలో ఎందరికో శత్రువయాడు.

మొదట్నుంచీ-అంటే రామనాథంగారు తల్లికడుపున పడినప్పట్నుంచీ— ఆయన అద్దెయింట్లోనే వుంటున్నారు. అద్దె కొంపలో ఓ తల్లి కడుపునపడి, ఆసుపత్రిలోని అద్దె మంచంమీద పుట్టి, అద్దెకొంపలో పెరిగి, పిల్లల్నికని వాళ్లకి పెళ్లిళ్లు చేశాడు.

ఏభై ఆరేళ్ల జీవితంలో—పోయినవీ, వచ్చిపోయినవీ కోరికలు పోగా — మిగిలిపోయింది ఒకటుంది—తనదంటూ చెప్పుకునే యింట్లో బ్రతకడం. అదిన్నాళ్లూ ఎలాగూ సాధ్యంకాలేదు కనక—యిప్పుడా కోరికను కాస్త సవరించారు—తనదంటూ చెప్పుకొనే యింట్లో కన్నుమూస్తే చాలునని. మంచివాళ్లకి — ముఖ్యంగా రామనాథంగారి లాంటి వాళ్లకి — యివి చాలా గడ్డుకోరికలు, సాహసోపేతమయిన కోరికలూను.

రిటైరయాక వచ్చిన నాలుగురాళ్లూ పట్టుకు నాదగ్గిరికి సలహాకి వచ్చినప్పుడు—'మీకు యిల్లెందుకు మేష్టారూ! హాయిగా ఏ పాతికం రూపాయిలిచ్చినా మీ రెండు పెద్ద ప్రాణాలూ బ్రతికేయవచ్చు' అన్నాను. ఆయన మనస్సు ఆ మాటలకి కలుక్కుమంది. ముసలి కళ్లలో ఏ మూలో

నీళ్ళు కదిలినట్టనిపించింది — అయితే ఆ ఆలోచనమీద ఒత్తిడి చెయ్యలేదు. ఆ వచ్చిన డబ్బుతో ఓ కొంప కొనుక్కుని అందులో పడివుండాలని పట్టుబట్టారు రామనాథం గారు. జీవితం యిచ్చిన కష్టాలతోపాటు, యింటి యజమానులు తెచ్చిన నష్టాలను కలబోసుకుని ఆయన యిన్నాళ్ళూ బతికారు — ఇన్నాళ్ళకి కాస్త స్వేచ్ఛగా, సుఖంగా బతకాలని ఆ ముసలి ప్రాణం కలలు కంటోంది.

తంటాలు పడిపడి—యిందాక నే చెప్పిన యిల్లు బేరాని క్కుదుర్చుకున్నారు. ధర ఎంతయితే ఏం? చేతికిచ్చిన డబ్బు దాదాపు అయిపోయింది — మనస్సుకి కావలసినంత తృప్తి మిగిలింది. పూర్ణకుంభం పట్టుకుని ఆ ముసలిదంపతులు ఆ పాత యింట్లో గృహప్రవేశం చేస్తుంటే, కూతుళ్ళు దేవుడి పటాలను గోడలకి తగిలిస్తూ సంబరపడుతూంటే నాకు కళ్ళ నీళ్ళు వచ్చాయి. భేష్! ముసలాడు యిన్నాళ్ళకి నిజంగా నే ఓ మంచిపని చేశాడని సంబర పడ్డాను.

తర్వాత ఓ నెలరోజులపాటు ఆ కుటుంబానికి తీరిక లేదు. యింటి ముందు ఉన్న కాస్త ఆవరణలో ముసలాయన పారా, గునపం పట్టుకొని గొప్పులు తవ్వుతూంటే ఆడపిల్లలు అన్ని రకాల పిచ్చిమొక్కలూ తీసేశారు. బంతి చెట్లూ, చేమంతులూ, జాజి, మరువం, దవనం దగ్గర్నుంచి కొలిమిర బచ్చలి వరకూ వేసేశారు.— ఇంటిముందు ఆవరణ మూడోతరగతి ప్యాసెంజిరు రైలుపెట్టెలాగ తయారయింది. వేసిన మొక్కల్లో చాల బ్రతకలేదు కాని, వేసిన వాళ్ళ ముఖాలు నవనవలాడుతూ వికసించాయి. తనదంటూ చెప్పుకొనే పిడెగజాల స్థలముండే మానవుడికి ఎంత మన్నన !— అనిపించింది.

ఆ యింట్లో అయిదు గదులున్నాయి. వెనకవేపు చిన్న వంటగది. ఒకమూల రేకులు పరిచిన స్నానాలగది—పెద్ద నుయ్యి వున్నాయి. మొత్తానికి—మరీ పెద్దది కాకపోయినా యిమ్మైగా వున్నయిల్లే... స్వేచ్ఛగా ఆ యింట్లో ఉన్న నలుగురూ నాలుగు మూలల్లో పడుకొన్నా మరోగది మిగిలిపోతుంది — ఇంటిముందు పెద్ద జామిచెట్టు.

నెలరోజులు తిరగాకా—ఓ రోజు కూరల బజారులో తటస్థపడ్డారు రామనాథంగారు —చాలా హడావిడి పడుతున్నారు. కూరల బజారులోనే సగంరోజు గడపేసే ఆయన ఆ రోజు కాలు నిలపకుండా పరుగు లెత్తడం ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆపి పలకరిస్తే — రెండు మాటలు చెప్పి, 'వస్తానురా కొత్త వెరైటీ గులాబి మొక్క బెంగుళూరునుంచి సంపాదించుకు వచ్చాను. ఎండ వచ్చేలోగా దానికి తడిక అడ్డు కట్టాలి' అని బయలుదేరారు. ఆశ్చర్యపోతూ ఆయన్ని చూశాను. మరి పది సంవత్సరాలు చిన్నవాడిలాగ కనిపించారు. చాలా హాయిగా, హామీ పొందిన జీవితాన్ని గడుపుతున్న వాడిలాగ కనిపించారు.

వెళ్తున్నవాడల్లా ఒక్కక్షణం ఆగి — అంతయిల్లు మాకు మరీ ఎక్కువయి పోయిందిరా. ఒకభాగం ఎవరికయినా అద్దెకివ్వాలని అనుకుంటున్నాను.' అన్నారు. నేను దిమ్మెరపోయాను.

'మేష్టారూ — అద్దెయింటి యజమానుల బారినుంచి తప్పించుకోవడానికి మీరు యిల్లు కొన్నారు. ఇప్పుడు మీరు యింటి యజమాని కావాలనుకొంటున్నారా?— ఏందుకా బాధ?' అన్నారు.

'నీకు తెలీదురా — పెన్షన్ డబ్బులు అయిపోయాయి. రోజు గడవాలంటే — కొంచెమైనా చేతిలో పైకం వుండాలి కద—నేను అద్దెకి యిచ్చేది అవసరం కొద్దీ కాని — లాభాలకి కాదు' అన్నారు.

ఉద్దేశం మంచిదే — ఆయన చెప్పిన కారణమూ మంచిదే. కాదనలేకపోయాను.

ఒకరోజు యింటికి వెళ్ళాను — అద్దెకివ్వదలచిన భాగానికి అన్నిసౌకర్యాలూ అప్పుడే చేసిపెంచారు రామనాథంగారు — వెనక తడికలో చిన్న బాత్‌రూం ఏర్పాటు చేశారు —ముందువేపు — వసారాలో చిన్న భాగం అద్దెవాళ్ళకి వేరుగా అమర్చారు— అంతే కాదు. ముందు వేసిన పూల మొక్కల్లో అద్దెవాళ్ళభాగంలో పువ్వులన్నీ వాళ్ళే ఉపయోగించుకో వచ్చునని చెప్పారు. ఆ పక్కన ఒక సన్నజాజి పందిరి — మరువం — డిసెంబరు పువ్వులూ అద్దెవాళ్ళ వాటాకి వచ్చాయి. ఇంత సుఖాన్ని కి యజమాని ఏమి రుస్తాడు? వీధిలో కొళాయి — పక్కనే బజారు, అటుపక్క ఆసుపత్రి—పోస్టాఫీసు — అన్నీ ఉన్నాయి— రెండుగదులూ—వంటిల్లూ—బాత్‌రూంకి ఆ ప్రాంతంలో కనీసం ఎనభై ఇస్తాడు ఎవరన్నా—'ఎనభై చెప్పండి' అన్నాను.

అంతే మాష్టారికి ఛర్రున కోపం వచ్చింది.

'నేనేం వడ్డీ వ్యాపారస్థుడి ననుకొన్నావా? — దగుల్బాజీ ననుకున్నావా?' అన్నారు.

అర్థంకాక తెల్లబోయాను.

'ఈ యింటిలో వ్యాపారం చేసి— వేయి గడించి మేడలు కట్టాలని కాదు బాబూ ఎవరయినా చిన్నసంసారం ఉన్నవాళ్ళకి— 40 కి యిస్తానంతే. ఒక్క పైసా ఎక్కువైనా పుచ్చుకోను.' అన్నారు ఖండీగా.

'కాని యీ యింటికి సుళువుగా ఎనభై వస్తుంది' అన్నారు.

'నకర్లేదు. అద్దెవాళ్ళు డబ్బు యిచ్చుకోడానికి పడే బాధ నాకు తెలుసు. వాళ్ళని కష్టపెట్టి నేనేం బాగుపడతాను' అన్నారు.

'కాని ఈమాత్రం యింటికి—కష్టపడకుండానే సుళువుగానే యిస్తారు.' అని నచ్చచెప్పబోయాను.

కాని మేష్టారు వినలేదు. 40 ఏళ్ళ అద్దె జీవితం అతనిమనస్సుమీద భయంకరమయిన ముద్ర వేసింది. — ఆ పీడన ఎంత దారుణమయినదో ఆయనకి తెలుసు. దాన్ని మరొకరి జీవితంలో— కనీసం తనద్వారా ప్రవేశపెట్టడం రామనాథంగారికి యిష్టంలేదని గ్రహించాను. పైపెచ్చు ఆయన మంచివాడు—మంచివాడి సదుద్దేశాన్ని—దుర్మార్గుడి దురుద్దేశాన్ని మార్చడం కష్టం.

ఆ యింట్లో అద్దెకి ఎవరో ఒకరు దిగిపోతారన్న నమ్మకం కలిగింది. చెప్పేదేమి! నాకే అక్కడ ఉండాలని మనస్సు పీకింది. అలాంటి యిల్లు ఎవరు కాదంటారు? అవన్నీ అటువంటి మంచివాడి పంచన!

కాని ఆశ్చర్య మేమిటంటే —రెండు నెలలు గడిచినా ఎవరూ ఆ యింట్లో దిగడానికి యిష్టపడలేదు. ఏంతోమంది

అద్దెబ్రతుకు

వచ్చి చూసి పోతున్నారట. ఈ విషయం తెలిసి నేను నిర్ఘాంతపోయాను. ఎవరూ ఎందుకు దిగలేదో అర్థంకాక తికమక పడ్డాను. చివరికి అర్థమయాక నివ్వెర పోయాను.

అచిరకాలంలో ఆ యింటి గురించి— ఆ యింటి యజమానిగురించి పదిరకాలుగా చెప్పుకోవడం విన్నాను.

మేష్టారినడిగితే కొన్ని అంశాలు తెలిశాయి. వచ్చినవాళ్లకి అన్నీ నచ్చుతున్నాయట. అద్దె దగ్గరికి వచ్చేసరికి ఆశ్చర్యపోతున్నారట—సాధారణంగా జరుగుతున్న సంభాషణ యిది.

'అద్దెంత సార్?'

'నలభై'.

'ఏమిటీ ఉత్త నలభైయ్యా?'

'నలభయ్యే'

ఇంతమంచి యింటికి నలభైయేనా?'

అక్కడినుంచీ వరసగా ప్రశ్నలు— 'ఇంతకుముందు ఎవరుండేవారు?'

'వాళ్లెందుకు ఖాళీ చేశారు?'

'అసలు ఇంత యిల్లు అమ్మకానికి ఎందుకొచ్చింది?'

'నలభైయేనా? నేను సరిగా వినలేదా?' యిలాంటి ప్రశ్నలు చాలామందినుంచి వచ్చాయి.

అద్దె తక్కువకావడం అందరిలో ఆశ్చర్యాన్ని మాత్రమే కలిగిస్తే విచారం లేదు. కాని రకరకాల అనుమానాలనీ, ఆలోచనల్ని రేకెత్తించింది. ఇంట్లో ఏదో లొసుగు లేకపోతే అంతమంచి యింటికి నలభై ఏ అద్దె ఎందుకివ్వాలి? — అని ప్రతివాడి అనుమానం. ఆ యింటిగురించి రకరకాల విషయాలు అద్దెవాళ్లు చెప్పుకోవడం విన్నాను.

అసలు ఆ యిల్లు సమాధుల మీద కట్టారట—అది అచ్చిరాని యిల్లట — అక్కడ ఉంటున్న ఒక యిల్లాలు — ముందుగదిలో ఉరిపోసుకు చచ్చిందట— ఆ యింటి చెట్టుమీద దెయ్యం ఉందట— అది అసలు దెయ్యాల కొంపేనట!— యిలా చెప్పుకున్నారు!

అంతవరకూ అయితే ఫరవాలేదు — 'అతని కూతుళ్లకి పెళ్లి కాలేదు—ఆ విషయం తెలుసా! అదీ అసలు కారణం!' అని కొందరు అనుకొని ముసిముసి నవ్వులు నవ్వుకొన్నారు. మూడో అమ్మాయికి పెళ్లికాకుండా ఉండిపోవడానికీ — ఈ యింటికికూడా ఏదో సంబంధం వుందని కూడా అన్నారు కొందరు వ్యక్తులు. 'ముసలాడు మెత్తగా కనిపిస్తాడు కాని యింట్లోకి రానిచ్చి — కోర్టులకి ఎగాడ్చి ఏడిపించే రకం — లేకపోతే అంతయిల్లు ఎలా కొనగలిగాడంటారు?' అని మీ మాంసలు లేవదీసి తృప్తిపడ్డారు. వాటిని మాష్టారు ఎలా భరించారో తెలీదు. కాని, ఆయన్ని మొదట్నుంచీ తెలిసిన నాకు ఆ మాటలు విన్నాక మనస్సు కలచివేసి నట్టయింది. ఆయన యిప్పుడిక చెయ్యగలిగేదీ ఏమీ లేదు. ఈ వాటా ఖరీదు 40 రూపాయలే!

ఇంటికోసం వెదికేవాళ్లు 'బజారు పక్కసందులో 40 రూపాయల యిల్లు చూశారా?' అని నవ్వుకోవడం విన్నాను. ఎవరేనా యిల్లు కావాలంటే 'బజారు సందులో 40 రూపాయల యింటికి మాత్రం పోకండేం?' అనడం విన్నాను.

'అమ్మో—ఆ విషయం ముందే హెచ్చరించారులెండి మిత్రులు,' అని చిరునవ్వుతో జవాబు రావడమూ గ్రహించాను.

ఆ యిల్లు ప్రజలకు ఒక జోక్ అయిపోయింది. ఎవరేనా తక్కువ అద్దెకు యిల్లు సంపాదిస్తే — 'రామనాథం గారి యిల్లు లాంటిదేనా బాబూ!' అని నవ్వుకోవడం విన్నాను.

తర్వాత ఓ రోజు ఉదయం మేష్టారుగారు పనికట్టుకొని మా యింటికి వచ్చారు ... ఆయన్ని చూసి నిర్ఘాంతపోయాను. మరో పదేళ్లు ముసలివాడయిపోయినట్టు కనిపించారు.

'మేష్టారూ!' అన్నాను.

'చాలా పెద్దయిబ్బందిలో పడిపోయాన్రా బాబూ. నువ్వే నన్ను రక్షించాలి.' అని నా రెండుచేతులూ పట్టుకున్నారు—

ఏమిటని అడగలేదు—అది వినడానికీ, చెప్పడానికీ చాలా బాధకరమయిన విషయం అని తెలిసి.

'ఇల్లు అమ్మించి పెట్టాలి. ఎంత త్వరగా అమ్మేస్తే అంత సుఖపడతాము'

అన్నారు ఆయన. ఆ క్షణంలో ఆయన ముఖంలో బాధచూసి కళ్లనీళ్లు వచ్చాయి.

ఇప్పుడిక ఆ యిల్లు అమ్మడం ఎంత కష్టమో నాకు తెలుసు. అయినా ఆ

అద్దెబ్రతుకు

విషయం ఆయనకు వివరించలేదు. 'అలాగ చూద్దాం.' అనేశాను.

అన్నంత సులువుగా విషయం పరిష్కారం కాలేదు.

కాని రెండు నెలలపాటు నానా యిబ్బందులుపడి—బ్రోకర్‌కి యివ్వాలసిన దాని కంటె ఎక్కువ కమీషన్ యిచ్చి—ఎవరో పై వూరు పార్టీకి అమ్మకం చేసేశాం. మాష్టారుగారు యిల్లు ఖాళీ చేస్తున్నప్పుడు నేనూ దగ్గర ఉన్నాను.

ఇంటిని వదిలించుకుంటున్నందుకు ఆయన మనస్సులో ఎక్కడో తృప్తి ఉన్నదేమో తెలీదుకాని—ఆ కోరికను యింత క్రూరంగా త్రుంచి వేస్తున్నందుకు ఆయన ముఖంలో దుఃఖం గుర్తుపట్టగలిగాను. పిల్లలు—తాము స్వయంగా వేసి పెంచిన పూలమొక్కల్ని దిగులుగా చూస్తూ గుమ్మం దాటారు.

మాష్టారుకి ఆ వయస్సులో—ముఖ్యంగా ఆయన నమ్మకాలమీద—తగలవలసిన దెబ్బ కాదది. దానికి పూర్తిగా నలిగిపోయారాయన. మనిషి బాగా కృంగిపోయారు.

పాత ఉత్సాహంకూడా ఆయనలో పోయింది.

ఈ బాధాకులిత ప్రపంచంలో మేష్టారు రూపంలో ఎదురయిన మంచితనాన్ని ఎవరూ నమ్మలేక పోయారు. మంచితనానికి ఫేస్‌వేల్యూ చెడింది. ఆఖరికి మేష్టారి వ్యక్తిత్వంమీద, ఆయనమీద ఆ ప్రభావం పడింది. ఆయన జీవితమూ శిథిలమయింది.

ఒక చిన్న యిల్లు ముప్ఫై రూపాయలకి అద్దెకు [illegible] దిగారు. మళ్లీ అద్దె జీవితం ప్రారంభమయింది. [illegible] న్యాయంగా కొన్నాళ్ళు హాయిగా ఊపిరి పీల్చుకు—ఆ పీడకలని మరచిపోయి, అద్దె కొంపలో విశ్రాంతి తీసుకోవలసిన పరిస్థితి అది.

అయితే మేష్టారు విశ్రాంతి తీసుకొన్నారు. మరి కొద్దిరోజుల్లోనే—అద్దె కొంపలో ఆయన శాశ్వతంగా విశ్రాంతి తీసుకున్నారు. ●

విద్యార్థులలో ఆత్మహత్యలు

ఇటీవల ప్రపంచంలో విద్యార్థి ఉద్యమాలు బాగా ప్రసిద్ధి పొందాయి. రాజకీయాలు వ్యక్తిగత సమస్యల ప్రాముఖ్యతని తగ్గించాయి కాని, చాలా దేశాలలో విద్యార్థులలో ఆత్మహత్యలు ఎక్కువ అవుతున్నాయి. పశ్చిమజర్మనీలో జరిగిన ఒక పరిశీలన ఫలితాలు కొన్ని ఈ కింద ఇవ్వబడుతున్నాయి.

పశ్చిమజర్మనీలో ప్రేమ పెద్ద సమస్య

పశ్చిమజర్మనీలో ప్రతి సంవత్సరం 110—120 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటారని 44000 కేసుల ఫైళ్లని పరిశీలించిన ఎబర్‌హార్డ్ ఉంగర్ హపుసిన్ అనే ఉపాధ్యాయుడు అంచనా వేశాడు. మామూలు జనాభాలోకన్నా విద్యార్థి వర్గంలో ఆత్మహత్యలు ఎక్కువ. ఆడవారికి సంబంధించిన లెక్కలు విడిగా చూస్తే విద్యార్థినులలో మామూలు వనితలకన్నా ఆత్మహత్యలు రెండు రెట్లు అధికం.

'ఆశలు, ఆశయాలు ఎక్కువ అయినప్పుడు మానసికాందోళన అధికం అయ్యే అవకాశాలు ఎక్కువ' అంటాడు ఫిలిప్‌లెర్స్ అనే ఒక జర్మన్ మనశ్శాస్త్రజ్ఞుడు.

అంతే కాదు—ఎందరో యువతి యువకులు జీవితంలో ఎదుర్కొనే బాధ్యతలని తలుచుకుని భయపడి వాటిని తప్పించుకునేందుకు విశ్వవిద్యాలయాలలో చేరుతారని ఆయన, మరికొందరూ అంటున్నారు.

ఇక ఆత్మహత్యలకి దారితీసే సమస్యలని పరిశీలిస్తే మగవారిలో 30 శాతం, ఆడవారిలో 61 శాతం ప్రేమలో కలిగిన మానసికాఘాతాకిల తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిసిందిట.

ఎందరో వనితలు మగవారితో పోటీ పడినప్పుడు తమ శారీరిక కష్టాల భయంతో నెగ్గటానికి ప్రయత్నించి తర్వాత దీనివల్ల పశ్చాత్తాపానికి లోనవుతారని పరిశోధకులు అంటారు.

బుద్ధిపూర్వకంగా కొన్ని సిద్ధాంతాలని కాదన్నప్పటికీ మత ప్రభావాన్ని తొలగించటం కష్టం అంటారు ఇది వివాహాలలో వచ్చే అలజడులలో బాగా గమనించ తగ్గదిట.

విద్యార్థులలో 28—29 వయస్సు కలవారిలో ఆత్మహత్యలు అత్యధికం అని పరిశోధనలు తెలుపుతున్నాయి.

పరీక్షలలో తప్పటంవల్ల ఆత్మహత్య చేసుకునేవారిలో మగవారు అధికం. దీని కొక చిత్రమయిన కారణం ఉంది; పరీక్షలలో తప్పిన ఆడవారు వివాహంలో, మాతృత్వంలో మునిగి సరిపెట్టుకొనడం చేత వారి పరిస్థితి మెరుగుగా ఉంటుందట.

విద్యార్థులలో 40 శాతం సాంఘికంగా 'పై' తరగతులవారుట, ఆత్మహత్యా ప్రయత్నం చేసేవారిలో 49 శాతం ఈ తరగతులవారేట, ఈ ప్రయత్నంలో విఫలులయ్యేవారు 57 శాతంట; అంటే, ఈ తరగతులవారిలో ఎందరో గొప్పకోసమే కళాశాలలకి వెడ్తారన్నమాట (ఉంగర్ హపుసెన్ ప్రకారం.) విశ్వవిద్యాలయాల అధికారులు ఈ సమస్యలని మరింత శ్రద్ధగా పరిశీలించాలని ఉంగర్ హపుసెన్ అంటాడు.

—జార్జ్ ఎం.బీ (పోవఫి)

ప్రశ్నలు

...కె. రామలక్ష్మి...

ఎస్. వి. అంగంగుంట్ల

రామలక్ష్మిగారూ మీరు ఏ ప్రశ్న అడిగినా డొంక తిరుగుడుగా సమాధానాలు యిస్తారెందుకనీ?

ఆడదాన్నికదా! అందుకని.

ఎ. ఎస్. వెంకటగిరి

మీరు లక్షణంగా జడ ముడివేసుకోక ఆ బాబ్డ్ హేర్ ఏమిటి? అలా ఉండడం హైందవ నాగరికతకు విరుద్ధం కాదా?

ఎవరి జుట్టో పెట్టి ఎందుకు వేసుకోవడం? అయినా చేసే పనిమీద ధ్యాస లేకుండా జడలోని నవరం మీద ధ్యాస కేంద్రీకరించి తిరగలేను నేను. అదీ సంగతి. ఇక హైందవ నాగరికత జడముడి లోనూ గాజులూ బొట్టులోనూ బట్ట కట్టులోనూ మాత్రమే ఉందని నేను అనుకోను. అది మన ప్రవర్తనలో, ఉండాలి. సాటి మనిషిని మనం చూసే పద్ధతిలో ఉండాలి. మనం పుట్టి పెరిగిన నాగరికత మనచుట్టూ వెన్నెలు పరచుకుని ఉండాలేగాని మెడలో గుదిబండ కాకూడదని నా నమ్మకం.

ఎస్. వి. ఆర్, ఉరవకొండ

ఈ రోజుల్లో ఎవర్ని కదిపినా సెక్సు ప్రేమ స్త్రీ వీటిని గురించే కాన్సెన్ట్రేట్ చేస్తున్నారు. కారణమేమిటి?

మరి మీరేం అడుగుతున్నారో అంటర్పి. దాన్ని పట్టికదా కదిపిన ఆ మనిషి చెప్పేది!

కె. వి. ఆర్, కావలి

మన శక్తినెవరూ నమ్మరెందుకు?

మనం మనని చేయకల్గినదాన్ని పట్టి అంచనా వేసుకుంటాం. పైవాళ్లు మనం చేసిన దాన్నిపట్టి అంచనా వేస్తారు, అంచేత.

జె. ఎస్. బి, ద్రోణాదలం

కుటుంబపు పరువుప్రతిష్ఠలు నిలుపుకోవానికి యత్నించే తల్లిదండ్రులు లోకాన్ని అర్థం చేసుకునే వయస్సులో ఉన్న పిల్లలకు బలియమైన కట్టుదిట్టాలు పెడితే అపుడు పిల్లలు చెడిపోతారా? బాగుపడతారా?

లోకాన్ని అర్థం చేసుకోదగిన వయస్సున పిల్లలకి పరువుప్రతిష్ఠలు నిలిపే వలసిన బాధ్యతన్న అర్థం అయేలా చెప్తే చాలు. బలియమైన కట్టుదిట్టాలు ఎప్పుడూ 'ఎదురు తిరుగు' అని రెచ్చ కొడుతాయి. తప్పదు. ఇది తల్లిదండ్రులు కూడా అవగాహన చేసుకోవాలి.

టి. కె. పర్లాకిమిడి

నా స్నేహితుడు ఈమధ్య రహస్యంగా గుళ్లో పెళ్లి చేసుకున్నాడు...నన్ను పిలవ లేదు. ఇదేమైనా బాగుందా?

ఆ ప్రబుద్ధుడు రహస్యంగా గుళ్లో పెళ్లి చేసుకోవడం బాగుందా ఏమిటి?!

యస్. వి. ఆర్. జె. కొల్లాపూరు

క్రమశిక్షణా? కొట్టుకు తినడమా? అన్న మీ వ్యాసం చదివాను. చాలా బాగుంది. ఇటువంటి చక్కని చిన్న వ్యాసాలు ప్రబోధించేవి మీ కలంనుండి ఆశించుచున్నాను.

మీరు వచ్చినందుకు కృతజ్ఞురాలను. ప్రబోధిస్తున్నాం అంటూ రాస్తే ఎవరూ లెక్కచెయ్యరు. అదే చిన్న వ్యంగ్యంతో వేళాకోళంతో, ఎవరినీ ఎత్తిపొడవకుండా చెప్తే చెప్పినట్టు అసలు స్థితి చెప్తే చాలామందికి నచ్చుతుంది.

సి హెచ్. ఎల్. పి. పెద్దపల్లి

వంటిమీద దెబ్బపడితేగాని చదువుకొని ఏ పనికాని చెయ్యరు. మీ వ్యాసం 'క్రమశిక్షణా కొట్టుకుతినడమా' చదివాక దెబ్బలు కొట్టకుండా చదివిద్దామంటే సాధ్యం కావడంలేదు. మొదటినుంచి భయంతో ఉంటారన్న ఉద్దేశ్యంతో దెబ్బలు అలవాటు చేశాను. ఏం చెయ్యాలి?

అలవాటయిన ఏ పనైనా బాధ అనిపించదు. అలాగే పిల్లలకి దెబ్బలు కూడా. 'ఆ ఏం చేస్తుంది—కొడుతుంది అంతేగా' అని పిల్లలు వాళ్లలో వాళ్లు చెప్పుకోవడం ఎప్పుడూ వినలేదా? భయపెట్టడం కాదు ముఖ్యం— వారికి మనమాటమీద గురి ఏర్పడడం. మొదట్లో మీ కోర్కెకి, సహనశక్తికి పరిస్థితి అయినా పిల్లలకి అదే తెలుస్తుంది— కొట్టడం తగ్గించి క్రమేణా మానేయండి. అంత అత్యవసర పరిస్థితి ఏర్పడితే అప్పుడో దెబ్బ వెయ్యడం తప్పు కాదు. కాని కొందరు కూర్చున్నా నించున్నా కొడతారు, తిడతారు. ఇలాంటి వారికి వారి రూల్సు వారికే తెలియవేమో అనిపిస్తుంది.

డి హెచ్. ఎన్. పిఠాపురం

మీ రెందుకు రాస్తారు?

అలవాటుచేత!

హెచ్. పి. బళ్లారి

నా కొక స్త్రీని ప్రేమించాలని ఉంది.

వెళ్ళి సప్త సముద్రాల ఆవల ఉన్నాట్ట— బేతాళ మాంత్రికుడని ఒకరు.... వెళ్ళి అతన్ని కలుసుకో!!

ఎమ్. ఎస్. చీరాల

అక్కయ్యా, స్త్రీ అడుగడుగునా అవమానింపబడుతూ ఏది చేయబోయినా తప్పులెంచుతూ పదేపదే చిన్నబుచ్చడంతో ఆమె అంతరంగంలో ఎలా ఫీలవుతుంది?

అది అనుభవిస్తే గాని తెలియని విషయం చెప్పలా?

ఎస్. పి. హైదరాబాదు

ఎవరో పొరుగున స్త్రీ శీలంయొక్క పరీక్షకు హాస్పిన ప్రశ్న చదువుతూంటే ఒళ్ళు మండింది. ఈ పవిత్ర భారతావనిలో దౌర్భాగ్య స్త్రీగా జన్మించడం కన్నా పాపం మేలనిపిస్తుంది.

పొరపాటు. ఇటువంటి వ్యక్తులు కూడా ఉంటారన్న సంగతి తెలియడం మంచిదను దాదం.

సంగం శ్రీ, ఎల్లబయాయపల్లె

రచయిత్రిగా మీరు జీవితంలో సాధించినది చెప్పుకున్నది ఏమిటి?

సాధించినదేం లేదుగాని— నోటి కొచ్చినమాట అన్నాం అనడం చేతికొచ్చినది అన్నాం రాయడం— చేయతగినది కాదని మాత్రం నేర్చుకొన్నాను.

జి. పి ఆర్, అమరావతి

గెలవలేమన్న భయంతో ముందుకు రాలేకపోతున్నాను...

బాగుంది. గెలుపుకోసం ఎవరూ చూడని వాడు పోటీకి వస్తే లెక్క! అన్నీ గుర్తుంచుకోండి.

యం ఆర్. కోనరాజుపల్లె

నాకు నాటికి వస్తుంది. మీ కేంపావాలో కోరుకుంటారా?

వద్దు. కష్టాల్లోకాసి కవితలోకి మిగలకుండా కర్పుయిపోవాలంటే. లాంటి నొప్పి ఎన్నాళ్ళుంటుంది?

కారు నడపటానికి వెరిచే ఆడ పైలట్

గోర్డన్ విన్‌టర్



'విమానం ఎక్కిన తర్వాత నా భయాలన్నీ తీరిపోతాయి...'

అప్పటికి షీలా స్కాట్ నలభయ్యవ పడిలో ఉండేది. సన్నగా, పొడుగ్గా ఉండే ఆమె విమానం నడపటం నేర్చుకుందామనుకుని నిశ్చయించుకుంది.

ఈ నిశ్చయానికి రాకముందు ఆమె కారు డ్రయివింగ్ పరీక్షలో ఫెయిల్ అయింది! దానిని గురించి ఎవరో వెక్కిరించగా విమానమే నడుపుతానని పందెం వేసింది...

నేడు ఆమె అంతర్జాతీయ ఖ్యాతి కల విమాన చోదకురాలు.

1966 లో ఆమె ఒంటరిగా విమానంలో భూగోళం చుట్టూ తిరిగివచ్చింది. అంతదాకా మగా, ఆడా కూడా చెయ్యని పని ఇది. షీలా స్కాట్ 1969 కే 77 ప్రపంచ రికార్డులు నెలకొల్పింది.

ఆమెని 'ఫ్లయింగ్ స్కాట్' అంటూ ఉంటారు. ఇంత సాహసంగా ఇన్ని చోట్లకి ఎగిరిన ఆమె ఇంతదాకా కారు డ్రయివింగ్ పరీక్ష నెగ్గలేదు! (మూడు సార్లు ఫెయిల్ అయింది!)

షీలా స్కాట్ జన్మస్థలం వోర్సెస్టర్. ఆమె పదకొండవ ఏటికే ఎన్నో కప్పులు ఈత పందేలలో గెలిచింది. స్కూలు వదిలిన తర్వాత నర్సు వృత్తికి ట్రెయినింగ్ పొంది రాయల్ నేవీకి చెందిన రెన్స్ కాప్ వర్కర్ అయింది.

కొంతకాలం తర్వాత సినిమాలలో చేరింది. చిన్న చిన్న వేషాలు తెరమీనా, టెలివిజన్‌మీనా వేసింది. ఈ కాలంలోనే పెళ్ళి, ఆరు సంవత్సరాలు గృహిణి జీవితం, తర్వాత విడాకులు.

విడాకులవల్ల మోడల్ వృత్తి ప్రారంభించవలసి వచ్చింది. (రచన కూడా చేసి చూసింది షీలాస్కాట్.)

'విమానం ఎక్కిన తర్వాత నా భయాలన్నీ తీరిపోతాయి. అంతా కొత్తగా ఉంటుంది! నేలమీద ఉన్నప్పటికన్నా మనస్సు నిర్మలంగా ఉంటుంది,' అంటుంది 'ఫ్లయింగ్‌స్కాట్.'

షీలాస్కాట్ విమానంలో కళ్ళజోడు పెట్టుకుంటుంది. ఆమెకి 'మూఢ నమ్మకాలు' ఎక్కువ. తాయత్తులు, ప్రార్థనా గీతాలూ, ఇవీ అవీ వెంట ఉండవలసిందే. ఎందరో ఎన్నో 'రక్షణలు' పంపుతూ ఉంటారు. 'వారి శుభాకాంక్షలు నన్ను కాపాడుతాయి.' అంటుంది మిస్ స్కాట్.

పెద్ద ప్రయాణంమీద వెళ్ళేముందు ఆమె తాగటం ఆపేస్తుంది. వ్యాయామాలు చేస్తుంది. కాని, ఎంత సాహసానికి పాల్పడినా షీలాస్కాట్ ఒక స్త్రీ. ఆమె తన స్త్రీత్వాన్ని మరిచిపోలేదు. 'పైలట్‌గా ఉండటానికి ఎంతో బలంగా ఉండాలనుకుంటారు ఎందరో—ఇది నిజం కాదు! అంతా మనస్సులోనే ఉంది...!'

—షో. వ

మా నాన్న నిర్దోషి

సినిమా

చిత్ర నిర్మాణంలో తమకున్న ప్రత్యేకతని నిలబెట్టుకోడానికి కృషిచేసే వారిలో యస్. భావనారాయణ ఒకరు. పరికొత్త కథా సంవిధానంతో మహాలక్ష్మి మూవీస్ బ్యానర్‌మీద 'మానాన్న నిర్దోషి' చిత్రాన్ని సమర్పించారు.

ఇందులో కథానాయకుడు ఒక బాలుడు. ఆబాలుడు తన తండ్రి నిర్దోషి అని నిరూపించడానికి చేసిన సాహసకార్యాలు నేర పరిశోధకుల సమర్థతకే కాదు, న్యాయ స్థానం విలువకే పరీక్ష పెడతాయి.

చాలా మంచివాడయిన ఒక డాక్టరు పినిమాటిక్‌గా ఒక గొప్పింటి పిల్లని పెళ్లాడతాడు. గొప్పింటాయనకి అత నంటే ఎప్పుడూ మంటే. తత్ఫలితంగా ఆ దంపతులు ఆ యింటికి దూరమై పోతారు. డాక్టరుమీద అత్యవసరంగా హత్యాభియోగం వస్తుంది. కొడుక్కి కథకీ భావిష్యత్తుకి తాను నిర్దోషినని చెప్ప కోడు డాక్టరు. సర్వస్వాన్నీ కాలతన్నుకుని తనని పెళ్లిచేసుకున్న భార్యని నోదార్పలేని అశక్తుడనని చెపంకుని తన అతి మంచి తనాన్ని రుజువు చేసుకుంటాడు. కొడుకు చిన్నవాడయినప్పటికీ దైవం తోడుపడగా అందర్నీ మించిన తెలివితేటలతో 'మా నాన్న నిర్దోషి' అని నిరూపిస్తాడు. ఇదీ కథ.


పిల్లల సాహసయాత్ర—అక్కడినుంచి చిత్రీకరణ ప్రేక్షకుల్ని బాగా ఆకట్టు కునే ఈ చిత్రంలో రంగుల్లో పిల్లల నాటిక ఒక ప్రత్యేక ఆకర్షణ!

చిరంజీవులు శ్రీదేవి, శశిల నటన చిత్రానికి హైలైట్. వారిమీదనే ఆధార పడివున్న కథని ఈ చిరంజీవులు చక్కగా దిద్ది తీర్చారు. కృష్ణ, విజయ నిర్మల జంట చిత్రానికి నిండుతనం కూర్చింది. హాస్యంపాలు తక్కువయినా, నాగభూషణం, సూర్యకాంతం, రాజ్‌బాబు, రమాప్రభ సన్నివేశాలని వినోదభరితం చేశారనే చెప్పాలి. తక్కిన ముఖ్యపాత్రలని గుమ్మడి, విజయలలిత పోషించి కథని బాగా రక్తి కట్టించారు.

పాటలకి మంచి సంగీతాన్ని అందించిన పెండ్యాల బహుధా ప్రశంస లందు కుంటారు. చిన్నపిల్లల పెద్దపనులు కొన్నిచోట్ల 'అతి' అనిపించినా మొత్తం మీద కథ నడిపించడంలో దర్శకుడు నందనరావు సిద్ధహస్తుడనిపించు కున్నారు. వి. యస్. ఆర్. స్వామి ఫొటో గ్రఫీ సన్నివేశాలకి రమణీయకతని కూర్చింది. టి. శారదాంబ కథకి పాల గుమ్మి పద్మరాజు మాటలు పదును పెట్టాయి.

చక్కని సెంటిమెంటూ చూడ ముచ్చ టయిన కథా గమనమూ వున్న ఈ చిత్రాన్ని పూర్ణా వారు విడుదల చేశారు

—సినీరాజా



'మానాన్న నిర్దోషి' లో కృష్ణ, విజయనిర్మల

భోగభాగ్యాలకు, సిరిసంపదలకు పెట్టింది పేరు భారతదేశం. పాడి పంటలతో, పచ్చటి పైర్లతో తుల తూగుతున్న పవిత్ర భారతదేశాన్ని ఆంగ్లే యులు వందల సంవత్సరాలు పాలించారు.


1947 లో మనకు స్వాతంత్ర్యం లభించింది. మనదేశాన్ని మనం పరి రక్షించుకోవడం మన ప్రథమ కర్తవ్యం. ఈ మధ్యకాలంలో మనపై చైనా, పాకి స్తాన్‌లు దండయాత్ర చేసాయి. విరోధు లను తరుమడానికి మన జవానులు వీర విహారం చేసారు. 'జై జవాన్' అనిపించు కున్నారు. స్వాతంత్ర్య రక్షణకోసం ఇవాళాటికీ ఎందరో పాటు పడుతున్నారు. స్వలాభాలకై ఎందరో దేశద్రోహానికి పాల్పడుతున్నారు.

అటువంటి నిస్వార్థులకు జై స్వార్థపరులకు నై—అన్న చిత్రమే అన్నపూర్ణా పిక్చర్స్‌వారి 'జై జవాన్' చిత్రం.

ఈ చిత్రానికి శ్రీమతి సులోచనారాణి కథ వ్రాసారు. సినిమా అనుకరణను శ్రీ మధుసూదనరావు, మాటలను శ్రీ నరసరాజు సమకూర్చారు. శ్రీ యోగా నంద్ దర్శకత్వంలో నిర్మిత మవుతున్న ఇహా చిత్రంలోని ముఖ్య భూమికలను నాగేశ్వరరావు, గుమ్మడి, నాగభూషణం, పద్మనాభం. కృష్ణంరాజు, అల్లు రామ లింగయ్య, భానుప్రకాష్, భారతి, చంద్ర కళ, మంజుల, సూర్యకాంతం, జి. వర లక్ష్మి మరియు లిల్లీ ధరించారు. శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాజేశ్వరరావు సంగీతాన్ని, సెల్వరాజ్ ఛాయాగ్రహణాన్ని, జి. వి. సుబ్బారావు కళాదర్శకత్వాన్ని నిర్వహిం చారు. ఈ చిత్రం అతిత్వరలో వచ్చు గాన్వారా విడుదలవుతుంది.

* * *

... అభిమాన హాస్యనటులయిన శ్రీ



శారధినవల ఆధారంగా తీస్తున్న సాంఘిక చిత్రంలో విజయనిర్మల

సినిమా

పద్మనాభం, రాజబాబులు కలిసి సంవత్సరానికి ఒక 'లారెల్ అండ్ హార్డీ' టైపు చిత్రాన్ని నిర్మించడానికి నిశ్చయించారు. ఇదిగాక రేఖా అండ్ మురళీ సంస్థ తరఫున శ్రీ పద్మనాభం, బాబ్ అండ్ బాబ్ ప్రొడక్షన్స్ తరఫున శ్రీ రాజబాబు వరుసగా చక్కటి ఫ్యామిలీ సెంటిమెంట్స్‌గల చిత్రాలను నిర్మిస్తారు. శ్రీ చలం కూడా సంవత్సరానికి రెండు చక్కటి సాంఘిక చిత్రాలను నిర్మిస్తారు. ఇందులో విశేషమేమిటో తెలుసా? ఈ ముగ్గురు హాస్య నటులుగా మీ అభిమానధనాన్ని చూరగొన్నారు. కానీ ఈ ముగ్గురికీ ఫ్యామిలీ సెంటిమెంట్స్‌గల కథలంటేనే యిష్టం. వీరు నిర్మించే చిత్రాల్లో హాస్యరసాని కన్నా కరుణ—సాత్విక రసాలకు ఎక్కువ ప్రాధాన్యత యిచ్చేటట్లు కనిపిస్తుంది.

* * *

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో సీరియల్‌గా ప్రచురింపబడిన 'కౌసల్య' నవల [illegible] తీయనున్న రెండవ చిత్రం. శ్రీ ప్రభాకర్ (బాబూరావు అన్నయ్య) నిర్మించనున్న ఈ చిత్రానికి పినిసెట్టి మాటలను, ఘంటసాల సంగీతాన్ని, బుల్‌బుల్ ఛాయను నిర్వహిస్తారు. చిత్రంలో మూడు నాయిక పాత్రలున్నాయి. రెండింటిని ప్రముఖ వెండితెర నాయికలు ధరిస్తారు. మరొక నాయికపాత్రను కొత్త అమ్మాయి పోషిస్తుంది.

* * *

ఆస్కార్ అవార్డుకు దక్షిణ భారతం నుంచి 'దైవమగన్' చిత్రం పంప



'మూగప్రేమలో' శోభన్ బాబు విజయలలిత

బడింది. ఈ చిత్రంలో శివాజీగణేశన్ మూడు విభిన్న పాత్రలను విశిష్టంగా పోషించారు. బాలకృష్ణా మూవీస్‌వారు తెలుగులోకి అనువాదం చేస్తున్న ఈ చిత్రానికి 'కోటీశ్వరుడు' అని నామకరణం చేశారు. శ్రీ ఎల్. వెంకటేశ్వర్లు, బి. సుశీలాదేవి నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రధాన పాత్రలను జయలలిత, పండరీబాయి, నాగయ్యలు



'భలే పాప'లో రేలంగి, జూ. భానుమతి.

పోషించారు?

* * *

మాధవీ పిక్చర్స్ బ్యానర్‌లో 'బందిపోటు దొంగలు' చిత్రాన్ని నిర్మించిన నిర్మాతలు శ్రీ జె. సుబ్బారావు, కె. రాజేంద్ర ప్రసాద్‌లు ఈసారి నిర్మించే సాంఘిక చిత్రాన్ని 'మాధవీ కంబైన్స్' బ్యానర్‌లో నిర్మిస్తారు. శ్రీ ముళ్ళపూడి రచన సాగిస్తున్న ఈ చిత్రానికి తాతినేని రామారావు నిర్దేశకుడు. ముఖ్యనటుడు




'ఖడ్గవీరలో' మాస్టర్ ఆదినారాయణ రాజశ్రీ

శ్రీ నాగేశ్వరరావు.

* * *

శ్రీ సి. వి. వి. ఆర్. ప్రసాద్ హైద్రాబాదులో నిర్మిస్తున్న చిత్రానికి 'విధి విలాసం' అని పేరు పెట్టారు. అఖిల భారత ఖ్యాతి నందుకున్న శ్రీ తాపీ చాణక్య ఈ చిత్రానికి దర్శకులు. ఫిబ్రవరిలో విజయ పిక్చర్ ద్వారా విడుదల కానున్న ఈ చిత్రంలోని పాటలన్నీ



'జై జవాన్'లో గుమ్మడి, చంద్రకళ, నాగేశ్వరరావు, సూర్యకాంతం

సారధిలోనే రికార్డు చేశారు. అక్కడి స్థానిక వాయిద్య బృందాలతో, గాయనీ గాయకులతో పాటించారు. శ్రీ వేణు సంగీత సారధ్యంలో మోహన్‌రాజు, చిత్తరంజన్, విజయలక్ష్మిశర్మ, రామలక్ష్మి, పుష్పలతా శామ్యూల్ పాడారు. ఈ చిత్రానికి మాటలను నార్ల చిరంజీవి, అప్పలాచారి, ఛాయను కమల్‌ఘోష్, ఆర్టును మూరన్న, సహకార దర్శకత్వాన్ని ఈరంకి శర్మ, నిర్వహణను జి. వి. కృష్ణారావు గమనించిన 'విధివిలాసం' లోని ముఖ్యభూమికలను కృష్ణ, విజయనిర్మల నాగభూషణం, విజయలలిత, రేలంగి, సూర్యకాంతం, నాగయ్య, నిర్మల, పెరుమాళ్ళు, బేబి శ్రీదేవి, మాష్టర్ రాము, ధరించారు.

* * *

'నేను శ్రీ ఎన్. టి. రామారావు స్నేహితులం, వృత్తిరీత్యా పోటీగా వేషాలు వేస్తున్నా, ప్రేక్షకులు, అభిమానులు తామిద్దరిమధ్య వైరుధ్యాన్ని సృష్టించరాద'ని శ్రీ అక్కినేని అన్నపూర్ణా ఆర్ట్సు



'పెళ్లి సంబంధం'లో జ్యోతిలక్ష్మి

సినిమా

అసోసియేషన్ యేర్పాటు చేసిన సభలో ప్రసంగించారు.

'నేను నాస్తికుడనని, వేదాంతిని అని అంటూ వుంటారు. 'బుద్ధిమంతుడు' లోని మాధవాచార్యులు, గోపాలాచార్యులు పాత్రల్లో వున్న నమ్మకాలు తనకు చాలా నచ్చాయని, కాలు జారుతుంటే దానిని తీసుకోగలవాడే సమర్థుడని, మునిగి పోయేవాడే అసమర్థుడని వేరొక సభలో దినోత్సవం సంరంభం డిశంబరు 28 న



'ఖడ్గవీర'లో రాజశ్రీ, కాంతారావు.



ఫ్రాంక్‌ఫర్ట్ మ్యూజియంలోని నీటి గుర్రాల జంట టోపి, గేటిక్ సంతతి ప్రపంచంలోని అన్ని మ్యూజియాలలో ఉన్నాయి. 17 సంవత్సరాల్లో ఈ నీటి గుర్రాల జంట 13 పిల్లల్ని కన్నాయి. 12 విదేశాలకి బహూకరించబడ్డాయి. పదమూడవ పిల్లనీ, తల్లినీ చిత్రంలో చూడవచ్చు. (యు. పి. ఎస్-దాస్)

వ్యక్తపరిచారు.

* * *

చిత్రకల్పవారి 'బుద్ధిమంతుడు' శత ఆంధ్రప్రదేశ్ చేనేత సహకారశాఖ మంత్రి శ్రీ ఎ. భగవంతరావు అధ్యక్షతన విజయా టాకీస్‌లో వైభవంగా జరిగింది. పంపిణీ దారుల, నిర్మాతల ట్రోఫీలను శ్రీమతి జమునా రమణారావు నటీనటులకు అంద చేసారు.

* * *

సినిమా డైరీ


● ఉత్తమచిత్ర షూటింగు జనవరి 16 నుండి 22 వరకు సారథిలో జరిగింది. కె. ప్రత్యగాత్మ దర్శకత్వంలో జమున, నాగేశ్వరరావు నటించారు.

● గౌతం పిక్చర్స్ "అలీబాబా నలభై దొంగలు" వాహినీలో జనవరి 18 నుండి 25 వరకు జరిగింది బి. విఠలాచార్య నిర్దేశకత్వంలో రామారావు, జయలలిత, నాగభూషణం, సత్యనారాయణలు పాల్గొన్నారు.

● ఫల్గుణా పిక్చర్స్ "జగత్‌జెట్టీలు" షూటింగు జనవరి 15 నుండి 21 వరకు శారదాలో జరిగింది. నందనరావు దర్శకత్వంలో ఎస్వీ రంగారావు, స్నేహప్రభ, చంద్రమోహన్, వాణిశ్రీ మరియు శోభన్‌లు నటించారు,

● మహాలక్ష్మి మూవీస్‌వారి "మా నాన్న నిర్దోషి" జనవరి 30 న పూర్ణ ద్వారా విడుదల అవుతుంది.

● విజయరాణీ కంబైన్స్‌వారి "ఖడ్గవీర" అవుట్‌డోర్ షూటింగు జనవరి 22,23 తేదుల్లో వండలూరు వద్ద జరిగింది. జి. విశ్వనాథం దర్శకత్వంలో కాంతారావు, చంద్రమోహన్, త్యాగరాజులు పాల్గొన్నారు.


రాత్రి ఎక్కడ
గడుపుదామని
మీ ఉద్దేశం?
మెత్తని పరుపు మీద తీయని రాత్రి గడిపి, ప్రొద్దున్నే
హుషారుగ బోయింగ్ ఎక్కి, ప్రొద్దు గ్రుంకక
ముందే లండన్ చేరుకోవాలని ఉద్దేశిస్తున్నారా?
లేదూ, ఒక బోయింగ్‌లో వెచ్చగా, హాయిగా
నిద్రపోయి, మరుసటి రోజు పగలు లండన్ నగరంలో
పని చూచుకొందామని అనుకొంటున్నారా?
మేము దేనికైనా "సై" అంటాము.
రండి, మా ఆతిథ్యము స్వీకరించండి!
లండన్‌కు
ప్రతి వారం పగలు
8 సర్వీసులు
ప్రతి వారం రాత్రి
7 సర్వీసులు
న్యూ యార్క్‌కు
ప్రతిరోజు 1 సర్వీసు
ఎయిర్-ఇండియా
సహకారులు : బి.ఓ.ఏ.సి. మరియు క్వాంటాస్

ప్రశ్నావళి' శీర్షికకి ప్రశ్నలను పంపేవారు కవరుమీద స్పష్టంగా 'ప్రశ్నావళి.' ఆంధ్ర సచిత్ర వారపత్రిక, మద్రాసు — 1.' అని వ్రాయకోరుతున్నాము.— సం॥

సినిమా

ఫిలిం ప్రెస్‌క్లబ్‌వారు యేర్పాటుచేసిన సభలో శ్రీ అక్కినేని 'లక్షాధికారియు' నష్టం కనిపిస్తున్నా, ప్రయోగాత్మక చిత్రాలు తీస్తూనే వున్నామని చెప్పారు. 'బుద్ధిమంతుడు' కూడా ప్రయోగాత్మక చిత్రమేనని చెప్పారు.

* * *

తెలుగు తెరకు మరొక కొత్త దర్శకుడు అతిత్వరలో మీకు పరిచయం కాబోతున్నారు. ఆయన పేరు శ్రీ పి. శ్రీనివాస్; ఆయన దర్శకత్వం నెరపుతున్న చిత్రం ఉదయభాస్కర్ పిక్చర్సు వారి 'యమలోకపు గూఢచారి'; నటుడు కావాలని మద్రాసుకు వచ్చి, దర్శక శాఖలో అనుభవం పొందిన శ్రీనివాస్ 'మహాత్మకబీర్' అనే కన్నడ చిత్రాన్ని డైరెక్టుచేసి, కర్ణాటకంలో మంచి పేరు తెచ్చుకున్నారు.

యమలోకపు గూఢచారి' కథ, మాటలు రాజశ్రీవి. సంగీతాన్ని శివారెడ్డి, ఛాయను జానకిరాం, ఆర్టును బి. ఎన్. కృష్ణ, కూర్పును మార్తాండ్ నిర్వహిస్తున్న యీ చిత్రంలోని ప్రధాన పాత్రలను జగ్గయ్య, చలం, రేలంగి, హరనాథ్, నాగభూషణం, అల్లు రామలింగయ్య; కృష్ణకుమారి, శారద, సూర్యకాంతం, విజయలలిత, జ్యోతిలక్ష్మి, ఛాయాదేవి, సురేఖలు పోషిస్తున్నారు. శ్రీ జి. వెంకటరెడ్డి సమర్పించే యీ చిత్రానికి శ్రీ వి. నారాయణరెడ్డి, నాగమల్లేశ్వరరెడ్డి నిర్మా


మీకు తెలుసా?

ప్రముఖ నిర్మాత శ్రీ నాగిరెడ్డి చిత్రనిర్మాణాన్ని ఒక చేతితో, పత్రికా ప్రచురణాలయాన్ని మరొక చేతితో నడుపుతున్నారు.

ప్రముఖనటి వైజయంతిమాల మాతృభాష కన్నడం. కాని ఆమె ఎక్కువగా మాట్లాడే భాష పంజాబీ. కారణం ఆమె ఒక పంజాబీ డాక్టరును పెండ్లాడింది.

సింహళంలో ఆడవాళ్ళు సినిమా చూడటానికి అరటిక్కెట్టు కొంటే చాలట.

నటి సరోజాదేవి మైసూరు మాజీ మంత్రి నిర్మిస్తున్న ఒక కన్నడ చిత్రంలో నాయికగా నటిస్తూంది.



బాలకృష్ణా మూవీస్ 'కోటీశ్వరుడు' చిత్రానికి ప్రారంభోత్సవం చేసిన శివాజీ గణేశన్‌ని పుష్పమాలాలంకృతుణ్ని చేస్తున్న నిర్మాత శ్రీ ఆర్. వెంకటేశ్వర్లు.

టలు. యమలోకానికి, భూలోకానికి గల తారతమ్యాన్ని వినోదాత్మకంగా చిత్రించిన క్రయిం మిక్సింగ్‌గల చిత్రం యిది.

*　　*　　*

కత్తివీరుడు, శృంగారశూరుడు, అందగాడు అయిన కాంతారావును—నవ నవలాడే నవమోహిని, భువనైక సుందరి అయిన రాజశ్రీ గాఢంగా ప్రేమించింది. అతన్ని వీడి ఒక క్షణమయినా వుండలేక పోయింది. తన సరసన వుండి తన్ను పులకింపజేయుమని ప్రాథేయపడింది. తన మనస్సులోని కోరికను పాటరూపంలో అందించింది. నటి రాజశ్రీ పాడలేదుగా, అందుకే సి. నారాయణరెడ్డిగారి పాటకు శ్రీమతి సుశీల తన కమ్మని కంఠాన్ని ఎరువు యిచ్చింది.

'నను కాదని ముందుకు పోలేవు
నా కన్నులలోనే వున్నావు
కలువ కన్నుల చూడు అవి
కలవరించెను నేడు'—అంటూ


కాంతారావును మురిపించి మరపించడానికి ప్రయత్నించబోయిన రాజశ్రీని మన్నించాడా, ఆమె సరసన చేరాడా? అనేది ప్రశ్నలకు సమాధానం చంద్రసూర్య నారాయణ సమర్పిస్తున్న 'ఖడ్గవీర' చెప్తుంది. శ్రీ శోభనాచలం, కృష్ణారావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి జి. విశ్వనాథం దర్శకుడు; టి. వి. రాజు సంగీత దర్శకుడు; కె. ఎం. నాయుడు నిర్మాణ నిర్వాహకుడు. చిత్రంలోని ముఖ్యపాత్రలను కాంతారావు, రాజనాల, త్యాగరాజు, అర్జా జనార్దనరావు, రాజశ్రీ, జ్యోతిలక్ష్మి పోషిస్తున్నారు.

*　　*　　*

బేబిరాణికి అమ్మ, నాన్న దూరమయ్యారు. వీధిలో పోయేవాళ్ళు కొందరు 'డబ్బుతో అమ్మ నాన్నలను కొనవచ్చు' అని బేబిరాణికి చెప్పారు. ఆమె వాళ్ళ మాటను నమ్మింది. అందుకే ఒక లాటరీ టిక్కెట్టును కొనింది. బేబిరాణి ఆ టిక్కెట్టు నెంబరును గుడిసెలోని గోడమీద వ్రాసింది.

రాణి: ఎ, నెం. 900041 (ఎస్వీ రంగారావు గమనిస్తాడు.)

రంగారావు: పాపా, ఏం చేస్తున్నా.



విజయవాడలో 'బుద్ధిమంతుడు' శతదినోత్సవ సందర్భంలో పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు లక్ష్మి ఫిలిమ్స్‌వారి ట్రాఫీని శ్రీమతి జమునా రమణరావుద్వారా అందుకొంటున్న దృశ్యము.



'కథానాయికి మొల్ల'లో గుమ్మడి, వాణిశ్రీ



'ఖడ్గవీర'లో రాజనాల జ్యోతిలక్ష్మి



'అక్కాచెల్లెలు' లో నాగేశ్వరరావు, విజయనిర్మల

నమాశ్రీ
రాణి: నెంబరు గోడమీద రాస్తున్నా.
రంగారావు: టిక్కెట్టు మనదగ్గరే

సినిమా

వుందిగదమ్మా

రాణి: అమ్మని, నాన్నని కొనిచ్చే టిక్కెట్టును మర్చిపోకూడదని గోడమీద వ్రాస్తున్నా.

రంగారావు: పిచ్చితల్లి... ఆశలు ఎక్కువ పెంచుకో కూడదమ్మా. ఊ. రాయి. (రంగారావుగారి ముఖాన్ని చూసి యేదో జ్ఞాపకం చేసుకుంది.) రాణి అన్నం గిన్నె తెచ్చి

రాణి: నీకు ఆకలేస్తుంది. నీకు అన్నంపెట్టాలి అని నాకు బాగా తెలుసు. ఇదుగో అన్నం తిను. నేను ముద్దలు చేసి పెడతాను. వూ, తిను—అని ముద్దలుచేసి పెడుతుంటే రంగారావు కళ్లంట నీళ్లు తిరిగాయి.

రాణి: ఏం, తాతా అలా వున్నావు?

రంగారావు: ఏం లేదమ్మా, అమ్మా నాన్న కనిపించగానే నువ్వు వన్నొదిలి వెళ్లిపోతావు గదూ. ఇంక ఈ కబోది రాజ్యంలో ఎవరు యిల్లు అలుకుతారు; ఎవరు ముగ్గులు పెడతారు; ఎవరు నాకు అన్నం తినిపిస్తారు. పాపా, పాపా! నువ్వు లేకుండా నేనుండలేనమ్మా—అంటూ రాణిని తన హృదయానికి హత్తుకుంటాడు. ఈ హృదయాన్ని కదలించే సన్నివేశం వటి వానంతి నిర్మిస్తున్న 'భలేపాప' చిత్రానికిగాను దర్శకుడు వి. రామచంద్రరావు చిత్రీకరించారు.

కె. ఆర్. విజయ, హరనాథ్, రంగారావు, పద్మనాభం, జ్యోతిలక్ష్మి ముఖ్య పాత్రధారులు. సంగీతాన్ని సుదర్శనం, ఛాయను స్వామి, అర్జును కుమార్ నిర్వహించే ఈ చిత్రానికి శ్రీ ఫిలింస్ పంపిణీదారులు.

* * *

వినయుగా పంపిణీ సంస్థలో ముఖ్యుడయిన శ్రీశర్మను విధి అకాలమరణానికి గురిచేసింది. శర్మ, వారి సోదరుడు డ్రయివర్ ప్రయాణంచేస్తున్న కారుని స్పీడుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. కారు తునా తునకలయింది. కారులోని ముగ్గురు దారుణంగా మరణించారు. ఆ లారీ ఎవరిది? డ్రైవరు ఎవరు? అన్న విషయం యింత వరకు తెలియలేదు. ఈ యాక్సిడెంట్ భీమడోలువద్ద జరిగింది.

* * *

'నన్నని వెన్నెల జలతారుకదే
కన్నుల కమ్మెను కన్నీటితెర'—



గిరిధర్ ప్రొడక్షన్స్ మొదటి చిత్రంలో కృష్ణ, విజయనిర్మల

—ఈపాట జనవరి 14 న విజయా గార్డెన్సులో రికార్డు చెయ్యబడింది. ఉత్తమచిత్ర నిర్మిస్తున్న ప్రథమ చిత్రానికిగాను శ్రీ పెండ్యాల పై పాటను రికార్డు చేసారు. సుశీల, ఘంటసాల ఆలాపించిన ఈపాట జమున, నాగేశ్వరరావులపై చిత్రీకరించబడుతుంది. శ్రీ ప్రత్యగాత్మదర్శకత్వం నెరపేఈచిత్రంలోని ముఖ్యపాత్రలను జగ్గయ్య, పద్మనాభం, సూర్యకాంతం, గీతాంజలి, రామకృష్ణ, చంద్రమోహన్, రమణారెడ్డి పోషిస్తున్నారు. శ్రీ కోగంటి కుటుంబరావు నిర్మించే ఈ చిత్రానికి ఆత్రేయ మాటలను, రామకృష్ణ ఛాయను, జి. వి. సుబ్బారావు ఆర్టును, నామ సహాయ దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీఫిలింస్ పంపిణీదారులు.

—శ్రీనివాస్

కాకినాడలో రచయితల సభలు

జనవరి 10, 11 తేదీలలో కాకినాడలో తూర్పు గోదావరి జిల్లా రచయితల మహాసభలో జరిగాయి. వీటిలో ప్రముఖంగా పాల్గొన్నవారిలో కొందరు — డా. పి. వి. ఎన్. రాజా, శ్రీ పోడుకూచి సాంబశివరావు, కరుణశ్రీ, శ్రీమతి అద్దేపల్లి వివేకానందదేవి, శ్రీమతి మండువూరి రామభద్రరాజా, శ్రీ దువ్వూరి సూర్యనారాయణశాస్త్రి, శ్రీ పక్కలంక లక్ష్మీపతిరావు, శ్రీ రంధి సోమరాజా, శ్రీ అక్షయలింగకవి, శ్రీ జానకి జాని, శ్రీ రామకృష్ణ భరద్వాజ, శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ, మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి, శ్రీ పాలగుమ్మి పద్మరాజు, శ్రీ పిని సెట్టి శ్రీరామమూర్తి, శ్రీ మహీధర రామమోహనరావు, శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రి, డా. పి. చిరంజీవిని కుమారి, శ్రీ ఈరంకి వెంకటరావు, శ్రీ చామర్తి కనకయ్య, శ్రీ కె. అమ్మిరాజు, శ్రీ గాదేపల్లి మక్కుపేశ్వరరావు, శ్రీ డా. దామెర సత్యనారాయణరావు, శ్రీ సామవేదం జానకిరామశర్మ, శ్రీ పేరాల భరతశర్మ, శ్రీ పోచిరాజు శేషగిరిరావు, శ్రీ శనగన నరసింహస్వామి, శ్రీ నోకటి అచ్యుత రామచంద్రమూర్తి, శ్రీ కల్రా చంద్రశేఖరశాస్త్రి ప్రభృతులు. సభలకి శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు వచ్చి వేదికని అలంకరించారు. (ఒ. వి.)

* * *

సంక్రాంతి పర్వదినాన మదరాసులోని వాణీమహల్‌లో సుబ్బలక్ష్మి సిస్టర్స్ శిష్యవర్గం వారి నృత్య ప్రదర్శనం శ్రీ యం. విశ్వేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. నృత్య ప్రదర్శనాన్ని ఏటి సావిత్రి ప్రారంభించారు.



'జైజవాన్'లో లిల్లీ, పద్మనాభం, నాగభూషణం

గణపతి కౌతమ్, దశావతారములు, రామపట్టాభిషేకం, తిల్లానా, అలరిప్పు, పదవర్ణం, కుమార సంభవం, మధురానగరిలో, నరిగంచుచీర, మొక్కజొన్న తోటలో, మావయ్య మాయింటికి, రాకోయి నారాజా, లేవరా కార్మిక, నృత్యాలని సుబ్బలక్ష్మి, మల్లేశ్వరి అత్యంత మనోహరంగా చేశారు. సహాయగానం శ్రీమతి సత్యవతి, సంగీతం శ్యామలరావు బృందం నిర్వహించారు. నిమిత్తం కళాప్రియ సమాఖ్య, మదరాసు. (ఓ. వి.)

* * *

ఆంధ్రసాహిత్య సమితి, భిలాయినగర్ ఆధ్వర్యంలో యిటీవల జరిగిన నాటికల పోటీకి శ్రీనగత్రితి ప్రారంభోత్సవం చేశారు. న్యాయ నిర్ణేతలుగా శ్రీయుతులు మిక్కిలినేని, చంద్రశేఖరన్, ధార్వాడ్ వ్యవహరించారు. ఏడు నాటికలను రెండుతోజాలి పాటు జరిగిన పోటీలలో ప్రదర్శించారు. —(ఓ. వి.)

[illegible]

((ప్రయోగాత్మక నవల)

రచన: నవీన్; ప్రతులకు: సృజన ప్రచురణలు, వరంగల్—3, నవీన్, 6—3—117, రామగిరి, నల్గొండ. వెల రు. 5.

జేమ్స్ జాయిస్, వర్జీనియా వుల్ఫ్ వంటి బ్రిటిష్ నవలా రచయితల పద్ధతిలో ప్రయోగంగా తెలుగులో వ్రాసిన నవల ఇది. సాహిత్యానికి సాంఘిక ప్రయోజనం ఉండితీరాలని నమ్మే శ్రీ నవీన్ ఈనవలలో చైతన్య స్రవంతి శిల్పాన్ని పరిచయం చేశారు పాఠకులకు. ఈ రచనను 1966లో ప్రారంభించి, 1968లో పూర్తి చేశారట. ఒక హాస్టల్‌లో ఉండే విద్యార్థి జీవితంలోని 16 గంటలను కథాకాలంగా తీసుకుని నవలను వ్రాయడం ఇందులో జరిగిన ప్రయోగం. రవి అనే విద్యార్థికి వేకువజామున వచ్చిన కలతో అంపశయ్య కథ ప్రారంభమవుతుంది. ఆరాత్రి పడుకోబోయేప్పుడు రవి మనస్సులో

పుస్తకాలు

తిరిగిన మానసిక చిత్రాలతో పూర్తవుతుందికథ.

విశ్వవిద్యాలయం ఆవరణలో నివాసముండే పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థుల ఆలోచనల తీరునూ కార్యకలాపాలనూ చదువుపట్ల వారి వైఖరినీ, సమాజం గురించి వారికి కలిగే అభిప్రాయములనూ, విశ్వవిద్యాలయాల నిర్వహణ తీరుపట్ల వారి వైఖరినీ, రాజకీయాలపట్ల వారి మక్కువనూ, విద్యార్థి జీవితంలో సెక్స్ ప్రాముఖ్యాన్ని— ఒకటేమిటి అనేక విషయాలను రచయిత ప్రస్తావించారు ఈ నవలలో.

ఈ 246 పుటలలో వాడిన భాషలో ఒక శైలి ఉన్నది. ఆ శైలిలో ఇంగ్లీష్ మాటలు పుష్కలంగా ఉన్నాయ్. పోతే కొన్ని విసుర్లున్నాయ్. 7వ పుటలో —"అంథ పరదేశ సాహిత్య అగాధమిా" వంటి విసుర్లు లేకపోతే మాత్రం ఈ ఇతివృత్తానికి వచ్చే లోటేమిటి?

మొత్తం మీద గబగబా నడుస్తుంది కథ. చివరిదాకా చదివింపుతుంది. చదివిన తరువాత కొంత మందయినా ఆలోచింపుతారు.

సాంఘిక ప్రయోజనం సాధించాలనే లక్ష్యంతో చేసే రచనలలో కొంత సంయమనం ఉండడం అవసరం కాదా?? అవసరమని అంగీకరించే పక్షంలో "కమాన్ డియర్, డియర్ మధు ప్లీజ్.. విాక్స్ ……" —7వ పుట "దొంగ నా కొడుకు"—16వ పుట "ప్రపంచం ముల్కుయింది" —19వ పుట, "త. . .గ నేను కాదురా రాసింది— 178వ పుట వంటి మాటలు రాయకపోతే కథకు జరిగే నష్టమేమిటి? వాస్తవికత అంటే అసభ్యతయా? అశ్లీల పదజాలమా?

నవీన్‌గారు ఎంచుకున్న ఇతివృత్తం గొప్పది. ఒక విద్యార్థి జీవితంలో ఒకరోజు అనుభవాలను చిత్రించే ప్రయోగమిది. అపస్మారక దశలో కథ ప్రారంభమై మళ్ళ రాత్రి నిద్రపోయే ముందు ఆ విద్యార్థి [సెమి కాన్షస్‌నెస్] లీనా లీనావస్థలో పూర్తయిన కథ ఇది. చిత్రణ వాస్తవంగా ఉన్నది. కాని, ఆ వాస్తవికత మోతాదు ఎక్కువయితే రచనలోని శిల్పం దెబ్బ తినదా?

వి. ఎస్. అవధాని,

నాటికలు—ఆరు సంపుటాలు

పూర్వం నాటక రచన, నాటక ప్రదర్శన అదొక కళ—అదొక ప్రత్యేకత. అయితే—లోకాన్ని సినిమా పరిశ్రమ ఆవరించుకున్న ఈనాడు రంగస్థలానికి రాణువ తప్పిందన్న మాట నిర్వివాదం. అయినా, కాలానుగుణ్యంగా నాటక రచన, చిత్రమైన పరిణామాన్ని పొందుతూనే వుంది. ఆనాటి భారమైన ఉదాత్తమైన నాటకాలు ఈనాడు చూసే దెవరు? వార్షికోత్సవాల వంటి ప్రత్యేక సందర్భాలకు సరిపడే 'లైట్—మూడ్' ప్రదర్శనలకే ఇప్పుడు గిరాకీ. చేయి తిరిగిన ఏ రచయితయినా ఏ చిన్న ప్లాటో తీసుకుని ఓ నాటకం అల్లడానికి వీలవుతూంది. ఇటువంటి వెన్నెన్నో రోజూ రేడియోలో వింటూనే వున్నాం. ప్రత్యేకత ఉన్నప్పుడు మెచ్చుకుంటూనూ వున్నాం.

1. కరుణించని దేవతలు 115 పేజీలు రు.2-50.
2 పగ,వాలం వెనక్కి తిరిగింది 86 ,, రు. 2/-
3 ఒక చెట్టు, రెండే పువ్వులు 88 ,, రు. 2/-
4 పాపం, రెండురెళ్ళు ఆరు 52 ,, రు. 2/-

కొన్నాళ్లుగా దృశ్య—శ్రవ్య నాటికల ద్వారా మనకి సుపరిచితులైన శ్రీ గొల్లపూడి మారుతిరావు రచన లివి. చివరి సంపుటిలో స్త్రీ పాత్ర లేకపోవడం ఒక ప్రత్యేకత. 'పాపం' నాటికకు ఎన్నాళ్లకీ ప్రదర్శన యోగ్యత పట్ట లేదుట. కనుక 'ఈ పాపపు కరకు ఈ పేరు పెట్టా' మని చమత్కరించారు. శ్రీ మారుతిరావు రచనలో ప్రదర్శనను ఆకట్టే మంచి పడి. ఒడుపూ ప్రతి మాటలోనూ కనిపిస్తాయి. ఈ నాటికలకు ప్రేక్షకులు ముగ్ధులు కావడం సహజం.

5. విషాదం : రచన శ్రీ రాచకొండ విశ్వనాథ శాస్త్రి. 96 పేజీలు. రు. 2.

ఒక సూ డెంట్సు మురా ఒక అమ్మాయి కోసం వల వేశారు. నబిన్స్‌పెక్టరు వ్యూహంలో పట్టుబడి పోతారు. వాళ్లకు మద్దతు పి. సి. 420. యువ జనాళికి గిలిగింతలు పెట్టే ఈ గ్లామర్ డ్రామా రక్తి కట్టడంలో, రంజింప జెయ్యడంలో విజయం సందేహం లేదు. అయితే—'తాజా సరుకు మాత్రం కాదు', 'ఏనాటిదీ ఇంకా షేపులోనే వుంది'—వంటి డయలాగ్స్‌ను మహిళాలోకం ఎంతవరకు హర్షిస్తుంది? అన్నది సమస్య.

పై 5 నాటికలనూ ప్రచురించినవారు: అరుణా పబ్లిషింగ్ హవుస్, ఏలూరు రోడ్డు, విజయవాడ—2.

6. రిక్రియేషన్ క్లబ్ : శ్రీ రావుల తాతారావు రచన. 40 పేజీలు. రు. 1—25. ప్రతులకు జయశ్రీ పబ్లికేషన్స్. కొత్తపేట, విజయవాడ—1.

కథావస్తువు పేకాట వ్యసనం. నాటకం ప్రదర్శన యోగ్యమయి నాశవాలు, శవేశ్వర్రావు లాంటి పేర్లు అసహజంగా, మరీ వ్యంగ్యంగా కనిపిస్తాయి. అయినా ఈ నాటిక ఎన్నో బహుమతు లందుకున్నదంటే, ప్రేక్షకుల అభిరుచిని రచయిత బాగా పట్టగలిగా రన్నమాట.

—శివకుమారి,

శ్రీ సతీశతకము

పద్యశతకం. 40 పేజీలు వెల రూపాయి. రచయిత శ్రీ మాపిళ్లపల్లి నరసింహం, ప్రభుత్వ కళాశాల, అనంతపురం.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

ఫలితాలని నిర్ణయిస్తుంది. పోటీలో పాల్గొనేవారందరూ ఆ నిర్ణయానికి బద్ధులై ఉండాలి ● ఈ సందర్భంగా ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరుపబడవు ● 1969 లో విడుదలైన తెలుగు చిత్రాలననుసరించి పోటీదారులు బాలట్ పత్రాలని సిరాతో రాసి నింపాలి (చిత్రాల జాబితాని 16-1-70 సంచికలో వేశాము). ● పోటీ ఫలితాలు 'ఆంధ్రసచిత్రవారపత్రిక ఉగాది ప్రత్యేకసంచిక'లో ప్రకటింపబడతాయి. ● బాలట్ పత్రాలను 'ఆంధ్రసచిత్రవారపత్రిక - సింథాల్ పోటీ', కేరాఫ్ ఆంధ్రసచిత్రవారపత్రిక, 7 తంబుచెట్టి వీధి, మద్రాసు-1కి పంపాలి. కవరు మీద "ఆంధ్రసచిత్రవారపత్రిక - సింథాల్ పోటీ" అని స్పష్టంగా రాయాలి

గమనిక : ఈ పోటీకి మావద్ద సరైన సమాధానం అనేది ఏదీ లేదు. పోటీదారులు బాలట్ పత్రాలలో యిచ్చిన ప్రాముఖ్యతనుబట్టి సరైన సమాధానాన్ని తయారుచేయడం జరుగుతుంది.

బాలట్ పత్రం

ఉత్తమ చిత్రం	ఉత్తమ దర్శకుడు	ఉత్తమ నటుడు	ఉత్తమ నటి

ఉత్తమ సహాయనటుడు	ఉత్తమ సహాయనటి	ఉత్తమ హాస్యనటుడు	ఉత్తమ సంగీతదర్శకుడు

ఆంధ్రసచిత్రవారపత్రిక అంటే నాకు ఎందుకు యిష్టం (6 మాటలకు మించకుండా) ------------

----

సింథాల్ సబ్బు అంటే నాకు ఎందుకు యిష్టం (6 మాటలకు మించకుండా) ------------


----

మీ నిబంధనలన్నింటికీ నేను బద్ధుడను/బద్ధురాలను. పోటీదారుని సంతకం ------------

పోటీదారుని పూర్తి పేరు ------------

పూర్తి చిరునామా ------------

'ఇప్పుడు నా చురుకుతనాన్ని చూచి అందరూ ఆశ్చర్యపడుతున్నారు!'



కాని, కొన్ని నెలల క్రితము నీరసంతో నేను ఆఫీసు పని సరిగ్గా చేయ లేక పోయాను. చివరకి ఒక డాక్టర్ని సంప్రదించాను.

డాక్టరు ఇలా అన్నారు: "మీకు కావలసినంత పోషణ లభించలేదు. హార్లిక్స్ త్రాగండి."




హార్లిక్స్ త్వరలోనే నాకు శక్తి ఉత్సాహములను కలిగించింది. ఇప్పుడు నేను ఓపికతో చురుకుగా పని చేయడం చూచి అందరూ ఆశ్చర్యపడుతున్నారు!



హార్లిక్స్ వాడడం వల్ల శక్తి ఉత్సాహాలతో వున్నాను!

సరైన పోషణ లేక పోవడం వల్ల కలిగే నీరసము, అలసట కొన్ని సమయాల్లో ఉద్యోగమునకే హాని కలిగించవచ్చు. వీటికి ప్రతివిధిగా డాక్టర్లు హార్లిక్స్ సిఫార్సు చేస్తారు. హార్లిక్స్ అదనపు పోషణత్వాన్ని యిచ్చి శక్తి ఉత్సాహము, మంచి ఆరోగ్యము కలుగచేస్తుంది.



హార్లిక్స్ అదనపు శక్తిని కలిగించును!

HL 7486 A